


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



ప్రధాని మోదీ పర్యటన ఖరారు
21న విశాఖలో యోగాంధ్ర
ఏర్పాట్లలో అధికారులు
2

# జీరో కరెప్షన్ ఏపీ లక్ష్యం



'ఏ శాఖలో అధికారులు ఎవరు అవినీతికి పాల్పడినా సహించేది లేదు..జీరో కరెప్షన్ దిశగా రాష్ట్రంలో పాలనా వ్యవస్థను నిర్మించాలి.. అవినీతి రుజువైతే తక్షణం చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఏడాది పాలన, వివిధ ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ఐవీఆర్ఎస్‌లో ప్రజల నుంచి వ్యక్తమైన అభిప్రాయాలపై ఉండవల్లి క్యాంపు కార్యాలయంలో సమీక్షించారు. ప్రధానంగా 10 ముఖ్యమైన ప్రజా సమస్యలకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు.'

- ❑ అవినీతిని సహించే ప్రసక్తే లేదు
- ❑ ఆరోపణలు వస్తే తక్షణమే విచారణ
- ❑ రుజువైతే కఠిన చర్యలు తప్పవు
- ❑ 10 ప్రధాన సమస్యలపై దృష్టిపెట్టండి
- ❑ ఏడాది పాలనపై ప్రజల్లో సంతృప్తి
- ❑ సీఎం నారా చంద్రబాబు నాయుడు
- ❑ ఐవీఆర్ఎస్‌పై అధికారులతో సమీక్ష

2

# సౌండ్ లేదేం..
# ఫేక్ జగన్..

## ఛాలెంజ్ చేశా..నిరూపించలేదు

- సమయం ముగిసింది..
- చర్యలకు సిద్ధంగా ఉండండి
- విద్యాశాఖ మంత్రి నారా లోకేష్

2

*చట్టపరమైన చర్యలకు జగన్‌రెడ్డి సిద్ధంగా ఉండాలని మంత్రి నారా లోకేష్ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. తల్లికి వందనం డబ్బు లు తన జేబులోకి వెళ్లాయి అంటూ ఆరోపణలు చేశారు..వాటిని నిరూపించాలని 24 గంటల ఛాలెంజ్ చేశాను.. సమయం ముగిసింది. రుజువు చేయలేదు.. చట్టపర చర్యలు ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండండి..అంటూ వ్యాఖ్యానించారు.*





## ఛాలెంజ్‌ను స్వీకరించే దమ్ములేదా?

- డైవర్షన్ పాలిటిక్స్‌కు జగన్ పేటెంట్
- మహిళలను కించపరిచిన వారిపై చర్యలు
- హోం మంత్రి వంగలపూడి అనిత

4



## విమాన ప్రమాదంపై ప్రత్యేక దర్యాప్తు కమిటీ

- ◆ రెండు నెలల్లో విచారణ పూర్తయ్యే అవకాశం
- ◆ నా తండ్రి ప్రమాదంలోనే మరణించారు
- ◆ బాధిత కుటుంబాల అవేదన అర్థం చేసుకోగలను
- ◆ పౌరవిమానయాన మంత్రి రామ్మోహన్‌నాయుడు

4

## మామిడి రైతులకు అండగా ప్రభుత్వం

- సబ్సిడీ రూపంలో రూ.168 కోట్లు అందజేస్తున్నాం
- కంపెనీలకు నాణ్యమైన కాయలు సరఫరా చేయాలి
- కొనుగోళ్లకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశాం
- వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

3



## వైసీపీ రాళ్ల దాడి ఘటనలో మరో 15 మంది అరెస్ట్

- నిందితులను కలిసేందుకు స్టేషన్‌కు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి
- అడ్డుకున్న సీఐపై జులుం

6

## మెగా డీఎస్సీ పరీక్షా తేదీల్లో మార్పులు

- 20,21 పరీక్షలు.. జూన్ 1,2కి వాయిదా
- ప్రధాని పర్యటన నేపథ్యంలో సవరణ

7

## సూపర్‌సిక్స్ హామీలు 85 శాతం అమలు

- ఎంత మంది పిల్లలున్నా తల్లికి వందనం
- ఈ నెలలోనే అన్నదాత సుఖీభవ అమలు
- పథకాలకు కుటుంబానికి రూ.1.04 లక్షలు
- జగన్‌రెడ్డి కంపెనీలను పారిపోయేలా చేశారు
- గృహనిర్మాణ మంత్రి కొలుసు పార్థసారథి

5



## బాలయ్యకు ఎన్టీఆర్ నేషనల్ అవార్డ్

- ఘనంగా గద్దర్ అవార్డ్స్ ప్రదానం
- తెలంగాణ సీఎం రేవంత్ హాజరు

4

## నిరూపిస్తే రాజీనామా చేస్తా.. లేకుంటే మీరు చేస్తారా?

- జగన్‌రెడ్డికి మంత్రి సవిత సవాల్
- శవాల దగ్గర నవ్వే శాడిస్టు నువ్వు
- ముక్కు నేలకురాసి క్షమాపణ చెప్పాలి
- నిరాధార వ్యాఖ్యలు సహించేది లేదు
- విద్య విలువ తెలిసిన నాయకుడు లోకేష్
- తల్లికి వందనంతో మాట నెరవేర్చారు

3

# జీరో కరెప్షన్ ఏపీ లక్ష్యం

- అవినీతిని సహించే ప్రసక్తే లేదు
- ఆరోపణలు వస్తే తక్షణమే విచారణ
- రుజువైతే కఠిన చర్యలు తప్పవు
- 10 ప్రధాన సమస్యలపై దృష్టిపెట్టండి
- ఏడాది పాలనపై ప్రజల్లో సంతృప్తి
- సీఎం నారా చంద్రబాబు నాయుడు
- ఐవీఆర్ఎస్‌పై అధికారులతో సమీక్ష



అమరావతి(చైతన్యరథం): ఏ శాఖలో ఎవరు అవినీతికి పాల్పడి నా సహించేది లేదని..జీరో కరెప్షన్ దిశగా రాష్ట్రంలో పాలనా వ్యవస్థను నిర్మించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఎక్కడ అవినీతి జరుగుతుందో అక్కడ ప్రధానంగా దృష్టి పెట్టి విచారణ జరపాలని సూచించారు. అవినీతి రుజువైతే తక్షణం చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఏడాది పాలన, వివిధ ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజల నుంచి వ్యక్తమైన అభిప్రాయాలపై శనివారం ఉండవల్లిలోని క్యాం పు కార్యాలయంలో అధికారులతో సమీక్షించారు. ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వంపై అత్యధిక స్థాయిలో సంతృప్తి వ్యక్తం చేసినట్లు ఐవీఆర్ఎస్, సీఎస్‌డీఎస్ ప్రజాభిప్రాయ సేకరణలో వెల్లడైందని అధికారులు వివరించగా ప్రజాభిప్రాయ సేకరణపై టెక్నికల్ ఆడి టింగ్ జరపాలని..సమస్యలు ఉన్న చోట సంతృప్తికర స్థాయిని పెంచేలా చూడాలని చంద్రబాబు సూచించారు.

## 10 అంశాలపై దృష్టిపెట్టండి

సంక్షేమం, ఉద్యోగాల కల్పన, రహదారులు వంటి 10 ముఖ్య మైన ప్రజా సమస్యలకు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చి వాటి పరిష్కా రానికి కృషి చేయాలని ఆదేశించారు. వర్క్ ఫ్రమ్ హోమ్, పెట్టుబ డుల సాధన, నైపుణ్య శిక్షణతో ఎంతమందికి ఉద్యోగాలు వచ్చా యో తెలియజేయాలన్నారు. 175 నియోజకవర్గాల్లో జాబ్‌మేళాలు నిర్వహించడంతో పాటు ఆగస్టు 15 కల్లా అన్ని సేవలను వాట్సప్ గవర్నెన్స్ మనమిత్ర కింద అందించాలని స్పష్టం చేశారు. మరో వైపు దివ్యాంగులు, వృద్ధులకు రేషన్ సరుకులు ఇంటికి తీసుకువెళ్లి అందించే విషయంలో మరింత మెరుగ్గా ఆలోచన చేయాలని సూచించారు. చౌకధరల దుకాణాలను పెంచడం, నగదు.. లేదం టే కూపన్లు ఇవ్వడం వంటి ప్రత్యామ్నాయాలపై లబ్దిదారుల అభిప్రాయాలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. అలాగే ఉచిత ఇసుక విధానం అమలులో ఇసుక లేని చోట్ల సంతృప్తి, ఇసుక ఉన్న చోట అసంతృప్తి ఉండటంపై ప్రాంతాల వారీగా అధ్యయనం చేయాలని తెలిపారు.

## ఏడాది పాలనపై ప్రజల్లో సంతృప్తి

పింఛన్ల పంపిణీలో అవినీతి లేదని 85 శాతం మంది, ఇంటిదగ్గరే ఇస్తున్నారని 87.8 శాతం, ఉద్యోగుల ప్రవర్తన బావుందని 83.9 శాతం మంది ఐవీఆర్ఎస్ ద్వారా అభిప్రాయం వ్యక్తం చేశారు. సీఎస్‌డీఎస్ ఫీల్డ్ సర్వేలో లబ్దిదారులను నేరుగా కలిసి ప్రశ్నిం చగా...పింఛన్ల పింపిణీలో అవినీతి లేదని 93.9 శాతం మంది, ఇంటిదగ్గరే ఇస్తున్నారని 93.3 శాతం, ఉద్యోగుల ప్రవర్తన బావుం దని 73.3 శాతం మంది, పర్వాలేదు అని 23.1 శాతం మంది చెప్పారు.

## ఆస్పత్రి సేవలపై సంతృప్తి

ఆస్పత్రుల్లో సేవల్లో క్వాలిటీ చెకప్‌పై 68.4 శాతం, రక్త పరీక్షలపై 55 శాతం, ఉచిత మందుల పంపిణీపై 65.5 శాతం, సిబ్బంది ప్రవర్తనపై 71.3 శాతం సంతృప్తి వ్యక్తం చేశారు. మున్సిపల్ సేవల్లో రోజూ చెత్త సేకరణపై 68.1 శాతం, 24 గంటల్లో చెత్త డంప్ తరలింపుపై 57 శాతం సంతృప్తి వ్యక్తం చేశారు. ఆర్టీసీలో శుభ్రత, సీటింగ్ విషయంలో 53.4 శాతం, నీటి సౌకర్యం 45.2 శాతం, టాయిలెట్స్‌పై 56 శాతం, బస్సు సమయం-రూట్ వివరా లపై 61.5 శాతం సంతృప్తి వ్యక్తమైనట్లు చెప్పారు.

## రేషన్ సరుకులపై అభిప్రాయాలు

రేషన్ నెలనెలా సరుకులు తీసుకుంటున్నామని 75.1 శాతం, నాణ్యత బావుందని 73.8 శాతం వెల్లడించారు. అలాగే ఎరువుల లభ్యత ఉందని 60.9 శాతం మంది రైతులు చెప్పారు. గంజా, డ్రగ్స్ సంబంధిత సమస్య ఉందని 27.4 శాతం, పోలీసులు స్పందిస్తున్నారని 54.5 శాతం మంది అభిప్రాయాలు తెలిపారు.

## పారదర్శకంగా రిజిస్ట్రేషన్ సేవలు

మహిళలపై హింసకు సంబంధించి, పబ్లిక్ ప్రాంతాల్లో వేధింపులు ఉన్నాయని 27.8 శాతం, పోలీసుల స్పందన బావుందని 59.5 శాతం, పోలీసులు చర్యలు తీసుకుంటున్నారని 56.3 శాతం మంది అభిప్రాయపడ్డారు.

ఇక రిజిస్ట్రేషన్ సేవలపై 63.4 శాతం సంతృప్తి వ్యక్తం చేయగా, అవినీతి లేదని 62.3 శాతం మంది అన్నారు. ఇసుక రిజిస్ట్రేషన్ ప్రాసెస్‌పై 70.6 శాతం, లభ్యతపై 67.5 శాతం, ధరపై 61.1 శాతం సంతృప్తి వ్యక్తం చేశారు. నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అవుతోందని 61.6 శాతం చెప్పారు.

## ఎన్టీఆర్ వైద్యసేవలపై సంతృప్తికరం

ఎన్టీఆర్ వైద్య సేవలపై అడ్మిషన్లపై 86.2 శాతం, సేవలపై 81.3 శాతం, ఆరోగ్య మిత్ర సాయంపై 82.4 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారు. పంచాయతీ సేవల్లో ప్రజాభిప్రాయం సం తృప్తికరంగా ఉంది. ఇంటింటికీ చెత్త సేకరణ జరుగుతోందని 56.7 శాతం వెల్లడించారు. ఈ విధంగా ప్రభుత్వ పథకాలు, సేవ లపై ప్రజల అభిప్రాయాలు సేకరించడం ద్వారా అవినీతిని అరి కట్టడం, ప్రజల సమస్యలను పరిష్కరించడం కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని వెల్లడించారు.

# అందుకే ఫేక్ జగన్..

- ఛాలెంజ్ చేశా.. నిరూపించలేదు
- సమయం ముగిసింది..
- చర్యలకు సిద్ధంగా ఉండండి
- విద్యాశాఖ మంత్రి నారా లోకేష్

అమరావతి: చట్టపరమైన చర్యలు ఎదుర్కొనేందుకు జగన్ సిద్ధంగా ఉండాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. బురద చల్లడం పారిపోయి ప్యాలెస్‌లో దాక్కోవడం జగన్‌రెడ్డికి అలవాటు.. తల్లికి వందనం డబ్బులు నా జేబులోకి వెళ్లాయి అం టూ చేసిన ఆరోపణలు చేశారు.. వాటిని నిరూపించాలని 24 గంటల ఛాలెంజ్ చేశాను..సమయం ముగిసింది..రుజువు చేయలేదు, క్షమాపణ కోరలేదు..అందుకే మిమ్మల్ని ఫేక్ జగన్ అనేది. చట్టప రంగా చర్యలు ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండండి. సమయం లేదు మిత్రమా.. శరణమా.. న్యాయ సమరమా? తేల్చుకోవాలని స్పష్టం చేశారు. ఇక సమయం లేదని వ్యాఖ్యానించారు. సవాల్ చేస్తే జగన్‌కు సౌండ్ ఆఫ్ అయింది..బురద చల్లడం.. పారిపోయి ప్యాలెస్‌లో దాక్కోవడం జగన్‌కు అలవాటేనని దుయ్యబట్టారు.



## చంద్రబాబుతో సినీ ప్రముఖుల భేటీ వాయిదా

అమరావతి(చైతన్యరథం): తెలుగు చిత్ర పరిశ్రమకు చెందిన ప్రముఖులతో సీఎం చంద్రబాబు సమావేశం వాయిదా పడింది. తొలుత నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో సమావేశం జరగాల్సి ఉంది. అయితే షూటింగుల కారణంగా పలువురు ఇతర ప్రాంతాల్లో ఉండటంతో సమావేశం వాయిదా పడింది. మళ్లీ ఎప్పుడు నిర్వహించేది స్పష్టత లేదు.

## ప్రధాని మోదీ పర్యటన ఖరారు

- 21న విశాఖలో యోగాంధ్ర
- ఏర్పాట్లలో అధికారులు

విశాఖపట్నం(చైతన్యరథం): ప్రధానమంత్రి నరేంద్రమోదీ విశాఖ పర్యటన ఖరారైంది. ఈనెల 21న విశాఖలో ఏర్పాటుచేసిన అం తర్జాతీయ యోగా దినోత్సవంలో మోదీ పాల్గొననున్నారు. ఈ నేప థ్యంలో ప్రధాని పర్యటనకు సంబంధించిన షెడ్యూల్ విడుదలైంది. 20న సాయంత్రం భువనేశ్వర్ నుంచి ప్రధాని విశాఖ చేరుకుని తూర్పు నౌకాదళం అతిథి గృహంలో బస చేస్తారు. 21న ఉదయం 6:30నుంచి 7:45 గంటల వరకు విశాఖ సాగరతీరంలోని ఆర్కే బీచ్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవం లో పాల్గొంటారు. అదే రోజు ఉదయం 11.50గంటలకు విశాఖ నుంచి ఢిల్లీ బయలు దేరతారు. ఈనెల 21న విశాఖలో ప్రపంచ యోగా దినోత్సవ నిర్వహణ ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి. ప్రధానితో పాటు 5లక్షలు మంది యోగాచేసేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతి వెయ్యి మందికి ఒక బ్లాక్ ఏర్పాటు చేసి ఒక యోగా ట్రైనర్‌ను అందుబాటులో ఉంచేలా ప్రణాళిక రూపొందించారు.ఇందుకోసం ఆంధ్రావర్సిటీ,కేంద్ర ఆయుష్ విభాగాలతోపాటు రాష్ట్రక్రీడా సంస్థ నిపు ణులు విశాఖలో శిక్షణ ఇస్తున్నారు.

## కూర్మలో అగ్ని ప్రమాదం

# దురదృష్టకరం

- పోలీసులు లోతుగా విచారణ జరపాలి
- ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఆదేశం



అమరావతి(చైతన్యరథం): ఆధునిక హంగులు లేకుండా ఆధ్యా త్మిక చింతనతో జీవించేలా తీర్చిదిద్దుకున్న కూర్మ గ్రామం అగ్నికి ఆహుతి కావడం దురదృష్టకరమని ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఓ ప్రకటనలో విచారం వ్యక్తం చేశారు. శ్రీకాకుళం జిల్లా హీర మండలం సమీపంలోని కూర్మ గ్రామంలో చోటు చేసుకున్న అగ్ని ప్రమాదంపై పోలీసులు లోతుగా విచారణ చేయాలని సంబంధిత యంత్రాంగానికి సూచనలు చేశారు. ఈ ఘటనపై అనుమానాలు వ్యక్తమవుతున్న తరుణంలో ఆ కోణంలోనూ దర్యాప్తు చేపట్టాలి. కూర్మ గ్రామంలో ప్రస్తుత పరిస్థితిపై జిల్లా అధికారులతో మాట్లాడి వారికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

సనాతన ధార్మిక జీవనం కోసం ఇస్కాన్ ఆధ్వర్యంలో ఈ గ్రామం ఏర్పాటైంది. కూర్మ గ్రామస్తులు యాంత్రిక జీవన విధానాలకు భిన్నంగా మట్టి ఇళ్లల్లో ఉంటూ ప్రకృతి వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నారు. వేద విద్యను అభ్యసించే చిన్నారులు సంస్కృతం, తెలుగు, హిందీ, ఆంగ్లం అనర్గళంగా మాట్లాడుతూ ఉంటారు. వర్త మాన కాలంలో విశిష్టంగా ఉన్న ఈ గ్రామం పునరుద్ధరణపై దృష్టి సారించాలని సూచించారు.

# నిరూపిస్తే రాజీనామా చేస్తా..
# లేకుంటే మీరు చేస్తారా?

- జగన్‌రెడ్డికి మంత్రి సవిత సవాల్
- శవాల దగ్గర నవ్వే శాడిస్టు ఆయన
- ముక్కు నేలకురాసి క్షమాపణ చెప్పాలి
- నిరాధార వ్యాఖ్యలు సహించేది లేదు
- విద్య విలువ తెలిసిన నాయకుడు లోకేష్
- తల్లికి వందనంతో మాట నెరవేర్చారు




మంగళగిరి(చైతన్యరథం): వైసీపీ ఆరోపణలు నిరూపిస్తే తాను ఎమ్మెల్యే, మంత్రి పదవికి రాజీనామా చేస్తా.. నిరూపించలేక పోతే పులివెందుల ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తారా అంటూ బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత సవాల్ విసిరారు. మంగళగిరి తెలుగుదేశం కేంద్ర కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. వైసీపీ నేత లు తల్లికి వందనం నిధులు లోకేష్ జేబులోకి వెళ్లినట్లు తప్పుడు ఆరోపణలు చేయడం సిగ్గుచేటని ధ్వజమెత్తారు. విద్య విలువ తెలిసిన నాయకుడు నారా లోకేష్.. విద్యకు ప్రాధాన్యతనిచ్చిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమన్నారు. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు ఇంటిలో ఎంత మంది పిల్లలుంటే అంతమందికి అమ్మఒడి ఇచ్చి మాట నిలబె ట్టుకున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందంగా ఉన్నారు. 67,27,164 మందికి తల్లికి వందనం అందజేశాం. దాదాపు 8,745 కోట్లు తల్లికి వందనం కింద డైరెక్టుగా తల్లుల అకౌంట్ల లోకి నిధులు జమ అయ్యాయి. తల్లిదండ్రులు, పిల్లలు చాలా ఆనందంగా ఉన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులు కట్టుకుం టూ తల్లికి వందనం ఇవ్వడం గొప్ప విషయం. ఇందులో చంద్రబాబు, పవన్‌కల్యాణ్, లోకేష్ కృషి ఎనలేనిది. తల్లికి వందనం పథకానికి 10,091 కోట్లు వ్యయం చేయనున్నాం. పాఠశా లల అభివృద్ధి కోసం 13,046 కోట్లు వెచ్చించాం. ఇంట్లో ఎంత మంది పిల్లలుంటే అంతమందికి తల్లికి వందనం అంద జేస్తున్నాం. ఒక కుటుంబంలో ముగ్గురు ఆడబిడ్డలుంటే ముగ్గురి కీ నిధులు జమకావడంతో పత్రికా ముఖంగా వారు ప్రభు త్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఐదు మందికి 65 వేలు తల్లికి వందనం అందడంతో వారు చంద్రబాబు, లోకేష్, పవన్‌కల్యా ణ్‌లకు ఫోన్లు చేసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

### మాట తప్పింది జగన్‌రెడ్డే

జగన్‌రెడ్డి నా అక్క చెల్లెమ్మలు, నా ఆడపడుచులు, ఆడబిడ్డలకు మేనమామ అంటూ అధికారంలోకి వచ్చాక కంసమామగా మారారు. ఎన్నికలకు ముందు జగన్ ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అంతమందికి అమ్మఒడి ఇస్తామని చెప్పి అధికా రంలోకి రాగానే మోసం చేశారు. ఒకరికే ఇచ్చి పరిమితులు పెట్టారు. ఎన్డీయే ప్రభుత్వం పరిమితులు పెట్టలేదు, ఎంతమంది ఉంటే అంతమంది పిల్లలకు అమ్మఒడి అందజేసింది. 2022 -23లో జగన్ రూ.42,61,000 మందికే అమ్మఒడి ఇచ్చారు. మొత్తం రూ.5,500 కోట్లే ఇచ్చారు. కూటమి ప్రభుత్వం 67.27 లక్షల మందికి ఇచ్చింది. అదనంగా దాదాపు 25 లక్షల మందికి అదనంగా తల్లికి వందనం అందజేశాం. సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరున విద్యార్థులకు కిట్లు కూడా అందజేశాం. ఆ కిట్లల్లో పిల్లల కు కావాల్సిన పుస్తకాలు, బ్యాగులు, టై, డిక్షనరీ అన్నీ కలిపి 2,220 విలువ చేసే కిట్ అందజేశామని వివరించారు.

### కష్టాలు తెలిసిన నాయకుడు లోకేష్

విద్యార్థులు పడుతున్న కష్టాలు తెలుసుకున్న యువగళం నాయకుడు నారా లోకేష్. మధ్యాహ్న భోజనం, సంక్షేమ హాస్ట ళ్లలో మౌలిక సదుపాయాలు కల్పించాం. అన్ని సంక్షేమ హాస్టళ్ల కు సన్నబియ్యం సరఫరా చేస్తున్నాం. 2014-2019లో ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెట్టేవారం. 2019-24లో అధికారం వెలగబెట్టిన రంగుల రెడ్డి మధ్యాహ్న భోజన పథకాన్ని తీసేశారు. డొక్కా సీతమ్మ పేరున మళ్లీ మధ్యాహ్న భోనం అం దజేస్తున్నాం. మెగా డీఎస్సీపై తొలి సంతకం అన్నాం.. చేసి చూపించాం. 16,347 పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చాం. ఇది గిట్టని వైసీపీ నాయకులు 24 కేసులు పెట్టించారు. ఈ విష యంలో సుప్రీంకోర్టుకు వెళ్లగా సుప్రీంకోర్టు కూడా వైసీపీకి మొట్టికాయలు వేసింది. కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలోని అన్ని రంగాల్లో అభివృద్ధి జరుగుతోంది. వైసీపీ పాలనలో అనేకమంది సలహాదారులు ఉన్నప్పటికీ రాష్ట్రాభివృద్ధికి ఏమీ చేయలేదు. జగన్ శవ రాజకీయాలు చేస్తూ శవాల వద్ద కూడా నవ్వే శాడి స్టు. ప్రజలను డైవర్ట్ చేయాలనుకుంటే.. ప్రజలే మిమ్మల్ని డైవర్ట్ చేశారు. అనవసరంగా నిందలు వేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఇప్పటికైనా ముక్కు నేలకేసి క్షమాపణ కోరాలని డిమాండ్ చేశారు. కష్టకాలంలోనూ తల్లికి వందనం ఇవ్వడం గొప్ప విషయమని పేర్కొన్నారు.

# మామిడి రైతులకు అండగా ప్రభుత్వం

- సబ్సిడీ రూపంలో రూ.168 కోట్లు అందజేస్తున్నాం
- కంపెనీలకు నాణ్యమైన కాయలు సరఫరా చేయాలి
- కొనుగోళ్లకు ప్రత్యేక కౌంటర్ల ఏర్పాటు చేశాం
- వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు





చిత్తూరు(చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వం మామిడి రైతులను ఆదుకోవడానికి సబ్సిడీ రూపంలో రూ.168 కోట్లు చెల్లిస్తుందని వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. జిల్లా లో ఒక్కరోజు శనివారం పర్యటనలో భాగంగా చిత్తూరు నియోజకవర్గ పరిధిలోని గుడిపాల మండలంలో గొల్లమడుగు నందు మామిడికాయల నిల్వ ఉంచిన పండ్ల యూనిట్‌ను ఆయన పరిశీలించారు. స్థానిక ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, ఎంపీ ప్రసాద్‌రావు, హార్టికల్చర్ సెక్రటరీ రాజశేఖర్‌బాబు, హార్టికల్చర్ కమిషనర్ శ్రీనివాసులురెడ్డి, జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. కంపెనీలో మామి డి కాయల ప్రాసెసింగ్ యూనిట్లను పరిశీలించారు. మామిడి కాయ జ్యూస్ ఎలా తయారవుతుందో పరిశీలించారు అనంత రం పల్లూరులో మామిడి రైతులతో ముచ్చటించారు. అనంతరం జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ రైతులను అన్ని విధాలా ఆదుకోవడానికి టీడీపీ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలి పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక ఆలోచనతో మామిడి రైతులను ఆదుకోవడానికి ఈరోజు కంపెనీలతో చర్చించి ఒక ధర నిర్ణయించడం జరిగిందని తెలిపారు. వివిధ కంపెనీలు రూ.8లకే కిలో మామిడి పండ్ల ధర నిర్ణయించడం జరిగిందని , రూ.4 ప్రభుత్వం సబ్సిడీ రూపంలో రైతులకు వారి వ్యక్తిగత బ్యాంకు ఖాతాలకు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులు స్వేచ్ఛగా వారు పండించిన మామిడి పంటను మండిళ్ల లో, మార్కెట్‌లో అమ్ముకోవచ్చునని తెలిపారు, సంబంధిత శాఖ అధికారులు ప్రత్యేక కౌంటర్ల ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. చివరి కాయ వరకు విక్రయించుకోవచ్చునని తెలిపారు. 2019లో జిల్లాలో మామిడి ధర తెలుగుదేశం ప్రభుత్వమే రూ.7.50 పైసలకు ధర నిర్ణయించిన విషయాన్ని గుర్తుచేశారు. రైతులు నాణ్యమైన మామిడికాయలను కంపెనీలకు సరఫరా చేయాలని ఆదేశించారు. మామిడి రైతులకు రూ.168 కోట్లు సబ్సిడీ రూపంలో అందజేస్తున్నామని వివరించారు. రైతు సంక్షే మానికి ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని తెలిపారు. రైతులు మార్కెట్ రిజిస్ట్రేషన్ కౌంటర్ల వద్ద మామిడికాయలను రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు. ప్రస్తుతం 22 మెట్రిక్ టన్నులు మామిడికాయలను కొనడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### మత్స్యకారులకు మాట నిలబెట్టుకున్నాం

వేట నిషేధ కాలం శనివారంతో ముగియనున్న దృష్ట్యా మంత్రి అచ్చెన్నాయుడు మత్స్యకారులకు సూచనలు చేశారు. ఏప్రిల్ 14 అర్ధరాత్రి నుంచి జూన్ 14 వరకు చేపలు, రొయ్యలు, మత్స్యసంపద వేటపై నిషేధం అమలులో ఉన్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వేట నిషేధ కాలంలో 1,29,178 మంది మత్స్యకారులకు రూ.258 కోట్లు భృతి వారి ఖాతాల్లో ఒక్కొక్కరికి రూ.20 వేలు అందజేయడం ఆనందంగా ఉందన్నారు. గత ప్రభుత్వంతో పోలిస్తే రెట్టింపు భృతి ఇచ్చి మాట నిలబెట్టుకున్నట్లు తెలిపారు.

# లోకేష్ ఛాలెంజ్‌ను స్వీకరించే దమ్ములేదా?

- డైవర్షన్ పాలిటిక్స్‌కు జగన్ పేటెంట్
- మహిళలను కించపరిచిన వారిపై చర్యలు
- హెూం మంత్రి వంగలపూడి అనిత



విజయవాడ(చైతన్యరథం): మహిళలను కించపరిచిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెూంమంత్రి వంగలపూడి అనిత హెచ్చరించారు. వైసీపీ అధినేత జగన్.. కూటమి ప్రభుత్వంపై లేనిపోని విమర్శలు చేయిస్తున్నారని, బురద జల్లేందుకు అనేక ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. విజయవాడలో శనివారం మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. “కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పలు చోట్లు భారీగా గంజాయి పట్టుకున్నాం. జగన్ ఎప్పుడూ మహిళలను అడ్డం పెట్టుకునే రాజకీయాలు చేస్తారు. ఆయన నడుపుతున్న ఛానల్లో మహిళలపై అసభ్యకర వ్యాఖ్యలు చేస్తే.. ఎలాంటి చర్యలు తీసుకున్నారు? సాటి మహిళలపై అసభ్య వాఖ్యలు చేసిన వారికి.. వైకాపాలోని మహిళా నేతలు అండగా ఉంటారా? చివరికి ‘తల్లికి వందనం’ పైనా రాజకీయం చేస్తున్నారు. కేవలం ఒకరికి మాత్రమే కాకుండా పాఠశాల ల్లో చదువుతున్న విద్యార్థులందరికీ ‘తల్లికి వందనం’ ఇస్తున్నాం. గతంలో మాదిరిగానే రూ.2 వేలు పాఠశాల నిర్వహణకు కేటాయిస్తే.. నిధులు దుర్వినియోగం చేశారని రాద్ధాంతం చేస్తున్నారు. తల్లికి వందనం నిధులపై లోకేష్ విసిరిన ఛాలెంజ్ స్వీకరించే దమ్ములేదా? మేం తెచ్చిన శక్తి యాప్, గత ప్రభుత్వం తెచ్చిన దిశ యాప్‌కు పొంతనే లేదు. రాష్ట్రంలో అభివృద్ధిని చూసి జగన్ ఓర్వ లేక పోతున్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించి అభివృద్ధిని అడ్డుకునేందుకు కుట్రలు చేస్తున్నారు. పోలీసుల మీద రాళ్లు విసిరితే మాకు బీపీలు రావా? డైవర్షన్ పాలిటిక్స్‌కు జగన్ పేటెంట్ తీసుకున్నారు. డీఎస్సీ ఆపేందుకు సుప్రీంకోర్టుకు వెళ్లి కుట్రలు చేయలేదా?” అని హెూం మంత్రి ప్రశ్నించారు.

# బాలయ్యకు ఎన్టీఆర్ నేషనల్ అవార్డ్


- ఘనంగా గద్దర్ అవార్డ్స్ ప్రదానం
- పాల్గొన్న తెలంగాణ సీఎం రేవంత్

హైదరాబాద్(చైతన్యరథం): తెలంగాణ గద్దర్ అవార్డుల ప్రదానోత్సవం హైటెక్స్ వేదికగా శనివారం ఘనంగా జరిగింది. సీఎం రేవంత్‌రెడ్డితో పాటు పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మన్, నిర్మాత దిల్‌రాజు, ఎఫ్‌డీసీ ఎండీ హరీశ్ జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకను ప్రారంభించారు. సినీ ప్రముఖులు బాలకృష్ణ, అల్లు అర్జున్, విజయ్ దేవర కొండ, నాగ్ అశ్విన్, సుకుమార్, మణిరత్నం, సుహాసిని తదితరులు సందడి చేశారు. నందమూరి బాలకృష్ణకు ఎన్టీఆర్ నేషనల్ అవార్డు అందజేశారు. విజేతలకు భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి అవార్డులు అందజేశారు. మెమెంటోతో పాటు నగదు పురస్కారం, ప్రశంసా పత్రం అందజేశారు.



# అమ్మఒడితో వంచించారు..

- తల్లికి వందనంపై మాట్లాడే అర్హత ఉందా?
- సంక్షేమానికి సరికొత్త నిర్వచనం చంద్రబాబు
- మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి



కొండపి(చైతన్యరథం): అమ్మఒడికి కోతలు పెట్టి తల్లులను మోసం చేసిన జగన్‌కి తల్లికి వందనంపై మాట్లాడే అర్హత ఉందా? అని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి నిలదీశారు. శనివారం ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం తూర్పునాయుడు పాలెంలోని క్యాంప్ కార్యాలయంలో 32 మంది లబ్ధిదారులకు రూ.18 లక్షల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఇప్పటివరకు కొండపి నియోజకవర్గంలో రూ.12 కోట్ల విలువైన చెక్కులు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంక్షేమానికి సరికొత్త నిర్వచనం తల్లికి వందనం. నాడు.. నాన్నకు ఇంధనం పేరుతో నాసిరకం మద్యంతో జగన్ పేదల నుంచి వేల కోట్లు దోచుకున్నారు. నేడు తల్లికి వందనం పేరుతో చంద్రబాబు 67.27 లక్షల మంది తల్లుల ఖాతాల్లో రూ.10వేల కోట్లు జమ చేశారు. గతంలో కంటే 24.5 లక్షల మంది తల్లులకు అదనంగా తల్లికి వందనం ఇస్తున్నారు. వైసీపీకి మహిళలు ఓటేయలేదని జగన్ వారిపై కక్ష పెంచుకున్నారు. అందుకే మా పాలనలో మహిళలు సంతోషంగా ఉంటే జగన్ ఓర్వలేకపోతున్నారు. పాలన అంటే బటన్ కాదు... భవిష్యత్తు నిర్మాణం అనే విధంగా కూటమి పాలన సాగుతోందని తెలిపారు.

**రౌడీలను మహిళలపై దాడి చేయించింది జగనే**

పొదిలి జగన్ పర్యటనలో వైసీపీ గూండాల దాడిలో మహిళలకు, పోలీసులకు గాయాలయ్యాయని దీనిపై జగన్ కనీసం సానుభూతి తెలపకపోగా దొంగే దొంగ అన్నట్లుగా మాట్లాడటం సిగ్గుచేటని ధ్వజమెత్తారు. పరామర్శ పేరుతో వైసీపీ రౌడీలను తీసుకువచ్చి నిరసన తెలుపుతున్న మహిళలపై దాడి చేయించింది జగనే..రాళ్లు, చెప్పులతో వైసీపీ గుండాలు దాడులు చేస్తుంటే ప్రభుత్వం చూస్తూ ఊరుకోవాలా? తప్పు చేస్తే ఎవరికైనా చట్ట ప్రకారం శిక్ష తప్పదు.. రౌడీలు, మహిళలను కించపరిచే వారిని వెనకేసుకొస్తారా? మేం ప్రజాస్వామ్యహితంగా వ్యవహరిస్తున్నాం కాబట్టే జగన్ స్వేచ్ఛగా రోడ్లపై తిరుగుతున్నారు. గత ఐదేళ్ల వైసీపీ అరాచక పాలనను జగన్ గుర్తు తెచ్చుకోవాలి. తప్పు తాను చేసి ఎదుటి వారిపై నెట్టే వైఖరి జగన్ మార్చుకోవాలని హితవు పలికారు.

# విమాన ప్రమాదంపై ప్రత్యేక దర్యాప్తు కమిటీ

- రెండు నెలల్లో విచారణ పూర్తయ్యే అవకాశం
- నా తండ్రి ప్రమాదంలోనే మరణించారు
- బాధిత కుటుంబాల బాధను అర్థం చేసుకోగలను
- పౌరవిమానయాన మంత్రి రామ్మోహన్‌నాయుడు



ఢిల్లీ: అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన దుర్ఘటనను పౌర విమానయాన శాఖ అత్యంత తీవ్రంగా పరిగణిస్తోందని కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు తెలిపారు. విమానయాన భద్రతపై శనివారం ఆయన ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. ప్రమాదం జరిగిన వెంటనే ఘటనాస్థలిలో సహాయక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. గుజరాత్ ప్రభుత్వం, పౌరవిమానయాన శాఖ సంయుక్తంగా స్పందించినట్లు పేర్కొన్నారు. ఘటన జరిగిన వెంటనే మంటలార్పి మృతదేహాలను అక్కడి నుంచి తరలించాం. దుర్ఘటనపై విచారణకు తక్షణమే ఐదుగురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేశాం. అవసరమైతే మరికొంత మంది సభ్యులనూ బృందంలో చేరుస్తాం. శుక్రవారం సాయంత్రం ఘటనాస్థలిలో బ్లాక్‌బాక్స్ దొరికింది. దానిని విశ్లేషించిన తర్వాత ఏం జరిగిందనేది పూర్తిగా తెలుస్తుంది. అందులో ఏముందో తెలుసుకునేందుకు మేమూ అత్రుతగా ఎదురు చూస్తున్నాం. దుర్ఘటనలో మరణించిన వారి కుటుంబాల బాధను అర్థం చేసుకోగలను. నా తండ్రి కూడా ప్రమాదంలోనే మరణించారు. ఆ బాధ నాక్కూడా తెలుసు. హెూంశాఖ సెక్రటరీ ఆధ్వర్యంలో మరో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశాం. ప్రత్యేక అధికారులతో, వివిధ రంగాలకు చెందిన నిపుణులతో ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు చేశాం. సంపూర్ణ దర్యాప్తు జరిపేందుకు ఈ కమిటీ సభ్యులు దోహదపడతారు. నిపుణుల విచారణ పూర్తయ్యాక తగిన సమయంలో మీడియాకు సమాచారమిస్తాం. రెండు నెలల్లోగా విచారణ పూర్తవుతుందని భావిస్తున్నాం. అంతేకాకుండా బోయింగ్ 737 సిరీస్లు తరచూ తనిఖీలు చేయాలని ఆదేశించినట్లు చెప్పారు.

**550 అడుగుల ఎత్తునుంచి కూలింది**

విమానాశ్రయం నుంచి 2 కి.మీ దూరం వెళ్లిన తర్వాత.. 650 అడుగుల ఎత్తులో ఉన్నప్పుడే విమానం కూలిపోయినట్లు పౌర విమానయాన శాఖ కార్యదర్శి తెలిపారు. అహ్మదాబాద్ ఏటీసీకి పైలట్ మేడే కాల్ ఇచ్చారు. విమాన సిబ్బందిని ఏటీసీ సంప్రదించినా స్పందన రాలేదు. ప్రమాదం జరిగిన వెంటనే సహాయ బృందాలు ఘటనాస్థలికి చేరాయి. రెండు గంటల్లో ఉన్నతాధికారుల బృందమంతా ఘటనాస్థలికి చేరుకుంది. గుజరాత్ ప్రభుత్వం తక్షణమే స్పందించి క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించింది. సాయంత్రం 6 గంటలయ్యేసరి అగ్నిమాపక శాఖ మంటలార్పేసింది. ఎస్ఓపీ ప్రకారం.. తక్షణమే విచారణకు ఆదేశాలు ఇచ్చినట్లు వివరించారు.

# స్వచ్ఛ సర్వేక్షణ్‌లో మెరుగుపడాలి

- దేశంలో నెంబర్ వన్ తీసుకురావాలి
- స్వచ్ఛాంధ్ర చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి

విజయవాడ(చైతన్యరథం): స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛ సర్వేక్షణ గ్రామీణ్ - 2025 స్టేట్ లెవెల్ వర్క్ షాప్ జరిగింది. వర్క్ షాప్‌లో ముఖ్యఅతిథిగా స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ పాల్గొన్నారు. అన్ని జిల్లాల నుంచి సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టాభి మాట్లాడుతూ రూరల్ ఏరియా శానిటేషన్‌పై అధికారులు సీరియస్‌గా దృష్టి పెట్టాలని సూచించారు. 2022 స్వచ్ఛ సర్వేక్షన్ ర్యాంకింగ్స్‌లో రాష్ట్రం దేశంలోనే 12వ స్థానంలో ఉంది. ఈ సంవత్సరం నిర్వహించే స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకింగ్స్‌లో కచ్చితంగా మెరుగుపడాలని సూచించారు. రాబోయే మూడు సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్‌ను నెంబర్ వన్ ర్యాంక్ వచ్చేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు. అధికారులు జిల్లా స్థాయిలో వర్క్ షాప్ నిర్వహించి గ్రామీణ స్థాయి అధికారులకు అవగాహన కల్పించాలని కోరారు.



# సూపర్‌సిక్స్ హామీలు 85 శాతం అమలు

- ఎంత మంది పిల్లలున్నా తల్లికి వందనం
- ఈ నెలలోనే అన్నదాత సుఖీభవ అమలు
- పథకాలకు కుటుంబానికి రూ.1.04 లక్షలు
- జగన్‌రెడ్డి కంపెనీలను పారిపోయేలా చేశారు
- గృహనిర్మాణ మంత్రి కొలుసు పార్థసారథి




విజయవాడ(చైతన్యరథం): ఏడాది కాలంలో సూపర్ సిక్స్‌లో హామీలు 85 శాతం వరకు అమలు చేశామని గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల మంత్రి కొలుసు పార్థసారథి తెలి పారు. బందరు రోడ్డులో మంత్రి క్యాంపు కార్యాలయంలో శనివా రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా చంద్రబాబు ముందుకు తీసుకెళుతున్నారన్నారు. గత ప్రభుత్వం వారసత్వంగా 10 లక్షల కోట్ల అప్పుల గంప మాకు అందించినా వెనక్కి తగ్గకుండా సూపర్ సిక్స్ అమలు చేయడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. విజన్ 2047 లక్ష్యానికి అనుగుణంగా మా ప్రభుత్వం 15 శాతం అభివృద్ధి లక్ష్యంతో 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు.

### అమ్మఒడి పేరుతో జగన్ మోసం

గత ప్రభుత్వంలో అమ్మ ఒడి ఇస్తామని చెప్పి ఒక్కరికి మాత్రమే అందించగా మా ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం పథకం ద్వారా డబ్బులు తల్లుల ఖాతాల్లో చంద్రబాబు జమ చేస్తున్నారు. ఆది, సోమవారాల్లో కూడా తల్లుల ఖాతాల్లో డబ్బులు పడతాయని వివరించారు. తల్లికి వందనం పథకం ఇంత పెద్దఎత్తున ఎవరూ అమలు చేయలేదన్నారు. అసెంబ్లీకి రాని వారు దేశంలో కేవలం వైసీపీ పార్టీలో మాత్రమే ఉన్నారు. తల్లికి వందనం డబ్బులు రెండు వేలు మంత్రి నారా లోకేష్ జేబులో వేసుకుంటున్నారని ఆ పార్టీ నేతలు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు. అందుకు లోకేష్ సవాల్ విసిరి సిద్ధమా అని అడిగితే తోక ముడిచారు. ఆరోపించిన వారు వారి పాలనలో పథకాలు ఏమి ఇచ్చారో తెలుసుకోవాలని హితవుపలికారు. గతంలో కంటే సంక్షేమ రంగానికి ఎక్కువగా నిధులు కూటమి ప్రభుత్వం అందిస్తుంది. ఏడాదిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కింద రూ.34 వేల కోట్లు అందించాం. అన్నదాత సుఖీభవ కింద రైతన్నకు ఈ నెలలోనే సాయం అందిస్తాం. గత ప్రభుత్వంలో సగటున ప్రతి కుటుంబానికి రూ.30 వేలు ఇవ్వగా.. కూటమి ప్రభుత్వం సూపర్‌సిక్స్ ద్వారా రూ.1.04 లక్షలు అందించనట్లు తెలిపారు.

### గత ప్రభుత్వంలో కంపెనీలను ఇబ్బందిపెట్టారు

గత ప్రభుత్వంలో పిల్లల భవిష్యత్ గురించి కనీసం ఆలోచించ లేదన్నారు. మేము వారి భవిష్యత్ గురించి ఆలోచించి రాష్ట్రంలో పెట్టుబడులు తీసుకువచ్చి ఉద్యోగాలు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఇప్పటికే లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయని దాని ద్వారా దాదాపు 8 లక్షల పైచిలుకు ఉద్యోగాలు వచ్చాయి. గత ప్రభుత్వ పాలనలో మేనిఫెస్టో బైబిల్, ఖురాన్ అని ప్రజలను గాలికి వదిలేశారు. కూటమి ప్రభుత్వం తల్లికి వందనం, ఫీజ్ రీయింబర్స్‌మెంట్ ఇస్తుంది. మేము పిల్లల ను చదివించి వాళ్లకు మంచి ఉద్యోగాలు ఇచ్చేలా చర్యలు తీసుకుం టున్నాం. మంత్రి నారా లోకేష్ చెప్పిన సూపర్‌సిక్స్ పథకాలు అమ లు చేస్తున్నాం. సామాన్యులను ఎక్కడా కేసులు పెట్టి వేధించడం లేదు. గత ప్రభుత్వమే ఆ పని చేసింది. 20 లక్షల ఉద్యోగాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాం. అందుకు పెట్టుబడులు తెస్తు న్నాం. నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ అందిస్తున్నాం. గత ప్రభుత్వం పెట్టిన ఇబ్బందులు వల్ల రాష్ట్రం నుంచి పెట్టుబడిదారులు పొరు గు రాష్ట్రాలకు పారిపోయారు. అందులో అశోక్ లైలాండ్, అమ ర్‌రాజా వంటి సంస్థలు ఉన్నాయి. పోలవరం ప్రాజెక్టును గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. స్త్రీ శక్తి ద్వారా మహిళలకు అన్ని రంగాల్లో సమాన సదుపాయాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. అనం తరం తల్లికి వందనం లబ్ధిదారులైన తల్లులు, పిల్లలతో కలిసి మంత్రి కేక్ కట్ చేశారు.

---

# రౌడీయిజం చేస్తే తోక కట్ చేస్తాం

- మహిళలపై వైసీపీ మూకలతో దాడి చేయిస్తారా?
- ఇదేమీ రాజారెడ్డి రాజ్యాంగం కాదు.. జాగ్రత్త
- నేరాలు చేసి ఇతరులపై నెట్టడమే మీ నైజం
- పొదిలి ఘటనలో నిందితులపై గతంలోనే కేసులు
- జగన్‌రెడ్డీ.. ఇక నీ ఆటలు సాగవు
- మాజీ మంత్రి ఆనందబాబు ధ్వజం



మంగళగిరి(చైతన్యరథం): పొదిలి ఘటనలో వైసీపీ మూకలు మహిళలపై దాడికి పాల్పడిన అరెస్టు అయిన 9 మందిపై ఉన్న కేసుల జాబితా.. పొదిలి ఓటర్ల జాబితా కన్నా అధికంగా ఉం దని, ఇటువంటి వారా రైతులు అంటూ నక్కా ఆనందబాబు ప్రశ్నించారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయం లో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నేరాలు చేయడం..ఎదుటి వారిపైకి నెట్టేయడం జగన్ నైజం. ఇతరులపై బురదజల్లడం అలవాటుగా మారింది. జగన్ నేరస్వభావం అందరికీ తెలుసు. చేసిన నేరాలు, ఘోరాల నుంచి తప్పించు కోవడానికి అనేక డ్రామాలాడుతుంటాడు. పొదిలిలో హెచ్‌డీ పొగాకు రైతుల సమస్య పరిష్కరించే మిషతో వచ్చి కొత్త నాట కానికి తెరలేపాడు. రైతులకు పరామర్శ పేరుతో పొదిలి వెళ్లి నానా యాగీ చేశాడు. అక్కడి సమస్య పరిష్కారానికి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంది. ప్రభుత్వం తీసుకున్న చర్యలతో బర్లీ పొగాకు కొనుగోళ్లు కూడా పెరిగాయి. క్వింటాకు రూ.12 వేలు కొనుగోలు ధర ప్రభుత్వం కల్పించింది. అయినా సంఘ విద్రోహ శక్తులు, రౌడీ మూకలను సమీకరించి ఆ గుంపులో కలిపి జగన్ రైతుల పరామర్శ పేరుతో అలజడి సృష్టించారు. సమస్య పరిష్కరించాలనే ఉద్దేశం ఉన్నవారు 10 మంది పొగా కు రైతులను తీసుకెళ్లి మాట్లాడుతారు. అలా కాకుండా ముం దస్తు ప్లాన్‌ప్రకారం మూకలను రప్పించి గలాటా సృష్టించాడు. రైతుల పరామర్శకు వెళ్లేవారికి ఫ్లెక్సీలతో పనేంటి? 40వేల మంది వచ్చినట్లు జగన్ స్వయంగా చెప్పారు. పొగాకు రైతుల సమస్య పరిష్కారానికి అంత మంది రావాల్సిన అవసరమేంటి? రౌడీ రాజకీయాలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.

### హింసకు తావులేదు.. జగన్‌రెడ్డి ఆటలు సాగవు

జగన్ చేసే నేరాలు, ఘోరాలకు ఇక చెల్లుచీటి పాడాల్సిందే. జగన్ సమయం అయిపోయింది. చంద్ర బాబు పాలనలో దాడు లకు ఘర్షణలకు, హింసకు తావులేదు.. జగన్‌రెడ్డి పొదిలిలో పోలీసులు, మహిళల పై రాళ్ల దాడి చేయించారు. మహిళలు సమస్యలు తెలియజేయడానికి వచ్చారు. శాంతియుతంగా వారి సమస్యలు నీ దృష్టికి తేవడానికి వచ్చారు. వారి క్షోభ ను తెలియ జెద్దామనుకుంటే అసాంఘిక శక్తులచే దాడి చేయించారు. ఈ క్రమంలో పోలీసులకు, మహి ళలకు గాయాలయ్యాయి. రాజకీయ ముసుగులో రౌడీయిజం చేస్తుంటే ఎవరూ చూస్తూ ఊరుకోరు. ఇక జగన్ ఆటలు సాగవు.. తెనాలిలో రౌడీషీటర్ల ఇళ్లకు వెళ్లి పరామర్శించారు..గంజాయి బ్యాచ్‌ను కూడా పరామర్శిం చారు. రెచ్చగొట్టే ధోరణి మానుకోవాలని హితవుపలికారు. వైసీపీ ప్రభుత్వం ఉన్నప్పుడు కూడా ఇలాగే ప్రవర్తించారు. జగన్ పనికిరాడనే ఉద్దేశంతోనే పక్కన కూర్చోబెట్టారు.జగన్ సమాజానికి చీడపురుగు.. ఆయన వల్ల ప్రజలకు చేటుజరుగుతోంది. రాజకీయా నికి పనికిరాడు.. ఒక్క ఛాన్స్ అనడంతో అవకాశం ఇచ్చారు. ఇక రెండో ఛాన్స్‌లో ప్రతిపక్షానికి కూడా పనికిరాకుండా పోయాడు. ఆయన దుశ్చర్యలు ప్రజలు గమనించే 11 సీట్ల కు పరిమితం చేశారు. శాంతి యుతంగా నిరసన తెలుపుతున్న మహిళలపై రౌడీలతో దాడి చేయిస్తారా? తప్పుచేసిన వారిపై చర్యలు తీసు కోవడానికి ఈప్రభుత్వం సిద్ధంగా ఉంది. 24 మందిని అరెస్టు చేస్తే వారిలో 9 మందిపై గతంలోనే కేసులు ఉన్నాయి.మేరా శంకర్‌రెడ్డి, సి.వీరాంజనేయులు, షేక్ ఇంతి యాజ్, మేకల కృష్ణారెడ్డి, మన్నెం శ్రీధర్‌బాబు ఇంకా ఇతరు లపై అనేక కేసులు ఉన్నాయి. పొదిలిలో ఓటర్ లిస్టు కన్నా ధర్నాలో పాల్గొన్న వైసీపీ నేతలపై కేసుల జాబితా ఎక్కువగా ఉంది.. రాష్ట్రంలో నడుస్తు న్నది రాజారెడ్డి రాజ్యాంగం కాదు, అంబేద్కర్ రాజ్యాంగం.

ఇది రైతు ప్రభుత్వం. రైతులకు ఎలాంటి సమస్యలు ఉన్నా ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుంది. సమస్యల పరిష్కా రానికి అన్నివిధాలా చర్యలు తీసుకుంటుంది. రెచ్చగొట్టే విధానా లు మానుకోవాలని హితవుపలికారు. సాక్షి ఛానల్‌లో మహిళలను ఏ విధంగా అవమానించారో ప్రజలందరూ చూశారు..అయినా క్షమాపణ చెప్పలేదు..బుద్ధి తెచ్చుకుని క్షమాపణ చెప్పకుంటే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హితవుపలికారు. జగన్‌కు గంజా యి బ్యాచ్ సమస్యలు తప్ప రైతుల గురించి తెలియదన్నారు. జగన్ పెంచుతున్న గంజాయి మొక్కలన్నింటిని కూకటి వేళ్లతో పెకలిం చేస్తున్నాం. ఐదేళ్ల పాటు గంజాయితో యువత జీవితాలతో ఆయ న ఆడుకున్నారు. దాని నుంచి వారిని బయట పడేశామని తెలిపారు.

---

వైసీపీ హయాంలో

# మరో భారీ మోసం

- గంగమ్మ గుడి భజంత్రీలకు టోకరా
- పదోన్నతుల పేరుతో దండుకున్న నేతలు
- వెలుగులోకి సంచలన విషయాలు

తిరుపతి(చైతన్యరథం): వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన మోసాలు వెలుగులోకి వస్తున్నాయి. బాధితులు వరుసగా బయటకు వచ్చి తమకు జరిగిన అన్యాయంపై కూటమి ప్రభుత్వానికి ఫిర్యాదులు చేస్తున్నారు. పదోన్నతుల పేరుతో గంగమ్మ గుడి భజంత్రీలకు వైసీపీ నేతలు టోకరా పెట్టారు. ఐదుమంది భజంత్రీ లకు గ్రేడ్- 2 నుంచి గ్రేడ్ -1 కళాకారు లుగా పదోన్నతి పేరుతో నకిలీ ఉత్తర్వులు జారీ చేశారు. వారిలో ఒకరికి నిబంధనలకు విరుద్ధంగా రికార్డ్ అసిస్టెంట్‌గా పదోన్నతి ఇవ్వడంపై అనుమానం రావడంతో కూటమి ప్రభుత్వం విచారణ చేపట్టింది. పదోన్నతుల కోసం భజంత్రీల నుంచి పెద్ద మొత్తంలో వైసీపీ నేతలు నగదు వసూలు చేసినట్టు గుర్తించింది. నకిలీ ఉత్తర్వు లతో పదోన్నతి పొందారని భజంత్రీల పై తిరుపతి ఈస్ట్ పోలీసులకు దేవాదాయ శాఖ అధికారులు ఫిర్యాదు చేశారు. అధికారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. దేవదాయ శాఖ వద్ద ఎలాంటి ఫైల్ లేక పోవడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. పరారీలో ఉన్న గంగమ్మ గుడి కంప్యూటర్ ఆపరేటర్ నవీన్ కోసం పోలీసులు గాలిస్తు న్నారు. నకిలీ ఉత్తర్వులతో పదోన్నతి పొందిన ఐదుమంది భజంత్రీలపై కేసు నమోదు కావడంతో వారిని దేవాదాయ శాఖ సస్పెన్షన్ వేటు వేసింది.

# జగన్, భారతీరెడ్డి క్షమాపణలు చెప్పాల్సిందే

- అమరావతిలో మళ్లీ ఆందోళనలు
- బాధ్యులపై చర్యలకు డిమాండ్
- పాల్గొన్న మహిళలు, రైతులు

అమరావతి(చైతన్యరథం): రాజధాని అమరావతి మహిళలపై తీవ్ర వ్యాఖ్యలు చేసిన జర్నలిస్ట్ కృష్ణంరాజు, సజ్జల రామకృ ష్ణారెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆ ప్రాంత రైతులు, మహిళలు డిమాండ్ చేశారు. ఆ క్రమంలో వారు శని వారం మరోసారి ఆందోళన బాట పట్టారు. తుళ్లూరులో జగన్, వైఎస్ భారతీలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వారు వెం టనే క్షమాపణలు చెప్పాలని వారు డిమాండ్ చేశారు. సాక్షి ఛానల్‌ను వెంటనే మూసివేయాలంటూ ప్లకార్డులు ప్రద ర్శించా రు. మరోవైపు మందడంలో రైతులు, మహిళలు రహదారిపై బైఠాయించగా భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది.

ట్రాఫిక్‌ను క్లియ ర్ చేసేందుకు పోలీసులు రంగంలోకి దిగారు. అనుచిత వ్యాఖ్య లు చేసిన కృష్ణంరాజు, సజ్జల రామకృష్ణారెడ్డి క్షమాపణలు చెప్పే వరకూ ఈ ఆందోళనలు కొనసాగుతాయని వారు స్పష్టం చేశారు. ప్రభుత్వం విషయాన్ని తీవ్రంగా తీసుకుని బాధ్యులను వెంట నే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఒక కేసులో బెయిల్‌పై ఉన్న సజ్జల రామకృష్ణారెడ్డి ఇలాంటి వ్యాఖ్యలు ఎలా చేస్తారని వారు ప్రశ్నించారు. న్యాయస్థానం ఆయన బెయిల్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ తరహా వ్యాఖ్యలు చేసిన వారిపై కఠినంగా వ్యవహరించాలని ప్రభుత్వానికి సూచించారు. లేకుంటే మరింత రెచ్చిపోతారని.. శాంతి భద్రతల సమస్యలను సృష్టిస్తారని పేర్కొన్నారు.



# నేరస్థులకు కొమ్ముకాయడం జగన్‌కే చెల్లు

- ప్రజాస్వామ్యంపై ఆయనకు నమ్మకంలేదు
- మహిళలను అవమానిస్తే సమర్థిస్తారా?
- కొమ్మినేనికి బెయిల్ వస్తే సంబరాలా?
- లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు



అమరావతి(చైతన్యరథం): ఈవీఎంలు ధ్వంసం చేసే వారిని, కోర్టు ఫైళ్లు తగులబెట్టే వారిని, హత్యలు చేసి డోర్ డెలివరీ చేసే వారిని జగన్ హీరోలుగా చూపడం సిగ్గుచేటని లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు ధ్వజమెత్తారు. నేడు కొమ్మినేనిని కూడా హీరో చేయాలని చూస్తున్నారు.. ప్రజాస్వామ్యాన్ని కూనీ చేసే వ్యక్తి జగ న్‌రెడ్డి అని మండిపడ్డారు. కోర్టు ఫైళ్లను తగులబెట్టిన కాకాణి, నందిగం సురేష్, పిన్నెల్లి రామకృష్ణారెడ్డిలు చేసిన తప్పుకు శిక్ష అనుభవిస్తూ జైళ్లకు వెళ్లారు.. ఇక జగన్ కూడా తిరిగి జైలుకు పోవడం ఖాయమని స్పష్టం చేశారు. జగన్ నేర ప్రవృత్తిని గమ నించే జనం 11 సీట్లకే పరిమితం చేశారు. ఆయనకు, ఆ పార్టీ నాయకులకు మహిళలపై ఏ మాత్రం గౌరవం లేదు.. ఉందను కుంటే వెంటనే మహిళలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశా రు. కొమ్మినేనికి షరతులతో కూడిన బెయిల్ ఇచ్చిన విషయాన్ని గమనించకుండా నిర్దోషిగా విడుదలైనట్లుగా పండుగ చేసుకుంటు న్నారు..జగన్ వింత పోకడలు మానుకోవాలని హితవుపలికారు. కృష్ణంరాజు అమరావతి మహిళా రైతులను అవమానించి రాష్ట్ర పరువు తీశారు..కొమ్మినేనికి బెయిల్ రావడంతో వైసీపీ కార్యకర్తలు ప్రెస్ మీట్‌లు పెట్టి ప్రభుత్వానికి చెంపదెబ్బ అని మాట్లాడడం దౌర్భాగ్యం..దిగజారుడుతనం. కొమ్మినేని, కృష్ణంరాజుల వ్యవహార శైలిపై ప్రజలు ధర్నాలు, నిరసనలు తెలుపుతున్నా వైసీపీ నాయకు ల్లో చలనం లేదన్నారు. పొదిలిలో ఆందోళన చేస్తున్న మహిళలపై చెప్పులు, రాళ్లతో దాడి చేయించారు.. రోజా అదేమి పెద్ద తప్పు కాదని పెద్ద తప్పు..కొమ్మినేని బెయిల్‌పై వస్తే పండుగ చేసుకోవ డమేంటి? అని ప్రశ్నించారు. అన్నాబత్తిన శివకుమార్ ఒక సామా న్యుడిని కొడితే కూడా జగన్ సమర్థించాడు..ఈవీఎంలు పగుల గొట్టిన పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని ఏమీ అనలేదు.. ప్రజాస్వామ్యాన్ని విఘాతం కలిగించిన వారిని జగన్‌రెడ్డి ప్రోత్సహించడం ఆయన సైకో తనానికి నిదర్శనమని మండిపడ్డారు. వైసీపీ ఉగ్రవాద పార్టీ. విధ్వంసం చేసినందుకు జగన్ క్షమాపణ చెప్పకుండా నేరస్థులతో ఇంకా నేరాలు చేయిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం విద్యార్థులకు, నిరుద్యోగులకు, మహిళలకు, తల్లులకు అందరికీ మేలు చేస్తూ మంచి ప్రభుత్వమని పేరు తెచ్చుకుంది. అబద్ధపు సాక్షిని ఆయుధంగా వాడుకుంటూ జగన్‌రెడ్డి తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. ఆ ఆయుధమే ఒకరోజు జగన్‌కు ఉరి తాడుగా మారక తప్పదని హెచ్చరించారు.

### తల్లికివందనంతో

# చంద్రబాబు రికార్డ్

- వైసీపీ మూకలకు వెలక్కాయ పడ్డట్లయింది
- టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి నాదెండ్ల బ్రహ్మం

మంగళగిరి(చైతన్యరథం): జగన్, అతని కాలకేయ ముఠాకు రాష్ట్రం అభివృద్ధి చెందడం, పేదవాడు సంతోషంగా ఉండటం నచ్చదు.. అందుకే తల్లికి వందనం పథకంపై దుష్ప్రచారం చేస్తు న్నారని టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి నాదెండ్ల బ్రహ్మం మం డిపడ్డారు. సూపర్ సిక్స్‌లో కీలకమైన తల్లికి వందనం పథకం అమలయ్యే సరికి పేటీఎం గొర్రెలకు, వైసీపీ నాయకులకు గొం తులో పచ్చి వెలక్కాయ పడింది. దానితో ఏమి మాట్లాడాలో తెలీక అవాకులు, చవాకులు పేలుతున్నారు. 2019 నుంచి 2024 వరకూ ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన ఆర్థిక విధ్వంసంతో 2024 ఎన్నికల ముందు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఏ స్థితికి దిగ జారిందో అందరికీ తెలిసిందే. ప్రభుత్వ ఉద్యోగులకు జీతం ఇవ్వాలి అంటే అప్పు కోసం ఎదురు చూడాల్సిన దుస్థితి జగన్ జమానాలో ఉండేది. కూటమి అధికారంలోకి వచ్చాక ఏడాది లోనే రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చక్కదిద్ది, ఒకపక్క అభివృద్ధిని పరుగులు పెట్టిస్తూ, సూపర్ సిక్స్ అమలు చేస్తోంది. ఉత్తి బటన్లు నొక్కి డబ్బా కొట్టుకోవడం జగన్ నైజం. ఎన్నికల ముందు విద్యా ర్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బులు నొక్కేసి తనవారికి కాం ట్రాక్టు బిల్లులు రిలీజు చేసిన ఘనత జగన్‌ది. జగన్ ఎగ్గొట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ తాను ఇవ్వటమే కాకుండా ఇచ్చిన మాట ప్రకారం ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం జమ చేసిన ఘనత చంద్రబాబు, నారా లోకేష్‌దే. ఇక పాఠశాలలు తెరిచిన రోజే పుస్తకాలు, స్కూల్ బ్యాగులు, బెల్టులు విద్యార్థులకు అందించిన ఘనత దక్కిందని తెలిపారు

### వైసీపీ రాళ్ల దాడి ఘటనలో

# మరో 15 మంది అరెస్ట్

ఒంగోలు(చైతన్యరథం): ప్రకాశం జిల్లా పొదిలిలో ఈనెల 11న మాజీ సీఎం జగన్ పర్యటనలో మహిళలు, పోలీసులపై రాళ్ల దాడి జరిగింది. రోడ్డు పక్కన నిరసన తెలిపిన మహిళలపై రెచ్చిపోయిన వైకాపా కార్యకర్తలు రాళ్లు, చెప్పులతో దాడి చేశారు. ఈ కేసులో నిన్న 9 మంది ని అరెస్టు చేయగా.. ఇవాళ మరో 15 మందిని అరె స్టు చేసినట్టు పోలీసులు తెలిపారు. మరి కొందరు పరారీలో ఉన్నట్టు చెప్పారు. జగన్ కార్యక్రమానికి పోలీసుల అనుమతి పొం దడంతో పాటు కార్యక్రమాన్ని నిర్వహించిన దర్శి ఎమ్మెల్యే బూచేప ల్లి శివప్రసాద్‌రెడ్డికి పోలీసులు నోటీసులు జారీ చేశారు. పోలీసుల అను మతి ప్రకారం కార్యక్రమం నిర్వహించ లేదని, బారికేడ్లు తొలగించుకుని వైసీపీ మూకలు చొచ్చుకెళ్లడం, ర్యాలీలో క్రమ శిక్షణ పాటించకపోవడం తదితర కారణాలతో స్టేషన్‌కు వచ్చి సమాధానం చెప్పాలని నోటీసులు జారీ చేశారు. కానీ, ఆయన సమాధానమివ్వలేదు. బూచేపల్లి అందుబాటులో లేకపోవడంతో పరారయ్యారంటూ ప్రచారం సాగింది. దాంతో ఆయన తాను ఎక్కడికీ పారిపోలే దని.. తన పిల్లలను చూసేందు కు హైదరా బాద్ వెళ్లానని, పోలీసుల వద్దకు వచ్చి వివరణ ఇస్తానని పేర్కొన్నారు. కాగా నిందుతుల కోసం స్టేషన్‌కు వచ్చిన వైసీపీ నేత చెవిరెడ్డి భాస్కరరెడ్డిని సీఐ అడ్డుకోవడంతో జులుం ప్రదర్శించారు.



# రక్తదానంతో ప్రాణదానం చేయండి



**వైద్యఆరోగ్య మంత్రి సత్యకుమార్ రక్తదాతల దినోత్సవాన ట్వీట్**

అమరావతి(చైతన్యరథం): ప్రపంచ రక్తదాతల దినోత్సవం సం దర్భంగా వైద్యఆరోగ్య మంత్రి సత్యకుమార్ రక్తదాతలకు అభినం దనలు తెలిపారు. సామాజిక హితం కోసం రక్తదానానికి యువత ముందుకురావాలని పిలుపునిచ్చారు మీరిచ్చే రక్తం మరొకరి ప్రాణాలు నిలబెడుతుంది. సమాజంపై ప్రేమతో, సాటి మనుషులపై దయతో రక్తదానం చేస్తున్నవారికి అభినందనలు. వ్యక్తుల ప్రాణాలు, కుటుంబాల జీవితాలు నిలబెడుతున్న రక్తదాతలకు హృదయపూర్వక వందనాలు అంటూ ఎక్స్ వేదికగా సందేశమిచ్చారు.

# భూ కబ్జా చేశారు.. న్యాయం చేయండి

- స్టేషన్‌కు వెళితే పట్టించుకోలేదు
- మూడేళ్లుగా ఇబ్బంది పెడుతున్నారు
- ప్రజావినతుల్లో బాధితురాలి ఆవేదన

మంగళగిరి(చైతన్యరథం): వేల్పూరు గ్రామంలో ఉన్న తమ భూమిని కుంభ నాగేశ్వరరావు, నారయ్య అనే వ్యక్తులు ఆక్రమిం చుకుని మూడేళ్లుగా ఇబ్బంది పెడుతున్నారని పల్నాడు జిల్లా అచ్చంపేట మండలం గ్రంథసిరి గ్రామానికి చెందిన పరుచూరి అనురాధ ఆవేదన వ్యక్తం చేసింది. టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం ప్రజావినతుల్లో ఈ మేరకు వినతిపత్రం అందజేసి న్యాయం చేయాలని కోరింది. భూఆక్రమణపై కేసు పెట్టేందుకు స్టేషన్‌కు వెళితే పోలీసులు పట్టించుకోవడం లేదని.. ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని విన్నవించింది. మాజీ ఎంపీ కంభం పాటి రామ్మోహన్‌రావు, లీడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు అర్జీ లు స్వీకరించారు.





– తమ స్థలంలో అమ్మవారి ఆలయం నిర్మించుకుంటుంటే వైసీపీ కౌన్సిలర్ దారికి ఇబ్బంది పెడుతున్నాడని చిత్తూరు జిల్లా కుప్పం మండలం పెద్దన్న కొట్టాలకు చెందిన ఆర్.హంస ఫిర్యాదు చేసింది. తమ సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేసింది.

– తన భర్తకు సంక్రమించిన ఆస్తిలో తాము ఇంటిని నిర్మించు కుంటుండగా తన భర్త అన్న, అతని కుమారుడు ఇంటి ముందు ఉన్న పంచాయతీ రోడ్డును ఆక్రమించుకుని తమను ఇబ్బంది పెడుతున్నారని ప్రకాశం జిల్లా పామూరు మండలం కంభాలదిన్నె గ్రామానికి చెందిన ఆర్ జయమ్మ వివరించింది. వారిపై చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని వినతిపత్రం ఇచ్చారు.

– అండర్ డ్రైన్‌ల కోసం వీధి మధ్యలో కాలువ తవ్వి పూడ్చకుండా వదిలేయడంతో ఇబ్బంది పడుతున్నామని ఏలూరు జిల్లా ఏలూరు కు చెందిన అలమంద రామ్‌కుమార్ తెలిపారు. అంతేకాకుండా తాగునీరు కూడా రావడం లేదని వివరించారు.

– తన భర్త కొనుగోలు చేసిన భూమి ఆయన మరణాంతరం తన పేరుపైకి వచ్చిందని.. కానీ ఇటీవల అడంగల్ ఈసీలో తన పేరు చూపించడలేదని గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం తుళ్లూరుకు చెందిన బిళ్లా మరియమ్మ సమస్యను వివరించింది. తమ భూమిని సర్వే చేసి ఆన్‌లైన్‌లో తన పేరు నమోదు చేయాలని విజ్ఞప్తి చేశారు.

– గతంలో ఆర్మీ కోటా కింద తమకు ఇచ్చిన భూమిని గత ప్రభుత్వంలో చేపట్టిన రీ సర్వేలో తగ్గించి ఆన్‌లైన్ చేశారని కడప జిల్లా దువ్వూరు మండలం చింతకుంట గ్రామానికి చెందిన కె.అ బ్దుల్‌ఖార్‌వలి తెలిపారు. అధికారులు మొత్తం భూమిని ఆన్‌లైన్ చేసేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.





## మెగా డీఎస్సీ పరీక్షా తేదీల్లో మార్పులు

- 20,21 పరీక్షలు.. జూన్ 1,2కి వాయిదా
- ప్రధాని పర్యటన నేపథ్యంలో సవరణ

అమరావతి(చైతన్యరథం): ఏపీ డీఎస్సీ 2025 నియామక పరీక్ష లు వాయిదా పడ్డాయి. యోగా దినోత్సవ కార్యక్రమం నేపథ్యంలో ఈ నెల 20, 21 తేదీల్లో జరిగే ఈ నియామక పరీక్షలు వాయిదా వేసినట్టు డీఎస్సీ కన్వీనర్ ఎంవీ కృష్ణారెడ్డి తెలిపారు. ఈ పరీక్షలు వచ్చే నెల 1, 2 తేదీలలో నిర్వహిస్తారు. పరీక్షా కేంద్రాలు, పరీక్షా తేదీలు, మార్చిన హాల్ టికెట్లను AP MEGA DSC-2025, https://apdsc.apcfas.in websitesలో డౌన్లోడ్ చేసుకోవచ్చు. ఏపీ ప్రభుత్వం ప్రపంచ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు భారీ ఎత్తున ఏర్పాట్లు చేస్తున్న విషయం తెలిసిందే. జూన్ 21న విశాఖలో జరిగే యోగా కార్యక్రమానికి ప్రధాని మోదీ రానున్నారు.

ఈ పర్యటన షెడ్యూల్ శనివారం ఖరారు అయింది. సాగర తీరంలో సుమారు 5 లక్షల మందితో యోగాసనాలు వేయించేందు కు చర్యలు తీసుకుంటున్నారు. ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించా లని తలపెట్టడంతో అధికారులందరూ ఆ కార్యక్రమంలో నిమగ్నమై ఉంటారు. ట్రాన్స్‌పోర్ట్ కూడా తక్కువగా అందుబాటులో ఉంటుంది. అలాంటి సందర్భంలో ఇబ్బందులు తలెత్తే ప్రమాదముందని వాయిదా వేసినట్టు తెలుస్తోంది.

## చంద్రబాబు సీఎం కావాలని మొక్కు... మోకాళ్లపై తిరుమలకు టీడీపీ నేత

తిరుపతి (చైతన్యరథం): టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ఎన్నికల్లో గెలిచి రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయితే మోకాళ్లపై తిరుమలకు (మెట్ల మార్గంలో) వస్తానని నంద్యాల జిల్లాకు చెందిన టీడీపీ నేత కోరుకున్నారు. చంద్రబాబు సీఎం అయి, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కాలం పూర్తయినందున తన మొక్కును చెల్లించుకోవాలని ఆయన నిశ్చయించుకున్నారు. ఈ నేపథ్యంలో శనివారం తిరుమలకు చేరుకున్న నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ మండలంలోని ఓబులంపల్లి గ్రామానికి చెందిన టీడీపీ నేత గౌరు వెంకటరామిరెడ్డి మోకాళ్లపై మెట్ల మార్గంలో తిరుమలకు బయలుదేరారు. ఈ సందర్భంగా ఓబులంపల్లి, ఆళ్లగడ్డ టీడీపీ నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.



## బాక్సింగ్ క్రీడాకారుడికి శాప్ చైర్మన్ అభినందన




తిరుపతి(చైతన్యరథం): తిరుపతికి చెందిన బాక్సింగ్ క్రీడాకారుడు వై.ముఖేష్ సాయి శనివారం శాప్ చైర్మన్ రవినాయుడును ఆయ న కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భం గా ముఖేష్ సాయి మాట్లాడుతూ ఇటీవల జరిగిన 7వ యూత్ మెన్ అండ్ ఉమెన్ స్టేట్ ఛాంపియన్‌షిప్‌లో బ్రాంజ్ మెడల్, రికార్డ్ ఓపెన్ టాలెంట్ హంట్ బాక్సింగ్ ప్రోగ్రామ్ జూనియర్స్ విభాగం లో ఏపీ తరపున తలపడి బ్రాంజ్ మెడల్ సాధించినట్లు వివరిం చారు. ఈ సందర్భంగా క్రీడాకారుడిని రవినాయుడు అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించాలని ప్రోత్సహించారు.

# మామిడి రైతులను ప్రభుత్వ పరంగా అన్ని విధాలా ఆదుకుంటాం

- రైతుదగ్గర చివరి మామిడికాయ వరకు కొనే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది
- రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



తిరుపతి (చైతన్యరథం): మామిడి రైతులను ప్రభుత్వపరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని అలాగే మామిడి వినయోగం ఇంకా పెరగాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. తిరుపతి జిల్లాలోని దామల చెరువులో మామిడి రైతులు, మామిడి ప్యాక్టరి యజమానులు, ప్రాసెసింగ్ యూనిట్‌లతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించి వారికి మామిడి కాయలు సీజన్ పూర్తి అయ్యో వరకు మామిడి కాయలను పూర్తిగా కోనేవిధంగా ప్రభుత్వం తరపున చర్యలు తీసుకొని అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో దామలచెరువు మామిడి కాయల మార్కెట్ యార్డ్ అతిపెద్దదని అన్నారు. మామిడి రైతులకు ఇంకా ఏం సమస్యలు ఉన్నాయా మరియు ప్రభుత్వం నుండి ఏదైనా సహాయ సహకారాలు అందించాల అనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వ్యవసాయశాఖ మంత్రిగా ఒకపక్క సంతోషంగా వున్నా మరోపక్క విచారంగా ఉందని తెలిపారు. ఎందుకంటే ఈ సంవత్సరం పంటలు దిగుబడి ఎక్కువగా ఉన్నందువల్ల రైతుకు గిట్టుబాటు ధర లేదని బాధగా ఉందని తెలిపారు. రైతులకు, సంస్థలకు సమస్య వచ్చినప్పుడే ప్రభుత్వం దానిపై సమగ్ర దృష్టి సారించి వారికి న్యాయం చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రైతులు గత ప్రభుత్వానికి, ఈ ప్రభుత్వానికి మధ్య వ్యత్యాసాన్ని గుర్తించాలన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రంలో ప్రధాన పంటలపై దృష్టి సారించామని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఒక పంటపై ధర తగ్గితే ఇంత క్లుప్తంగా పరిశిలించడం, వాటిపై అనేక మార్లు సమవేశం ఏర్పాటు చేయడంగాని దానిపై ఒక యాప్‌ను పెట్టుకొని ఎప్పటికప్పుడు వాటిపై ఇలా సమీక్షించడం నేను ఏ ముఖ్యమంత్రిని చూడలేదన్నారు. ముఖ్య మంత్రి ఇలా చేయడం మన రాష్ట్రానికి చాలా గర్వకారణమని తెలిపారు. రాష్ట్రంలో పొగాకు సమస్య వచ్చినప్పుడు కొన్ని జిల్లాలలో ఇంటర్ క్రాఫ్ గా కోకో పంటలు పండిస్తున్నారు. ఈ జిల్లాలో ఇప్పుడు మామిడి సమస్య వచ్చింది కానీ ఏ సమస్యను విడిచి పెట్టేదిలేదన్నారు. ఒకప్పుడు మామిడి ధర 25 రూపాయల నుండి 35 రూపాయల వరకు కూడా ధర పలికింది కానీ ఇప్పుడు పరస్థితి పూర్తిగా మారిపోయింది 4 రూపాయలకు కూడా మామిడి కాయలను కొనే పరస్థితి లేదని, అందుకనే రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకోని ప్రదానమైనటువంటి నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం చేసిన ఆర్టిక విదానాల వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నమన్నారు. ఎన్ని ఆటంకాలు వచ్చిన ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలను నెరవేస్తూ ముందుకు వెళ్ళతున్నామన్నారు. మామిడి 5.5 లక్షల హెక్టార్లలో తోతాపురి మామిడి వుందని, ఈ మామిడి కేవలం పల్ప్ మాత్రమే ఉపయోగాపడుతుందన్నారు. మామిడి రైతుల గురించి పూతలపట్టు, చిత్తూరు, చంద్రగిరి ఎమ్మెల్యే ఎప్పుడు చూసినా నాతో మామిడి రైతుల సమస్యల గురించి మాట్లాడేవారు. వారు తెలిపిన విషయాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకోని వెళ్ళగా వారు తక్షణమే మామిడి రైతులను వారి కష్టాలను తెలుసుకొని కిలో మామిడికి ప్రభుత్వం పరంగా అదనంగా 4 రూపాయలను ఇస్తామని ప్రకటించారని తెలిపారు. ఎట్టి పరిస్థితిలోను 12 రూపాయల కంటే తక్కువగా కొనడానికి వీలులేదని స్పష్టంగా తెలిపారు. కావాలంటే ఇంకా ఒకటి రెండు రూపాయలు ఎక్కువైనా పరవలేదన్నారు. ప్రతి మామిడి ప్యాక్టరి యజమానులు, పల్ఫ్ ప్రాసెసింగ్ యూనిట్ 8రూపాయల కంటే తక్కువగా కొనకూడదని తెలిపారు. వారు 8 రూపాయలకు కొంటె ప్రభుత్వం ప్రతి ఒక్కరికి అదనంగా 4 రూపాయలు ఇస్తుందని తెలిపారు. ఇప్పటికే జూన్ 9 నుండి కొనుగోళ్ళు ప్రారంభమయ్యాయని జూన్ 12 నాటికీ చిత్తూరు, తిరుపతి మరియు అన్నమయ్య జిల్లాలలో 15,976 మెట్రిక్ టన్నుల మామిడి కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం ఉద్యాన శాఖ రైతుల సంక్షేమం కోసం ఉద్యాన సమగ్రాబివృద్ధి పథకం కింద 218 కోట్ల నిధులను ప్రభుత్వం మంజూరు చేసిందని ఇందులో చిత్తూరు జిల్లాకు 21.60కోట్లు కేటాయించబడ్డాయని తెలిపారు. రైతుల దీర్ఘకాలిక శ్రేయస్సు కొరకు ప్రభుత్వ కృషి చేస్తుందని ఈ నిధులను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆధునిక సాగు పద్ధతులు, అంతర పంటల యజమాన్య పద్ధతులు అవలంబించాలని మామిడి రైతులకు సూచించారు. నేను మీకు స్పష్టమైన హామీ ఇస్తున్నా రైతు దగ్గర చివరి మామిడి కాయ ను కూడా వదలకుండా కొనుగోలు చేస్తామని తెలిపారు. జిల్లాలో 3 మామిడి కంపెని వాళ్ళు రైతులను మోసం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కర్ణాటక నందు మామిడికి 3 రూపాయలు ఇస్తున్నారని అందువల్ల వాళ్ళు కూడా మన రాష్ట్రంలో మామిడి కాయలను అమ్మడానికి వస్తున్నారని అన్నారు. వాళ్ళను మన రాష్ట్రంలోకి రాకుండా చూడాలని తెలిపారు. మామిడి కంపెని వారు ఎక్కడైతే తక్కువ ధరకు మామిడి కాయలు దొరుకుతాయో అక్కడకు వెళ్లి కొనుగోలు చేస్తారు, అలా జరగకుండా ఉండాలనేది మన ప్రభుత్వ ఉద్దేశం అన్నారు.

# తల్లికి వందనం పేదలకు ఎంతో మేలు చేస్తుంది

- గొండు శంకర్ ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబుకు ప్రత్యేక అభినందనలు



శ్రీకాకుళం (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలలో సూపర్ సిక్స్‌లో భాగంగా తల్లికి వందనం హామీలను పూర్తిస్థాయిలో నెరవేర్చి చదువుకున్న అందరి పిల్లలకి ఈ పథకం అందించగలిగామని శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ తెలిపారు. ఏడు రోడ్ల కూడలి వద్ద ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... పేద బడుగు బలహీన వర్గాల కుటుంబాల్లో ఈ తల్లికి వందనం పథకం ఎంతో మేలు చేస్తుందని ఎన్నికల హామీల్లో భాగంగా ఆ కుటుంబంలో ఎంత మంది పిల్లలు చదువుకుంటే వాళ్లందరికీ తల్లికి వందనం పథకం గుర్తింపు చేస్తామని మా నాయకుడు నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీని పూర్తిస్థాయిలో అమలు చేశారని అన్నారు. ఈ పథకం ద్వారా ఎన్నో కుటుంబాలు ఆర్థిక స్వావలంబన పొందాలని పిల్లల్ని చదివించుకునేందుకు ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందని తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని శంకర్ తెలిపారు. అటువంటి మహానాయకుడు వద్ద శాసన సభ్యునిగా పనిచేయడం గర్వకారణంగా ఉందని ఇచ్చిన హామీలు సూపర్ సిక్స్ పూర్తిస్థాయిలో అమలు చేయగలిగామని ఇది రాష్ట్ర చరిత్రలోనే ఓ గొప్ప విషయమని తెలిపారు. తల్లికి వందనం పథకం ద్వారా తల్లిదండ్రులకు ఎంతో మేలు కలుగుతుందని ఈ పథకం పూర్తిస్థాయిలో అమలు జరుగుతుందని అన్నారు. ఎన్నో లక్షల కుటుంబాలు ఈ పథకం ద్వారా మేలు జరుగుతుందని రాష్ట్ర ప్రజలు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.

# ఈనెల 21న ప్రపంచ యోగా దినోత్సవ వేడుకలు

ఈనెల 21న విశాఖలో ప్రపంచ యోగా దినోత్సవ నిర్వహణ ఏర్పాట్లు విస్తృతంగా జరుగుతున్నాయి. ప్రధానితోపాటు 5 లక్షలు మంది యోగా చేసేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతి వెయ్యి మందికి ఒక బ్లాక్ ఏర్పాటు చేసి, ఒక యోగా శిక్షకుణ్ని అందుబాటులో ఉంచేలా ప్రణాళిక వేశారు. ఇందుకోసం ఆంధ్రా వర్సిటీ, కేంద్ర ఆయుష్ విభాగాలతోపాటు రాష్ట్ర క్రీడా సంస్థ నిపుణులు విశాఖలో శిక్షణ ఇస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 2 కోట్ల మంది యోగాలో పాల్గొనేలా ప్రభుత్వం శిక్షణా శిబిరాలు నిర్వహిస్తోంది. ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా జూన్ 21 తెల్లవారుజామున ప్రధాని మోదీ ఆర్కే బీచ్‌లోని కాళీమాత ఆలయం వద్ద యోగా చేయనున్నారు. మోదీతోపాటు కాళీమాత ఆలయం నుంచి భీమిలి వరకూ 22 కిలోమీటర్లు మేర దాదాపు 5 లక్షల మంది ఆసనాలు వేస్తారు. ప్రధానితోపాటు 15వేల మంది యోగా చేసేలా ప్రధాన వేదిక సిద్ధం చేస్తున్నారు. ఇందుకోసం యోగా శిక్షకులనూ ఎక్కడికక్కడ ఏర్పాటు చేస్తున్నారు.

# చంద్రబాబు పాలన ఆదర్శం : ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు



విజయనగరం (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుది ఆదర్శ పాలనని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. ఇచ్చిన హామి నిలబెట్టుకొని ఎంతమంది పిల్లలు చదివితే అంతమందికి తల్లికి వందనం పథకం వర్తించేలా ముఖ్యమంత్రి చర్యలు చేపట్టారన్నారు. ముఖ్య మంత్రి చంద్రబాబు చిత్ర పటానికి లబ్ధిదారులతో పాలభిషేకం చేశారు. సూపర్ సిక్స్ అమలు చేసిన ఘనత చంద్రబాబునాయుడిదే అన్నారు. అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటన బాధాకరమని, ఈ తరుణంలో వైసీపీ నేతల తీరు రాక్షసులను తలపిస్తోందని విమర్శించారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు పథకం వర్తిస్తుందన్నారు. కార్యక్రమంలో కూటమి నేతలు లంక శ్యామలరావు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలపై నోరుపారేసుకున్న వారికి తగిన బుద్ధి చెప్పాలి

- శ్రీకాకుళంలో సాక్షి మీడియాకు వ్యతిరేకంగా ఆందోళన చేపట్టిన మహిళలు




శ్రీకాకుళం (చైతన్యరథం): మహిళల పట్ల అసభ్యకరంగా మాట్లాడిన కొమ్మినేని శ్రీనివాసరావు బెయిల్ రావడం దాన్ని వైసీపీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సమర్థించడం హాస్యాస్పదంగా ఉందని శ్రీకాకుళం నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు గోండు స్వాతి శంకర్ అన్నారు. శ్రీనివాసరావు బెయిల్‌ను నిరసిస్తూ ఏడు రోడ్లు జంక్షన్ వద్ద మహిళలు పెద్ద సంఖ్యలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... మహిళలపై అసభ్యకర పదజాలం మర్యాదగా మాట్లాడటం దాని సమర్థించుకోవడం జగన్మోహన్‌రెడ్డికి ఎంతవరకు అది సమంజసం అని దాని పునరాలోచించుకుని తెలుగు మహిళలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే మహిళలు బుద్ధి చెప్పారని ఇంకా ఉన్న విలువలను పోగొట్టుకోకుండా గౌరవప్రదంగా ఉండడం నేర్చుకోవాలని, నిందితులను వెనకేసుకు రావడం హాస్యాస్పదమని, ఇప్పటికే తెలుగు మహిళల ఆగ్రహానికి గురయ్యారని, ఇప్పటికైనా తెలుసుకోవాలని తెలిపారు. ప్రవర్తనలోన మాట తీరులోన మార్పు రాకపోతే రాబోయే రోజుల్లో మరింత గుణపాఠం చెప్పవలసి ఉంటుందని ఇప్పటికైనా తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడే విధంగా ప్రయత్నం చేయాలన్నారు.

# కంకర వ్యవహారంపై దర్యాప్తు చేయండి : ఎమ్మెల్యే శిరీష

పలాస (చైతన్యరథం): మందస మండలం నల్లబొడ్లూరు కొండపై అక్రమంగా కంకరను తవ్వకొని కొండంతా వైసీపీ నాయకులు కొట్టేశారని దీనిపై లోతుగా దర్యాప్తు చేసి దోష లకు శిక్ష పడేవిధంగా చర్యలు తీసుకోవాలని మైనింగ్ శాఖ కార్యదర్శి ప్రవీణ్‌కు ఎమ్మెల్యే గౌతు శిరీష కోరారు. ఈ మేరకు సచివాలయంలో కలుసుకొని వినతి పత్రం అందించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో బరి తెగించిన నాయకులు నల్లబొడ్లూరు కొండ మొత్తం 9 ఎకరాల్లో అక్రమంగా తవ్వకాలు చేసి కంకరంతా అమ్ముకున్నారని ఆరోపించారు. దీనిపై సహ చట్టం ద్వారా మొత్తం వివరాలు సేకరించి ప్రభుత్వానికి ఫిర్యాదు చేశామని ఎమ్మెల్యే శిరీష తెలిపారు. దీనిపై స్థానికంగా ఉన్న సర్పంచ్‌కు నోటీసులు ఇవ్వడమే కాకుండా రూ.4 కోట్ల వరకూ అపరాధ రుసుం విధించారని తెలిపారు. చట్టంలో ఉన్న చిన్నచిన్న లొసుగుల ఆధారంగా తాత్కాలికంగా కోర్టు నుంచి స్టే తెచ్చారని, ఈ విషయంలో లోతుగా దర్యాప్తు నిర్వహించి కోర్టు ముందు వారు చేసిన తప్పులు వివరించాలని కోరారు. తాత్కాలికంగా ఆ దోషులు బయట ఉండగలరేమో గాని త్వరలోనే శిక్ష అనుభవించి తీరుతారనడంలో ఎటువంటి సందేహం లేదని శిరీష పేర్కొన్నారు.



# పల్లపు ప్రాంతాలు నీటమునిగకుండా శాశ్వత పరిష్కారం చూపిస్తాం

- ఏ పార్టీ వారు ఉన్నా అక్కడ అభివృద్ధి చేయడమే మా ధ్యేయం
- వైసీపీ పాలనలో చేసిన తప్పులు కూటమి చేయదు : ఆదిరెడ్డి



రాజమహేంద్రవరం (చైతన్యరథం): నగరంలోని పల్లపు ప్రాంతాలు నీట మునగకుండా శాశ్వత పరిష్కారం చూపిస్తామని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) హామీ ఇచ్చారు. స్థానిక 22వ డివిజన్ వంకాయల వారి వీధిలో జరుగుతున్న డ్రైనేజీ, మ్యాన్ హోల్స్ అభివృద్ధి పనులను స్థానిక టీడీపీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు ఈ ప్రాంతంలో డ్రైనేజీలో చెత్త చెదారం బాగా పేరుకుపోయాయన్నారు. దాని వల్ల సదరు డ్రైనేజీలో మురుగునీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడి ప్రజలు, వ్యాపారులు ఇబ్బంది పడ్డారని తెలిపారు. ఆ విషయాన్ని స్థానిక టీడీపీ నాయకుల ద్వారా తెలుసుకుని గతంలోనే పరిశీలించి ఆ డ్రైనేజిని వెడల్పు చేయాలని అధికారులకు సూచించడం జరిగిందన్నారు. నగరంలో ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని గొప్పలు చెప్పబోమని, ఆ తర్వాత సమస్య ఎదురైతే ఏం చేయాలనేది ఇంజనీరింగ్ అధికారులతో చర్చిస్తున్నట్లు ఆయన చెప్పారు. గత ఐదేళ్లవైసీపీ పాలనలో చేసిన తప్పులు కూటమి ప్రభుత్వం చేయదని అన్నారు. గతంలో వారు అభివృద్ధి పనులు చేయాలంటే ఆ ప్రాంతంలో టీడీపీ వారు అధికంగా ఉన్నారనే సాకుతో పనులు చేసేవారు కాదని, అలాగైతే నగరంలో మూడు వంతులకు పైగా టీడీపీ వారే ఉన్నారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. ఇప్పుడు తాము అక్కడ వైసీపీ వారా, టీడీపీనా కాంగ్రెస్ వారా అని చూడకుండా అభివృద్ధి పనులు చేపడుతున్నామని, ఎందుకంటే వారు నియోజకవర్గ ప్రజలని ఆయన స్పష్టం చేశారు. నగరంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయడమే ధ్యేయంగా పని చేస్తున్నామని ఆయన తెలిపారు. కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆయన వెంట ఉన్నారు.

# గోదావరి తీరంలో యోగాంధ్ర కార్యక్రమం చేపట్టిన ముప్పిడి వెంకటేశ్వరరావు



కొవ్వూరు (చైతన్యరథం): గోదావరి నది తీరంలో గోష్పాద క్షేత్రంలో యోగాంధ్ర కార్యక్రమాన్ని నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... యాంత్రిక జీవితంలో యోగ అనేది ఆరోగ్యానికి ఒక గొప్ప ఔషధం అని ప్రతి ఒక్కరూ యోగాని వారి జీవితంలో అలవాటు చేసుకోవాలని తద్వారా తమ ఆరోగ్యాలని కాపాడుకోవాలని ఆరోగ్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్, ఆర్డిఓ, మున్సిపల్ చైర్‌పర్సన్, మున్సిపల్ కమిషనర్ మరియు టూమెన్ కమిటీ సభ్యులు, కూటమి నాయకులు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# మోగా డీఎస్సీ అభ్యర్థులకు అలర్ట్ - పరీక్షల తేదిల్లో మార్పు

అమరావతి (చైతన్యరథం): ఏపీ ప్రభుత్వం జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో జూన్ 20, 21 తేదీల్లో జరగాల్సిన డీఎస్సీ పరీక్షల తేదీలను మార్పు చేస్తున్నట్లు మెగా డీఎస్సీ కన్వీనర్ ఎం.వి.కృష్ణారెడ్డి తెలిపారు. యోగా డే సందర్భంగా పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులను దృష్టిలో ఉంచుకుని వారి రాకపోకలకు అంతరాయం కలగకూడదనే ఉద్దేశంతో వీటిని మార్చినట్లు పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాలు, పరీక్ష తేదీలు మార్చిన హాల్ టికెట్లను https://apdsc.apcfss.inలో జూన్ 25 నుంచి అందుబాటులో ఉంచనున్నట్లు ఎం.వి.కృష్ణారెడ్డి వివరించారు. అభ్యర్థులు ఈ విషయాన్ని గమనించి మార్చిన హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోని వాటి ప్రకారం పరీక్షలకు హాజరు కావాలని సూచించారు.

# సెంటు భూమి ఉన్నా 'అన్నదాత సుఖీభవ' అందిస్తాం



ఆముదాలవలస (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అన్నదాత సుఖీభవ పథకాన్ని సెంటు భూమి ఉన్న ప్రతి రైతుకు అందిస్తామని రాష్ట్ర పీయూసీ చైర్మన్ ఎమ్మెల్యే కూన రవికుమార్ తెలిపారు. శుక్రవారం రొట్టవలస గ్రామ సచివాలయ పరిధిలో రైతులకు రాయితీపై విత్తనాలు పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వం తప్పుడు గ ణాంకాలతో సంక్షేమ పథకాలు అందించేదని, దానికి భిన్నంగా నేటికీ కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి చంద్రబాబు రెట్టింపు సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తున్నారన్నారు. సంక్షేమం, అభివృద్ధి అసంపూర్తి ప్రాజెక్టులు పూర్తి చేయడంపై చంద్రబాబుతో పాటు డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, విద్యాశాఖామంత్రి నారా లోకేష్ దృష్టిసారించారన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎల్.మధుసూదనరావు, ఎంపీడీవో పావని, వ్యవసాయాధి కారి బి.పద్మనాభం, డీసీసీబీ చైర్మన్ శివ్వాల సూర్యనారాయణ, టీడీపీ నాయకులు తాడేల వెంకటరమణ, తాడేల రాజారావు, కిల్లి సిద్దార్థ, తర్లాడ సురేంద్ర, నందివాడ గోవిందరావు, అంబళ్ల రాంబాబు, నూక ప్రభాకర్ పాల్గొన్నారు. ఇదిలావుంటే డీసీసీబీ చైర్మన్‌గా ఇటీవల బాధ్యత చేపట్టిన శివ్వాల సూర్యనారాయణను రొట్టవలస గ్రామా నికి చెందిన టీడీపీ నాయకులు తాడేల వెంకటరమణ, తాడేల రాజారావు, తాడేల గోవిందరావు, బెవర రాజారావు, గ్రామస్తులు గజమాలతో సత్కరించారు.

రాష్ట్ర ప్రభుత్వం చేస్తు న్న అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఓర్వలేకుంటున్న వైసీపీ నేతలకు ప్రజల నుంచి ఛీత్కారాలు తప్పవని, తద్వారా ఆ పార్టీ రాష్ట్రంలో కనుమరుగు అవ్వడం ఖాయమని పీయూసీ చైర్మన్, ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయం వద్ద ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రాన్ని పూర్తిస్థాయి పీకల్లోతు అప్పుల్లో ముంచి ప్రజలకు అరకొర సంక్షేమ పథకాలు అందించి వైసీపీ అవినీతి నేరస్తులు ప్రజాధనాన్ని దోపిడీ చేశారని విమర్శించారు. ఎంతో ముందుచూపుతో పరిపాలన చేస్తున్న విజన్ ఉన్న నేత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని, ఆ స్థాయిని మరిచి వైసీపీ సైకోలు విమర్శించడం సిగ్గుచేటన్నారు. ఇటీవల మాజీ మంత్రి బొత్స కూటమి ప్రభుత్వం అందిస్తున్న తల్లికివందన నం పథకంపై అసత్య ఆరోపణలు చేయడం బాధాకరం అన్నారు. విమాన ప్రమాద ఘటన దురదృష్టకరమని, ఈ ప్రమాదంలో మర ణించినవారి ఆత్మకు శాంతి చేకూర్చాలన్నారు. మృతుల కుటుంబా లను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు మొదలవలస రమేష్, అన్నెపు భాస్కరరావు పాల్గొన్నారు.

# తల్లికి వందనం పథకంపై మాట్లాడే అర్హత జగన్‌కు లేదు

- మండిపడ్డ గోపాలపురం నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు

గోపాలపురం (చైతన్యరథం): తల్లికి వందనం పథకం అమలు చేయడం ద్వారా రాష్ట్రంలోని విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు అన్నారు. తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లి మండలం చిన్నాయగూడెం గ్రామంలో తల్లికి వందనం పథకంపై నియోజకవర్గస్థాయిలో కార్యకర్తలు నాయకులు విద్యార్థుల తల్లిదండ్రులతో ఎమ్మెల్యే వెంకటరాజు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నారా లోకేష్ విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకుని వచ్చారని అన్నారు. పేద ప్రజలకు కూడా కార్పొరేట్ స్థాయిలో విద్య అందుబాటులోకి తీసుకురావడం కోసం అనేక చర్యలు చేపడుతున్నారని అన్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకం కింద విద్యార్థులకు సన్నబియ్యంతో ఆహారం అందించడం జరుగుతుందని అన్నారు. పాఠశాల తెరిచిన రోజునే విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, దుస్తులు అందించడం జరిగిందన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రజలను నమ్మించి మోసం చేశారని, ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి ఇస్తామని అధికారంలోకి వచ్చిన తర్వాత కుటుంబంలో ఒక విద్యార్థికి మాత్రమే ఇచ్చారని విమర్శించారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారధ్యంలోని ఎన్డీఏ ప్రభుత్వం తల్లికి వందనం పథకాన్ని విప్లవాత్మక రీతిలో అమలు చేశారని అన్నారు. తల్లికి వందనం అమల ద్వారా రాష్ట్రంలో ప్రభుత్వానికి వస్తున్న సానుకూల స్పందనను చూసి జగన్ అండ్ కో సైకో బ్యాచ్ విష ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. తల్లికి చెల్లికి న్యాయం చేయలేని జగన్ తల్లికి వందనం పథకంపై మాట్లాడే అర్హత లేదన్నారని మద్దిపాటి వెంకటరాజు మండిపడ్డారు.



# మహిళల అంటే గౌరవం లేని వ్యక్తి జగన్... మండిపడ్డ భీమవరం మహిళలు



భీమవరం (చైతన్యరథం): మహిళలపై గౌరవం లేని వ్యక్తి జగన్ అని పశ్చిమగోదావరి జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు సిరిగినీడి రాజ్యలక్ష్మి వ్యాఖ్యానించారు. భీమవరంలోని టీడీపీ జిల్లా కార్యాలయంలో కూటమి మహిళ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో సిరిగినీడి రాజ్యలక్ష్మి మాట్లాడుతూ... వైసీపీ అధ్యక్షుడు మరియు సజ్జల గోపాలకృష్ణారెడ్డి ఇతర వైసీపీ నేతలు, వారి సొంత మీడియా ప్రేరేపిత వ్యక్తులు ఆంధ్రుల కలల రాజధాని అమరావతిపై, మన మహిళలపై చేస్తున్న అవమానకర వ్యాఖ్యలు, అభూత కల్పనలతో, అసత్యాలతో, అసహ్యకర, జుగుప్సాకరమైన వ్యాఖ్యానాలతో, తీవ్ర మానసిక క్షోభకు గురి చేస్తున్నారని ఈ సంఘటనపై రాష్ట్ర మహిళలంతా ఆవేదన ఆందోళనకు గురయ్యామని కొమ్మినేనికి సుప్రీంకోర్టులో కండిషన్ బెయిల్ మంజూరైన దానిపై జగన్ సత్యమేవ జయతే అని కామెంట్ పెట్టడం విడ్డూరంగా ఉందన్నారు. టీడీపీ డ్వాక్రా అంగన్వాడి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెరగాని నారాయణమ్మ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ మరియు అమరావతి రాజధాని ప్రతిష్టను, ఔనిత్యాన్ని మంటగలుపుతూ కొనసాగిస్తున్న వైసీపీ ఉన్మాదులను న్యాయపరంగా అత్యంత కఠినంగా శిక్షించాలని కోరుతున్నామన్నారు. టీడీపీ రాష్ట్ర మహిళా కార్యనిర్వాహక కార్యదర్శి మాదాసు కనకదుర్గ మాట్లాడుతూ... మహిళల ఆత్మ అభిమానాన్ని, గౌరవాన్ని పరిరక్షించుకోవడానికి, రాజధాని మరియు ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి పరిరక్షణకు రాష్ట్రంలోని మహిళలందరూ సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. జనసేన వీర మహిళ అధికార ప్రతినిధి బందారు శ్యామల మాట్లాడుతూ... ఏపీ మహిళలంటే జగన్‌కి ఎటువంటి గౌరవం లేదని సొంత తల్లిని చెల్లిని గెంటేసినోడికి మహిళల ఆత్మగౌరవం విలువ ఏం తెలుస్తుందని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రజలు తలదించుకుందేలా మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై వైసీపీ ఇప్పటివరకు ఖండించలేదని విమర్శించారు. జనసేన వీర మహిళలు ఎంపీటీసీ ఇందిరా వార్డ్ మెంబర్ అండి ఆకుల మౌనిక, టీడీపీ మహిళా జిల్లా ఉపాధ్యక్షురాలు సయ్యద్ నసీమా బేగం, టీడీపీ, జనసేన, బీజేపీ మహిళా నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆధారల్లేని ఆరోపణలు చేస్తే సహించం

- తల్లికి వందనం'పై విష ప్రచారంతో విద్యార్థులకు ద్రోహం చేయొద్దు
- ఒక బిడ్డ ఉన్నా... నలుగురున్నా అందరికీ 'తల్లికి వందనం' ఇస్తున్నాం
- ఇకైనా జగన్ దిగజారుడు రాజకీయాలు మానుకోవాలి వీరంకి హితవు



తోట్లవల్లూరు (చైతన్యరథం): 'తల్లికి వందనం' అమలుపై జగన్ మీడియా విషం కక్కుతోందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఎంతమంది పిల్లలుంటే అంతమంది పిల్లలకు రూ.15 వేలు చొప్పున ఆయా తల్లుల ఖాతాల్లో జమచేస్తామన్న మాట కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుందని, తల్లుల ఖాతాకు రూ.13 వేలు వేసి రూ.2 వేలు చొప్పున లోకేష్ ఖాతాలో జమ అయ్యిందని వైసీపీ నాయకులు, బులుగు మీడియా చేస్తున్న అసత్య ప్రచారం బాధాకరమని, ఆధారల్లేని ఆరోపణలు చేస్తే సహించమని, 'తల్లికి వందనం'పై విష ప్రచారంతో విద్యార్థులకు ద్రోహం చేయొద్దని రాష్ట్ర గౌడ కార్పొరేషన్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి హితవు పలికారు. వైసీపీ నాయకుల ఆరోపణలను వీరంకి శనివారం ఓ ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా గురుమూర్తి మాట్లాడుతూ.. ఇంట్లో ఒక బిడ్డ ఉన్నా, నలుగురు ఉన్నా అందరికీ 'తల్లికి వందనం' పథకంలో భాగంగా నిధులు జమ చేస్తున్నామన్నారు. మంత్రి లోకేష్‌పై తప్పుడు ఆరోపణలు చేయవద్దని, దమ్ముంటే రుజువు చేయాలని వీరంకి సవాల్ విసిరారు. కనీసం తల్లికి కూడా గౌరవం ఇవ్వలేని జగన్ నేడు 'తల్లికి వందనం' గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. నేడు వైసీపీ నాయకులు ఆరోపిస్తున్నట్టు జగన్ ప్రభుత్వ హయాంలో నాడు రూ.13 వేలు ఇచ్చి మిగిలిన రూ.2 వేలు జగన్ జేబుల్లోకి వెళ్లిపోయాయా అంటూ నిలదీశారు. జగన్ పాలనలో 42లక్షల మందికి అమ్మవడి ఇస్తే ఎన్డీఏ కూటమి ప్రభుత్వం 67.27లక్షల మందికి 'తల్లికి వందనం' ఇచ్చిన విషయాన్ని గుర్తెరగాలన్నారు. నేడు రాష్ట్ర వ్యాప్తంగా తల్లులంతా ఆనందంతో చంద్రబాబు ప్రభుత్వానికి అభినందనలు తెలుపుతుంటూ చూసి ఓర్వలేని జగన్ తన మీడియా ద్వారా పిచ్చిరాతలు రాయించి.. వార్తలు ప్రసారం చేయిస్తున్నారని, వైసీపీ నాయకులతో అసత్య ఆరోపణలు చేయిస్తున్నారంటూ దుమ్మెత్తిపోశారు. ప్రతి విద్యార్థి చదువుకునేందుకు దోహదపడే విధంగా డబ్బులు ఇస్తుంటే స్వాగతించాల్సిన విపక్ష నాయకులు దిగజారుడు రాజకీయాలకు పాల్పడటం అత్యంత బాధాకరమన్నారు. 2 నుంచి 10వ తరగతి విద్యార్థులకు ప్రస్తుతం 'తల్లికి వందనం' నిధులు జమ చేశామని, 1వ తరగతి, ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో చేరే సుమారు 11 లక్షల మందికి విద్యార్థులకు డేటా అప్‌లోడ్ కాగానే ఈ పథకం వర్తింపచేస్తామన్నారు. పారదర్శకతకు పెద్దపీట వేస్తూ అర్హుల జాబితాను గ్రామ పంచాయతీ, వార్డు సచివాలయాల్లో ప్రదర్శిస్తున్నామని, 'తల్లికి వందనం' పథకంలో భాగంగా తమ ప్రభుత్వం 67,27,164 మందికి రూ.10,091 కోట్ల మేర లబ్ది చేకూర్చగా, వైసీపీ హయాంలో 42,61,965 మందికి రూ.5,540 కోట్లు మాత్రమే అమ్మఒడి ఇచ్చిందని, గత ప్రభుత్వం కంటే తాము 24,65,199 మంది విద్యార్థులకు రూ.4,551 కోట్లు అదనంగా ఇచ్చిన విషయాన్ని వైసీపీ నాయకులు తెలుసుకుని ఆరోపణలు చేయాలన్నారు. ఈ పథకంలో భాగంగా 29.82 లక్షల మంది బీసీలు, 11.76లక్షల మంది ఎస్సీలు, 4.26లక్షల మంది ఎస్టీలు, 66,500 మంది మైనార్టీలు, 8.44లక్షల మంది ఈడబ్ల్యుఎస్ విద్యార్థులకు 'తల్లికి వందనం' అందించామన్నారు. ఒకరే ఉన్న 18,55,760 మందికి 'తల్లికి వందనం' కింద రూ.13 వేలు చొప్పున జమ చేశామని, ఇద్దరు పిల్లలున్న 14,55,322 మంది తల్లులకు సంబంధించి మొత్తం 29,10,644 మంది విద్యార్థులకు, ముగ్గురు పిల్లలు ఉన్న 2,10,684 మంది తల్లులకు గాను 6,32,052 మంది విద్యార్థులకు, నలుగురు పిల్లలు ఉన్న 20,053 మంది తల్లులకు సంబంధించి 80,212 మంది విద్యార్థులకు రూ.13వేలు చొప్పున నిధులు బ్యాంకు ఖాతాలకు జమ చేశామన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అధికంగా ఖర్చు చేస్తూ పేదవర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, కూటమి ప్రభుత్వ ప్రజారంజకపాలనను చూసి ఓర్వలేని జగన్ అసత్య, కల్పిత ఆరోపణలు చేస్తున్నారని, ఇకైనా జగన్ తన దిగజారుడు రాజకీయాలు మానుకోవాలని, లేకుంటే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని రాష్ట్ర గౌడ కార్పొరేషన్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి హెచ్చరించారు.

# లోకేష్‌పై ఆరోపణలు నిరూపిస్తే రాజీనామాకు సిద్ధం

- తల్లుల సంతోషమే ప్రభుత్వానికి ఆశీర్వాదం... ఎమ్మెల్యే నసీర్

గుంటూరు (చైతన్యరథం): తల్లుల సంతోషమే ఓటమి ప్రభుత్వానికి ఆశీర్వాదం అని తల్లికి వందనం నిధులు జమతో రాష్ట్రంలో సంతోషాలు వెల్లి విరిశాయని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. రాష్ట్రంలో రూ.10,700 కోట్లు తల్లికి వందనం నిధులు జమైన సందర్భంగా శనివారం గుంటూరు తూర్పు ఎమ్మెల్యే కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర చరిత్రలోనే ఎంత మంది పిల్లలకైనా తల్లికి వందనం అమలు చేసిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని చెప్పారు. గతంలో ఒక ఇంట్లో ఇద్దరు, ముగ్గురు పిల్లలు ఉంటే ఒకరికి మాత్రమే చదువుకోవాలని చెప్పడం గత వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వ దుర్మార్గపు చర్య అని విమర్శించారు. ప్రస్తుతం కుటుంబంలో ఎంత మంది పిల్లలు ఉన్నా వారికి తల్లికి వందనం అమలు చేశామని, ఇది కూటమి ప్రభుత్వ నిబద్ధతకు, చిత్తశుద్ధికి నిదర్శనమని చెప్పారు. యువ నాయకులు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో విద్యా వ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టారని, ఇది రాష్ట్ర భవిష్యత్తుకు సోపానంగా మారుతుందని తెలిపారు. గత ప్రభుత్వంలో అమ్మఒడి నిధులపై కూడా లెక్కాపత్రం లేదని, ఇది విద్యావ్యవస్థ పట్ల వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వానికి ఉన్న నిర్లక్ష్య ధోరణి అని విమర్శించారు.

# తల్లికి వందనం వైసీపీకి మరణ శాసనం : కేంద్ర మంత్రి పెమ్మసాని

- టీడీపీలో కష్టపడ్డ వారికి పదవులు అని మరోసారి రుజువైంది
- డీ.సీ.ఎం.ఎస్ చైర్మన్ హరిబాబు అభినందన సభలో కేంద్ర మంత్రి పెమ్మసాని



గుంటూరు (చైతన్యరథం): "ప్రజలకు టీడీపీ ఇచ్చిన తల్లికి వందనం వైసీపీకి మరణశాసనం కాబోతోందని గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వ్యాఖ్యానించారు. శనివారం డీ.సీ.ఎం.ఎస్ ఛైర్మన్‌గా వద్రాణం హరిబాబునాయుడు ప్రమాణాస్వీకార కార్యక్రమానికి ఆయన హాజరైయ్యారు. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ... ఒక సమర్థవంతమైన నాయకుడికి పట్టుదల కృషి ఉంటే ఎన్ని కష్టాలు, ఆర్థిక సమస్యలు ఉన్నాసరే ప్రజల కోసం ఎంత దూరమైనా వెళ్లి పనిచేయగలరని అనడానికి నారా చంద్రబాబునాయుడుని చూసి నేర్చుకోవచ్చు అని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా పెద్దఎత్తున సామాజిక పెన్షన్లు ఇచ్చిన రాష్ట్రం ఏపీ మాత్రమేనని అన్నారు. డీఎస్సీ ఉద్యోగాలను ఇస్తామని చెప్పిన ప్రకారం 16 వేలకి పైగా టీచర్ పోస్టులను విడుదల చేయడం జరిగిందని, రాష్ట్రంలో ఇలా సంక్షేమం వర్ధిల్లుతుందని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. అమరావతి ముందుకు వెళుతుంది... రైల్వే జోన్ వచ్చింది... ఆగిపోయిన విశాఖ స్టీల్ ప్లాంట్ ముందుకు వెళుతుంది... ఒక ఎమ్మెల్యేను పట్టుకుంటే పదవులు వచ్చేస్తాయని చాలామంది అనుకుంటూ ఉంటారు కానీ, ఎవరైతే పార్టీకి పనిచేశారో, కష్టపడ్డారో వారిని గుర్తించి మరీ పార్టీ పదవి ఇస్తుందని గుర్తుంచుకోవాలి. జీడీసీఎంఎస్ చైర్మన్ పదవి అంటే రైతులకు నేరుగా కనెక్షన్ ఉండే అవకాశం. ఈ అవకాశాన్ని పూర్తిగా ఉపయోగించుకొని రైతులకు ఏ సమస్యలుగా ఉన్నాయో తెలుసుకొని మరి సమస్యలు లేకుండా చేయగలిగే బాధ్యత తీసుకోవాలని పెమ్మసాని వ్యాఖ్యానించారు. పార్టీలో కష్టపడి పనిచేసే వారికి తగిన గుర్తింపు ఉంటుందని, అందుకు నిదర్శనమే వద్రాణం హరిబాబునాయుడు దక్కిన పదవి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు, మొహమ్మద్ నసీర్ అహ్మద్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, హౌసింగ్ కార్పొరేషన్ రాష్ట్ర ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# తల్లికి వందనంపై వైసీపీ విమర్శలు దివాళా కోరుతనానికి నిదర్శనం



వినుకొండ (చైతన్యరథం): తల్లికి వందనంపై వైసీపీ విమర్శలు వారి రాజకీయ దివాళాకోరుతనానికి నిదర్శనమని ధ్వజమెత్తారు చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. ఒకే రోజు 67.27 లక్షల మంది లబ్ధిదారుల ఖాతాల్లో రూ.10,091 కోట్లు జమ చేయడం దేశ చరిత్రలోనే ఒక రికార్డు అన్న జీవీ ఇంత పెద్ద ఎత్తున, ఇంత పారదర్శకంగా సంక్షేమ పథకంపై వైసీపీ, జగన్ విమర్శలు ఆశ్చర్యం కలిగిస్తున్నాయన్నారు. శనివారం ఈ మేరకు విడుదల చేసిన పత్రికా ప్రకటనలో విపక్షంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారాయన. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే హామీల్లో 80% అమలు చేసి, ప్రజలకు నమ్మకం కల్పించిన ఘనత సాధించిందన్నారు. మరీ ముఖ్యంగా సూపర్‌సిక్స్ హామీల్లో తల్లికి వందనం పథకం ద్వారా విద్యార్థుల తల్లులకు గౌరవం, విద్యావ్యవస్థకు బలం, సామాజిక సంక్షేమానికి పట్టం కట్టే ప్రయత్నం చేస్తోందన్నారు. నిజానికి తల్లికి వందనం పథకం అర్హత ప్రమాణాలు గతంలో వైసీపీ ప్రభుత్వం నిర్దేశించినవే అన్న జీవీ కూటమి ప్రభుత్వం లబ్ధిదారుల సంఖ్యను గణనీయంగా పెంచి, అర్హులైన ప్రతి విద్యార్థి తల్లికి ఈ పథకం ప్రయోజనం అందేలా చేసిందన్నారు. అందుకే తల్లికివందనం పథకం మార్గదర్శకాల విషయంలో అద్దం ముందు నిలబడి రాళ్లు విసిరినా, పగిలేది వైసీపీ మొహమే అని వారు గుర్తించాలని హితవు పలికారు. వారి అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికే జగన్, వైసీపీ నాయకులు సోషల్ మీడియా వేదికగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని తూర్పారబట్టారు జీవీ. అయిదేళ్లపాలనలో సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను మోసం చేసి ఇప్పుడు కూటమి ప్రభుత్వం నిజాయితీగా, పారదర్శకంగా అమలు చేస్తున్న పథకాలు చూసి ఓర్వలేక, అసూయతో రగిలిపోతున్నారన్నారు. విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసి, నిరుద్యోగాన్ని పెంచి, రాష్ట్రాన్ని రూ.10 లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టిన ఘనత వారిదని కానీ కూటమి ప్రభుత్వం ఆ అప్పుల భారాన్ని మోస్తూనే, సూపర్ సిక్స్ హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ, రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేస్తోందన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా ప్రతి విద్యార్థి తల్లికి రూ.15,000 సహాయం అందిస్తూ, విద్యను ప్రోత్సహిస్తూ, స్త్రీ శక్తిని గౌరవిస్తోందని తెలిపారు. ఈ పరిస్థితుల్లోనే రాజకీయంగా ప్రజలకు దూరమై, అధికారం కోల్పోయిన అక్కసుతో వైసీపీ ఉలికిపాటుకు గురవుతోందన్న జీవీ వారి తప్పుడు ప్రచారాలు, అసత్య ఆరోపణలు ప్రజలను మభ్యపెట్టలేవని స్పష్టం చేశారు. ఇకనైనా వైసీపీ నాయకులు వారి వైఫల్యాలు గుర్తించి, ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషిని గౌరవించాలని సూచించారు. లేకపోతే, ప్రజలు వైసీపీ, జగన్‌కు పూర్తిస్థాయిలో దూరం అవుతారనడంలో సందేహం లేదన్నారు.

# సీఎంఆర్ఎఫ్ సాయం... వ్యాధిగ్రస్తులకు వరం : ప్రత్తిపాటి

- బాధితులకు రూ.30 లక్షల విలువైన చెక్కులు, ఎల్.ఓ.సీ అందించిన మాజీమంత్రి
- పేదల బాధలు తెలిసిన వ్యక్తి కాబట్టే, అధికారంలోకి రాగానే చంద్రబాబు సహాయనిధి పంపిణీని పునరుద్ధరించారు



చికలూరిపేట (చైతన్యరథం): వివిధ రకాల దీర్ఘకాల వ్యాధులు, తీవ్రమైన అనారోగ్య సమస్యలతో బాధపడే పేదల్ని సీఎం.ఆర్.ఎఫ్ సాయం వరంలా ఆదుకుంటోందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. దీర్ఘకాలిక రోగాలు, వ్యాధులతో బాధపడుతున్న 32 మంది వ్యాధిగ్రస్తులు, వారి కుటుంబసభ్యులకు శనివారం ప్రత్తిపాటి తన నివాసంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల్ని అందచేశారు. 32 మందికి రూ.27.76లక్షల చెక్కులు, అత్యవసర వైద్యసేవల నిమిత్తం ఒకరికి 1.75లక్షల విలువైన ఎల్.ఓ.సీని ప్రత్తిపాటి స్వయంగా బాధితులకు అందించారు. చెక్కులు, ఎల్.వో.సీలు అందించిన అనంతరం ఆయన వారితో మాట్లాడి కుటుంబస్థితిగతుల గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత ప్రభుత్వం బటన్ నొక్కుడు ముసుగులో పేదల జీవితాల్ని కోలుకోలేని విధంగా దెబ్బతీసిందన్నారు. ఒకచేత్తో రూపాయి ఇచ్చి మరో చేత్తో వివిధ మార్గాల్లో 10రూపాయలు లాక్కుందన్నారు. చెత్తపన్ను..ఇంటిపన్ను. కొళాయిపన్ను అంటూ ఇష్టానుసారం పన్నులేసి, నిత్యావసరాల ధరల పెంపు, కల్తీమద్యం అమ్మకాలతో పేద, మధ్యతరగతి వర్గాల రక్తం పీల్చిన ఘనత వైసీపీ ప్రభుత్వానికే దక్కిందన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే సీఎం.ఆర్.ఎఫ్ పంపిణీని నిలిపివేసిన జగన్ ,అనారోగ్య సమస్యలతో బాధపడే లక్షలాది పేదలకు నాణ్యమైన కార్పొరేట్ వైద్యసేవలు అందకుండా, వారి ఉసురుపోసుకున్నాడని ప్రత్తిపాటి చెప్పారు. పేదల కష్టం.. వారి బాధలు తెలిసిన వ్యక్తి కాబట్టే, చంద్రబాబు అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి సహాయ నిధి పంపిణీని పునరుద్ధరించారని ప్రత్తిపాటి తెలిపారు. ప్రజలకిచ్చిన హామీల్లో ఏడాదిలోనే 70శాతానికిపైగా కూటమిప్రభుత్వం నెరవేర్చిందని, ప్రధానహామీలైన తల్లికి వందనం, అన్నదాతాసుఖీభవ ఈ నెలలోనే అమలుచేయడం చంద్రబాబు నిబద్ధతకు నిదర్శమని ప్రత్తిపాటి కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, నాయకులు జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, మద్దుమలా రవి, నాయకులు తదితలున్నారు.

# ఆరోగ్యానికి యోగా మంత్రం

## యోగాంధ్రలో వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ

వెంకటగిరి, (చైతన్యరథం): వెంకటగిరి పట్టణం క్రాస్ రోడ్డు వద్ద జడ్పీ హై స్కూల్ ఎదుట, బీఆర్ అంబేద్కర్ విగ్రహం పక్కన యోగాంధ్ర" కార్యక్రమం ఉత్సాహభరితంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకటగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ పాల్గొన్నారు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. యోగా వల్ల ఆరోగ్యపరమైన ఉపయోగాలను వివరించారు. స్వయంగా ఆసనాలు వేసి అభ్యాసకులకు స్ఫూర్తిని కలిగించారు. ఆయన మాట్లాడుతూ, శారీరక, మానసిక ఆరోగ్యానికి యోగా ఒక శక్తివంతమైన సాధనమన్నారు. దీన్ని ప్రతిరోజూ మన జీవితంలో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, సర్కిల్ ఇన్స్పెక్టర్, రూరల్ పార్టీ అధ్యక్షులు, తిరుపతి పార్లమెంట్ సభ్యులు, రాష్ట్ర, నియోజకవర్గానికి చెందిన అనుబంధ కమిటీ సభ్యులు, పట్టణ, రూరల్ మండలాల కమిటీ సభ్యులు, జనసేన పట్టణ అధ్యక్షులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు మాట్లాడుతూ, ఆరోగ్య సాంకేతికంగా మారుస్తుందని, ఇలాంటి కార్యక్రమాలు తరచూ నిర్వహించాలని సూచించారు.






# నాడన్నీ అరాచకాలే... నేడు అభివృద్ధి పరుగులు

## తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వేంకటేశ్వర రెడ్డి

నెల్లూరు, (చైతన్యరథం): నాడు జగన్ పాలనలో అరాచకం తప్పు అభివృద్ధి లేదని, నేడు చంద్రబాబు పాలనలో రాష్ట్రం ప్రగతిపథంలో నడుస్తోందని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వేంకటేశ్వర రెడ్డి పేర్కొన్నారు. వైసీపీ హయాంలో కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుకుంటున్నప్పటికీ ఒక్కరికే అమ్మవడి ఇచ్చారన్నారు. కూటమి పాలనలో ఎంతమంది చదువుకుంటున్నా, అందరికీ అమ్మకి వందనం అందించారన్నారు. వైసిపి ప్రభుత్వం పెన్షన్లను ఐదు సంవత్సరాల్లో రూ. వెయ్యి పెంచితే చంద్రబాబు అధికారంలోకి రాగానే వెయ్యి రూపాయలు పెంచారన్నారు. పేదల ఆకలితీర్చే అన్న క్యాంటీన్లు ప్రారంభించడంతో పాటు, ప్రజల ఆస్తులకు రక్షణ లేని ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేశారన్నారు. కోవూరులోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏడాది కూటమి పాలనలో, కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అరాచకం వైపు నుండి అభివృద్ధి వైపు నడిపించిందన్నారు. జగన్ రాష్ట్రాన్ని అప్పులు పాలు చేసి పోయినా, ఈ ఏడాది పాలనలో చంద్రబాబు నాయుడు తన కున్న అపారమైన అనుభవంతో రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారన్నారు. వైసిపి ప్రభుత్వం లో ఒక్క టీచర్ పోస్ట్ కూడా భర్తీ చేయలేదు నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 16,347 టీచర్ పోస్టులు భర్తీ కోసం మెగా డీఎస్సీ ప్రకటించారన్నారు. వైసీపీ హయాంలో రోడ్లు అన్ని గుంతలమయమై ప్రయాణాలు నరకప్రాయమయ్యాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలో రూ.1200 కోట్లు ఖర్చు చేసి 20 వేల కిలోమీటర్ల రోడ్లు బాగు చేసిందన్నారు. పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లను వైసీపీ ప్రభుత్వం మూసివేస్తే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలో 203 అన్న క్యాంటీన్లు ప్రారంభించి పేద వారి ఆకలి తీరుస్తోందన్నారు. రాజధాని అమరావతికి కేంద్రం నుండి 15 వేల కోట్లు తీసుకొచ్చి, రాజధాని పనులు పునః ప్రారంభించిందన్నారు. కేంద్ర సహకారంతో విశాఖ రైల్వే జోన్ సాధించడంతో పాటు విశాఖ ఉక్కు కర్మాగారం కోసం ప్రత్యేక ప్యాకేజీ ని సాధించిందని వివరించారు. వైసీపీ పాలనలో వేధింపులు తాళలేక, పారిశ్రామిక వేత్తలు రాష్ట్రం వదిలి వెళ్లిపోగా చంద్రబాబు నాయుడు కృషితో దాదాపు గా 9.5 లక్షల పెట్టుబడులు పెట్టడానికి పరిశ్రమక వేత్తలు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకున్నారన్నారు. వీటి వల్ల దాదాపు ఐదు లక్షల మందికి ఉద్యోగ ఉపాధి కల్పన జరుగుతుందన్నారు. గతం లో ధాన్యం తొలిన రైతలకు ఆరు నెలలకు కూడా వారి ఖాతాలలో నగదు జమ అయ్యేది కాదన్నారు. నేడు చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తరువాత ధాన్యం తోలిన 24 గంటల్లోనే రైతుల ఖాతాలలో ప్రభుత్వం నగదు జమ చేసిందన్నారు. 2047 నాటికి రాష్ట్రాన్ని దేశంలోనే అగ్ర రాష్ట్రంగా తీర్చి దిద్దేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నారు. ఆయన నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి వైపు పరుగులు పెడుతోందన్నారు.




# జైళ్ల దారిలో జగన్ ముఠా

# కలవర పడుతున్న వైసీపీ మూకలు

దర్శి, (చైతన్యరథం): పొదిలిలో మహిళలపై దాడులు చేసిన వారిపై చర్యలు తీసుకుంటుంటే ఉలిక్కిపడ్డ వైసీపీ సైకో టీమ్ రైతులపై కేసులంటూ సరికొత్త నాటకానికి తెరలేపారని దర్శి టీడీపీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ధ్వజమెత్తారు. పోలీసులు చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం తప్పా అని జగన్ రెడ్డిని ప్రశ్నించారు. ఆనాడు రాజధాని మహిళలు శాంతియుతంగా రాజధాని కోసం దేవాలయం యాత్ర చేస్తుంటే ఎందుకు పోలీసులతో లాఠీచార్జి చేయించిన మరిచిపోయావా అని నిలదీశారు. ఇప్పుడు ప్రతిపక్షంలో ఉండి కూటమి ప్రజా ప్రభుత్వాన్ని చూసి ఉన్మాదంతో ప్రజలను రెచ్చగొట్టి రౌడీషీటర్లను, గంజాయి బ్యాచ్‌లను ప్రోత్సహిస్తూ, వారిని పరామర్శిస్తూ ఆనాడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్యాలెస్ దాటని జగన్ రెడ్డి ఇప్పుడు ఓదార్పులకు దిగడం ప్రజలు అందరూ నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. నిన్న పొదిలిలో పొగాకు రైతులను గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవడం పక్కన పెడితే రైతుల పొగాకు అంతా వైసీపీ మూకలు విధ్వంసం సృష్టించి నష్టం చేశారు. ఇప్పటికైనా రైతులకు జరిగిన నష్టానికి నష్టపరిహారం చెల్లించాలని వైసీపీని డిమాండ్ చేశారు. మహిళలకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలన్నారు. పొగాకు రైతుల పరామర్శ పేరుతో జగన్ అండ్ సైకో బ్యాచ్ పొదిలిలో మహిళలపై దాడులు చేసి రైతులపై కేసులంటూ కొత్త నాటకానికి జగన్మోహన్ రెడ్డి తెరతీస్తున్నారన్నారు. పొదిలి సంఘటనలో మహిళలపై పేటీఎం బ్యాచ్ ని ఉసిగొలిపి దాడులు చేయించిన పులివెందుల ఎమ్మెల్యే జగన్‌రెడ్డిపై కూడా కేసులు నమోదు చేయాలని మహిళలు డిమాండ్ చేస్తున్నారన్నారు. మహిళలపై దాడులు చేసిన ఏ ఒక్కరినీ కూటమి ప్రభుత్వం వదిలిపెట్టే ప్రసక్తే లేదని, మహిళల భద్రత కూటమి ప్రభుత్వ బాధ్యత అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అందులో భాగంగానే పొదిలిలో మహిళలపై దాడులు చేసిన ప్రతి ఒక్కరిపై చర్యలు తీసుకోవడం ఖాయమని డాక్టర్ లక్ష్మీ స్పష్టం చేశారు.



# తల్లికి వందనం.. విద్యార్థులకు వరం!

**ఇచ్చిన హామీ మేరకు పథకాన్ని అమలు చేసిన కూటమి ప్రభుత్వం, ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికీ పథకం, పాఠశాలలు ప్రారంభమైన రోజునే విద్యార్థుల తల్లుల ఖాతాల్లోకి నగదు జమ, భావి తరాల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కృషి, గత ప్రభుత్వంలో విద్యా వ్యవస్థ సర్వ నాశనం : ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ధ్వజం**

నెల్లూరు, (చైతన్యరథం): మంచి విద్యను అందిస్తేనే ఉత్తమ భావి భారత పౌరులు తయారవుతారని, అలాంటి విద్యకు పెద్దపీట వేస్తూ కూటమి ప్రభుత్వం తల్లికి వందనం పథకాన్ని అమలు చేస్తోందని కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. గత పాలనలో పాఠశాల వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసి ఇప్పుడు అసత్య ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. శనివారం ఈ మేరకు నెల్లూరులోని వీపీఆర్ నివాసంలో తల్లికి వందనం పొందిన లబ్ధిదారులు, వారి పిల్లలతో కలిసి ఆమె మీడియాతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని, తల్లికి వందనం అమలు చేసి సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ లక్షలాది మంది కళ్లలో వెలుగులు నింపారన్నారు. ఇంట్లో ఎంతమంది విద్యార్థులు ఉంటే అంతమందికీ తల్లికి వందనం కార్యక్రమం కింద రూ.15 వేలు ఇస్తుంటే వైసీపీ నేతలు తప్పుడు ప్రచారాలు చేస్తూ విద్యార్థులకు తీరని ద్రోహం చేస్తున్నారని ధ్వజమెత్తారు. రూ.2 వేలు మంత్రి నారా లోకేష్ బాబు జేబుల్లోకి పోయాయంటూ వైసీపీ నేతలు దిగజారుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. మరి వైసీపీ పాలనలో రూ.13 వేలు ఇచ్చారని, అంటే రూ.2 వేలు వైసీపీ నాయకుల జేబుల్లోకి పోయాయా అని ప్రశ్నించారు. గత ప్రభుత్వ పాలనలో 42 లక్షల మందికి మాత్రమే పథకాన్ని అమలు చేస్తే... కూటమి ప్రభుత్వం 67.27 లక్షల మంది విద్యార్థులకు తల్లికి వందనం ఇస్తోందన్నారు. గత ప్రభుత్వం ప్రతి కుటుంబంలో ఒక్క విద్యార్థికే రూ.13వేలు ఇస్తామంటూ ఎన్నికల హామీని ఎగ్గొట్టిందని, కూటమి ప్రభుత్వం తల్లికి వందనం ద్వారా పారదర్శకతకు పెద్దపీట వేస్తూ అర్హత ఉన్న ప్రతి విద్యార్థికీ లబ్ధి చేకూరుస్తుంటే వైసీపీ నాయకులు విష ప్రచారం చేస్తున్నారన్నారు. ప్రతి విద్యార్థి చదువుకునేందుకు దోహదపడే విధంగా నేరుగా వారి తల్లి/సంరక్షకుని ఖాతాలో డబ్బులు వేస్తుంటే స్వాగతించకుండా తప్పుడు ప్రచారాలు చేయడం దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని దుయ్యబట్టారు. వైసీపీ హయాంలో ఈ పథకం కోసం కేవలం రూ.5 వేల కోట్లు ఖర్చు పెడితే.. కూటమి ప్రభుత్వం రూ.10 వేల కోట్లు మేర ఖర్చు చేస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిందన్నారు. విద్యార్థులకు పెట్టే చిక్కీలు, కోడిగుడ్లు, కందిపప్పులో కూడా కమిషన్లు తీసుకున్న చరిత్ర వైసీపీ నాయకులదని ఆమె అన్నారు. గత ప్రభుత్వంలో అమ్మ ఒడి నిధులు ఎప్పుడు పడతాయా అని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు వేచి చూసేవారని, నేడు పాఠశాలలు ప్రారంభమైన రోజునే విద్యార్థుల తల్లుల ఖాతాల్లోకి నగదు జమయ్యాయంటే విద్యార్థులపట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏంటో అర్థమవుతోందన్నారు. త్వరలోనే రైతుల సంక్షేమం కోసం ఏడాదికి 20 వేలు అందించే అన్నదాత సుఖీభవ, ఆగస్టు నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని అమలు చేస్తుందన్నారు. ఇప్పటికే డీఎస్సీ నోటిఫికేషన్ ద్వారా 16 వేల పోస్టులను భర్తీ చేస్తున్నారని, ఏడాదికి ఉచితంగా 3 గ్యాస్ సిలిడర్లు అందిస్తూ సంక్షేమానికి మళ్లీ ఊపిరి పోశారన్నారు. అన్నక్యాంటీన్ ద్వారా పేదల కడుపు నింపుతున్నారని చెప్పారు. కోవూరు నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం ద్వారా ఇప్పటికే అనేక సంక్షేమ పథకాలు అమలు చేశామన్నారు. ఈ సందర్భంగా పలువురు తల్లిదండ్రులు తమకు తల్లికి వందనం పథకాన్ని అమలు చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వానికి సర్వదా రుణపడి ఉంటామని వెల్లడించారు.





# ఓ అక్కో బావుండావా ... ఆ మంచిగనే ఉన్న చెల్లె!

**ఎమ్మెల్యే పరిటాల సునీతను కలిసిన తెలంగాణ మంత్రి సీతక్క, ఆప్యాయంగా పలకరింపులు, పలు అంశాలపై చర్చలు**

రాప్తాడు, (చైతన్యరథం): ఎమ్మెల్యే పరిటాల సునీతను తెలంగాణకు చెందిన పంచాయతీ రాజ్, స్త్రీ సంక్షేమశాఖ మంత్రి దన్సారీ అనసూయ (సీతక్క) శనివారం కలిశారు.



హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే సునీత నివాసానికి మంత్రి వెళ్లారు. ఈ సందర్భంగా మంత్రి ఎమ్మెల్యే సునీతతో పాటు ఆమె కుటుంబ సభ్యులు సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం మంత్రి సీతక్క ఎమ్మెల్యే సునీత ఎంతో ఆప్యాయంగా ఒకరినొకరు పలకరించుకున్నారు. ఆ తర్వాత పలు అంశాల గురించి చర్చించుకున్నారు. గతంలో తెలుగుదేశం పార్టీలో ఉన్న సమయంలో జరిగిన పలు అంశాల గురించి గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం తెలంగాణ, ఏపీ రాజకీయాల గురించి కూడా మాట్లాడుకున్నారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖగా గతంలో ఎమ్మెల్యే సునీత పని చేసిన నేపథ్యంలో అప్పటి పరిస్థితులు, ప్రజలకందించిన సేవలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ జీవితంలో పేద వర్గాల కోసం పని చేయడంలో సీతక్కకు మించి ఎవర్నీ చూడలేదన్నారు. ఆమె కష్టమే ఇంత స్థాయికి తీసుకొచ్చిందని అన్నారు. తమ మధ్య అప్పటి నుంచి బలమైన స్నేహం ఉందని ఎమ్మెల్యే సునీత అన్నారు.

# కుప్పడం పట్టుకు జాతీయస్థాయిలో గుర్తింపు

చీరాల, (చైతన్యరథం): చీరాల చేనేత సాంప్రదాయాల కుప్పడం పట్టు చీరకు జాతీయస్థాయిలో ప్రత్యేక గుర్తింపు లభించడం చీరాల గొప్పతనమని ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య పేర్కొన్నారు. దేశాయిపేట గ్రామ పంచాయతీలో చేనేత కార్మికులను కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంప్రదాయ మగ్గాలపై నేతన్నలు నేసిన చీరాల కుప్పడం చీరలకు మార్కెట్‌లో ఇప్పటికే కొంత డిమాండ్ ఉంది. కేంద్ర ప్రభుత్వం తాజాగా జాతీయ అవార్డు ప్రకటించడంతో మరింత ప్రాచుర్యం పొందుతుందన్నారు. దీంతో చేనేతల కష్టానికి ఫలితం దక్కుతుందన్నారు. జాతీయ మార్కెట్‌లోనూ కుప్పడం చీరలు ప్రత్యేకతను సంతరించుకోనుందన్నారు. కేంద్ర ప్రభుత్వం



ప్రకటనతో చీరాల పట్టు వస్త్రాల వ్యాపారుల్లో ఆనందం నెలకొందన్నారు.

**మగ్గాలపై మాత్రమే నేసే కుప్పడం పట్టు**

చీరాలలో మాత్రమే దొరికే కుప్పడం పట్టు వస్త్రాలకు తనదైన ప్రత్యేకత ఉంది. వీటిని మగ్గాలపై మాత్రమే నేస్తారు. ఎంతో నాణ్యతగా కలర్ ఫుల్ గా ఉండే కుప్పడం పట్టు చీరలు లైట్ వెయిట్‌గా ఉంటాయి. అందుకే వీటిని ధరించడానికి మహిళలు



ఉత్సాహపడుతుంటారు. అయితే రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాల్లో ఉండే ఉప్పాడ, ధర్మవరం లాంటి పట్టు వస్త్రాలతో పోలిస్తే కుప్పడం పట్టుకు ఇంతవరకు పాపులారిటీ లభించలేదు. దానికోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, చీరాల శాసన సభ్యులు మద్దులూరి మాలకొండయ్య, కలెక్టర్ ప్రత్యేకమైన చర్యలు చేపట్టారు. జనవరి 9న జరిగిన కేంద్ర బృంద పర్యటనలో ప్రత్యేకంగా కొప్పడం పట్టు వస్త్రాలతో ఒక చిన్న సైజు ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కుప్పడం పట్టు వ్యాపారస్తులు రకరకాల చీరలను ప్రదర్శించారు. కుప్పడం పట్టు క్వాలిటీ స్పెషాలిటీలతో సంతృప్తి చెందిన కేంద్ర బృందం ఇప్పుడు జాతీయ అవార్డుకు కుప్పం పట్టును సిఫార్సు చేసింది. దేశ వ్యాప్తంగా కుప్పడం పట్టు పాపులారిటీకి ఈ అవార్డు దోహదపడుతుందని చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆప్కో చైర్మన్ సజ్జ హేమలత, ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్దన్, సిద్ధిబుచ్చే శ్వరరావు, నిమ్మల పిచ్చయ్య, నాగమల్లేశ్వరి, యర్ర బుద్ధి దుర్గా మల్లేశ్వరి, వెంగళ భరత్, మాచర్ల సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.



# అర్హులందరికీ తల్లికి వందనం

**సచివాలయ అధికారులు బాధ్యత తీసుకోవాలి**

**కమ్యూనిటీ హాల్ ప్రారంభం : సోమిరెడ్డి**

పొదలకూరు, (చైతన్యరథం): మండలంలోని అమ్మవారిపాళెం గ్రామంలో శనివారం సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి హరిజనవాడలో వెర్టెన్ గ్రూప్ ప్రైవేట్ లిమిటెడ్ (పూణె) సీఎస్ఆర్ సహకారంతో రూ.15 లక్షల వ్యయంతో నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను ఆత్మకూరు మాజీ శాసన సభ్యులు కొమ్మి లక్ష్మయ్య నాయుడు, గ్రూప్ సీఈఓ రమేష్ పళనిగిరితో కలిసి ప్రారంభించారు. వారికి గ్రామ ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన తల్లికి వందనం పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి నగదు సహాయం అందాల్సిన బాధ్యత సచివాలయ అధికారులపై ఉందన్నారు. ఖాతాల్లో జమ కాకపోయినా ఎవరు బాధపడాల్సిన అవసరం లేదని, ప్రతి అర్హుడికీ న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు. అలాగే, అధికారంలోకి రాగానే పింఛన్ మొత్తాన్ని రూ.4,000కు పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానిదని పేర్కొన్నారు. ఇది దేశంలోనే అత్యధికంగా ఇచ్చే రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను నిలబెట్టిందన్నారు. ఉచిత గ్యాస్ పంపిణీ, అన్నదాత సుఖీభవ పథకాలతో రైతులకు నేరుగా లాభం చేకూరుస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వంలో మూతపడ్డ శాఖలను మళ్లీ పునరుద్ధరిస్తున్నామని, సర్పంచ్ ఖాతాల్లో ఉన్న నిధులను కూడా వెనక్కి లాగిన దుర్ఘటనలు ఇక జరగవని స్పష్టం చేశారు. జూన్ చివరిలోగా అన్నదాత సుఖీభవ పథకానికి శ్రీకారం చుడతామని చెప్పారు.

## మెప్మా అధికారులతో మంత్రి నారాయణ సమీక్ష

నెల్లూరు, (చైతన్యరథం)ం నగరపాలక సంస్థ కార్యాలయంలో రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ శనివారం మెప్మా మహిళలు, ఆ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. నెల్లూరు సిటీ పరిధిలోని 160 మంది మెప్మా రిసోర్స్ పెర్సన్స్ కు ట్యాబ్ లను మంత్రి నారాయణ పంపిణీ చేశారు. డిజిటల్ సేవలపై మెప్మా సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ డిజిటల్ సేవలు అందుబాటులోకి తెచ్చి పనితీరుని మెరుగుపరిచేందుకు ట్యాబ్స్ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో మెప్మా మహిళల ఆర్థిక అభివృద్ధికి సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. వారందరినీ వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలన్నదే సీఎం సంకల్పం అన్నారు. 28 లక్షల డ్వాక్రా మహిళల సాధికారతే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. గతంలో ఇసుక నిర్వహణ కూడా డ్వాక్రా మహిళలకే అప్పగించారని గుర్తు చేశారు. 175 నియోజక వర్గాల్లో ఎమ్మెస్ ఎంఇలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. క్వాంటం వ్యాలీ అమరావతిలో ఏర్పాటు కాబోతోందన్నారు. రాష్ట్రాన్ని డిజిటల్ ఆంధ్రప్రదేశ్‌ను చేయాలన్నది సీఎం కల అన్నారు. తెలిపారు. రాష్ట్రంలో 60 డీజీ లక్ష్మీ సెంటర్ లు సేవలు అందిస్తున్నాయన్నారు. యువనేత లోకేష్ వాట్సాప్ గవర్నెన్స్ ని అందుబాటులోకి తీసుకొచ్చారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా రిసోర్స్ పెర్సన్స్ కి 9000 వేల ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్నామన్నారు. ట్యాబ్ ని వాడితే నాలెడ్జి కూడా పెరుగుతుందని చెప్పారు. సెల్ ఫోన్ వాడినంత సులభంగా ట్యాబ్ ని వినియోగించవచ్చున్నారు. స్మార్ట్ స్ట్రీట్స్ పెడుతున్నామని తెలిపారు. నెల్లూరులో వెయ్యి మంది మెప్మా మహిళలను వ్యాపారవేత్తలను చేస్తామన్నారు.




# వీఆర్ హైస్కూల్ ఆధునీకరణతో పేద తల్లిదండ్రుల కలల సాకారం

**త్వరలో సీఎం చంద్రబాబుతో ప్రారంభోత్సవం మున్సిపల్ మంత్రి డాక్టర్ నారాయణ వెల్లడి**

నెల్లూరు, (చైతన్యరథం): నిరుపేద తల్లిదండ్రుల కలలు నెరవేర్చేలా వీఆర్ హైస్కూల్లో విద్య బోధన అధునాతన టెక్నాలజీతో అందించబోతున్నట్లు రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ స్పష్టం చేశారు. నెల్లూరు వీఆర్ హైస్కూల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను శనివారం సాయంత్రం మున్సిపల్ కమిషనర్ నందన్, నగర డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్‌లతో కలిసి



మంత్రి నారాయణ ఆకస్మికంగా పరిశీలించారు. హైస్కూల్లోని ప్రతి తరగతి గదిని క్షుణ్ణంగా పరిశీలించి వసతులపై ఆరా తీశారు. వేగవంతంగా పనులు చేస్తున్న ఎన్సీ మంత్రి అభినందిస్తూ త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ గారు మాట్లాడుతూ దేశంలోనే నెంబర్ వన్‌గా వీఆర్ హైస్కూల్‌ను రూపుదిద్దుతున్నట్లు తెలియజేశారు. గత ప్రభుత్వంలో మూతపడిన చరిత్ర కలిగిన పాఠశాలను అధునాతన టెక్నాలజీతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దామన్నారు. ప్రస్తుతం 85 శాతం పనులు పూర్తయ్యాయని మిగిలిన 15 శాతం పనులు కూడా పూర్తి చేసి మరో వారంలో వీఆర్ హై స్కూల్లో విద్యార్థులకు ప్రవేశం కల్పించబోతున్నట్లు మంత్రి చెప్పారు. నెల్లూరు కార్పొరేషన్ పరిధిలోని 1000 మంది విద్యార్థులకు నాణ్యమైన అధునాతన టెక్నాలజీతో కూడిన విద్యను అందించనున్నట్లు తెలిపారు. విద్యతోపాటు విద్యార్థులకు ఉదయం టిఫిన్ మధ్యాహ్నం భోజనం సాయంత్రం స్నాక్స్ ఇవ్వబోతున్నామన్నారు. అదేవిధంగా విద్యార్థులకు నాణ్యమైన విద్య మానసిక ఉల్లాసంకోసం క్రీడలు సమకాలికంగా ఉంటాయని తెలిపారు. వీటితోపాటు ఉచితంగా రవాణా సౌకర్యం కూడా ఉంటుందన్నారు. రానున్న ఏడాది 2000 మంది పేద విద్యార్థులకు వీఆర్ హై స్కూల్లో ప్రవేశం కల్పించనున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. దల నిరుపేద తల్లిదండ్రుల కలలను నెరవేర్చేలా వ్యూహాత్మకంగా ప్రణాళికలు చేసినట్లు తెలిపారు. వీఆర్ హై స్కూల్ ప్రారంభోత్సవం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా నిర్వహించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా భగత్ సింగ్ కాలనీలో 1400 కుటుంబాలకు పట్టాలు పంపిణీ, స్మార్ట్ సిటీ కింద 163 మందికి షాపింగ్ కాంప్లెక్స్ మంజూరు ప్రక్రియ కూడా లాంచనంగా ఉంటుందని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ ప్రెసిడెంట్లు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



# ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడులు



ప్రపంచవ్యాప్తంగా మళ్లీ యుద్ధ భయాందోళనలు మొదలయ్యాయి. శనివారం తెల్లవారుజామున మిడిల్ ఈస్ట్‌లో చోటుచేసుకున్న దాడులు ఈ ప్రశ్నను మళ్లీ వెలుగులోకి తెచ్చాయి. ఇజ్రాయెల్ నిర్వహించిన దాడుల్లో మరో ఇద్దరు ప్రముఖ ఇరాన్ జనరల్స్ మృతిచెందారు.

**మరో యుద్ధం తప్పదా..**

ప్రపంచవ్యాప్తంగా మరో యుద్ధం జరుగబోతుందా? అంటే ఔననే అనిపిస్తుంది. ఎందుకంటే మిడిల్ ఈస్ట్‌లో శనివారం తెల్లవారుజామున జరిగిన దాడులు ప్రస్తుతం ఉత్కంఠ రేపుతున్నాయి. ఇజ్రాయెల్ నిర్వహించిన భీకర వైమానిక దాడుల్లో మరో ఇద్దరు టాప్ ఇరానియన్ జనరల్స్ ప్రాణాలు కోల్పోయారు. మరో వైపు టెల్ అవీవ్, జెరూసలేం నగరాల్లో భారీ పేలుళ్లు సంభవించాయి. ఇదంతా ఇరాన్ చేపట్టిన ఆపరేషన్ ట్రూ ప్రామిస్‌కి బదులుగా ఇజ్రాయెల్ ప్రారంభించిన ప్రతీకార దాడుల ఫలితమని చెప్పుకోవచ్చు.

**ఇరాన్ టాప్ కమాండర్లకు వీడ్కోలు**

ఈసారి ప్రాణాలు కోల్పోయిన వారు సాధారణ ప్రజలు కాదు. ఇరాన్ సైనిక ఇంటెలిజెన్స్ విభాగానికి డిప్యూటీ చీఫ్ అయిన జనరల్ గోలంరెజా మెహ్రాబీ,

**◆ మరో ఇద్దరు టాప్ జనరల్ మృతి**

అలాగే ఆపరేషన్స్ విభాగ డిప్యూటీ హెడ్ అయిన జనరల్ మెహ్దీ రబ్బానీ. వీరిద్దరూ ఇజ్రాయెల్ బాంబు దాడులకు బలయ్యారు. ఇరాన్ ప్రభుత్వ మీడియా ఈ వార్తను ధ్రువీకరించింది. దీంతోపాటు ప్రపంచాన్ని కలవరపెడుతున్న ఫోర్డో అణు కేంద్రానికి సైతం నష్టం జరిగినట్లు ఇరాన్ అణుశక్తి సంస్థ అధికార ప్రతినిధి తెలిపారు.

**అణుశక్తిపై దాడి టార్గెట్**

ఇజ్రాయెల్ దాడిలో అణుశక్తి కేంద్రం టార్గెట్ కావడం ఆ దేశ ఉద్దేశాన్ని స్పష్టం చేస్తోంది. ఫోర్డో సైట్‌లో కొన్ని ప్రాంతాలకు మాత్రమే స్వల్ప నష్టం జరిగిందని, ఇప్పటికే చాలా పరికరాలను అక్కడి నుంచి తరలించామని ఇరాన్ తెలిపింది. అయితే ఈ ప్రాంతంలో భవిష్యత్‌లో మరిన్ని దాడులు జరగవచ్చని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇజ్రాయెల్ చేపట్టిన ఆపరేషన్ రైజింగ్ లయన్ పెద్దఎత్తున ప్రభావాన్ని చూపించింది. మొదటి విడత దాడిలో 78 మందికి పైగా మృతిచెందారు. వీరిలో ఎక్కువ మంది సాధారణ పౌరులున్నారు. దీంతో పాటు 300 మందికి పైగా గాయపడ్డారు.

**ఇజ్రాయెల్ ప్రధాని ఏమన్నారంటే..**

టెహ్రాన్ నగరంపై మూడోసారి బాంబుల వర్షం కురిపించిన ఇజ్రాయెల్, ఈ దాడిలో మెహ్రాబాద్ విమానాశ్రయాన్ని కూడా లక్ష్యంగా చేసుకుంది. అక్కడ భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఇరాన్ ఆపరేషన్ ట్రూ ప్రామిస్ పేరుతో చేపట్టిన భారీ క్షిపణుల దాడిలో ముగ్గురు ఇజ్రాయెల్ పౌరులు మరణించారు. 34 మందికి పైగా గాయపడ్డారు.

ఐరన్ డోమ్ డిఫెన్స్ సిస్టమ్‌ను ఛేదించిన ఈ దాడి ఇరాన్ సాంకేతిక సామర్థ్యాన్ని వెల్లడించింది. ఈ దాడులపై స్పందించిన ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నేతన్యాహూ ఇది కేవలం ఆరంభం మాత్రమేనని అన్నారు. ఇరాన్ అణుశక్తిని నిర్మూలించే వరకు మేము ఆగబోమన్నారు. ఈ వ్యాఖ్యలు మిడిల్ ఈస్ట్‌లో ఉద్రిక్తతలు మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు స్పష్టమవుతోంది.

## ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధం..




ఇజ్రాయెల్, ఇరాన్ దేశాల మధ్య తీవ్ర స్థాయిలో యుద్ధం నడుస్తోంది. రెండు దేశాలు మిస్సైల్స్, డ్రోన్లతో దాడులు చేసుకుంటున్నాయి. శుక్రవారం ఉదయం ఇరాన్ న్యూక్లియర్ సైట్లపై.. మిలటరీ బేస్‌లపై ఇజ్రాయెల్ వైమానిక దాడులు చేసింది. నతాంజ్ న్యూక్లియర్ సైట్‌ను ధ్వంసం చేసింది. ఈ నేపథ్యంలోనే ది ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ తమ అఫిషియల్ ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు పెట్టింది. దాడుల గురించి స్పందిస్తూ.. 'ఇరాన్ ఈ ప్రపంచానికి ప్రమాదం. ఇజ్రాయెల్ దాని అంతిమ లక్ష్యం కాదు.. అది ఆరంభం మాత్రమే. మాకు ఇది తప్ప వేరే దారి లేదు' అని పేర్కొంది. ఓ మ్యాప్‌ను ఆ పోస్టులో షేర్ చేసింది. అయితే, ఆ మ్యాప్ ఇజ్రాయెల్‌ను విమర్శల పాలు చేసింది. ఆ మ్యాప్‌లో జమ్మూకాశ్మీర్ పాకిస్తాన్‌లో భాగం అన్నట్లుగా ఉంది. దీంతో భారత నెటిజన్లు ఇజ్రాయెల్ ఆర్మీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ పోస్టుపై మండిపడుతూ కామెంట్లు చేయటం మొదలెట్టారు. ఇజ్రాయెల్ అధినేత నెతన్యాహూనూ సైతం ట్యాగ్ చేస్తూ పోస్టులు పెట్టారు. దీంతో ఇజ్రాయెల్ ఆర్మీకి తాము చేసిన తప్పేంటో అర్థం అయింది. పొరపాటు జరిగిందని గుర్తించిన వెంటనే

**ఇండియన్స్‌కు ఇజ్రాయెల్ క్షమాపణలు**

దిద్దుబాటు చర్యలు మొదలుపెట్టింది. క్షమాపణలు చెబుతూ మరో పోస్టు పెట్టింది. ఆ ట్వీట్‌లో 'ఈ పోస్టు కేవలం ఆ ప్రాంతాలకు సంబంధించిన ఉదాహరణ మాత్రమే. సరిహద్దుల్ని చక్కగా చూపించటంలో ఈ మ్యాప్ ఫెయిల్ అయింది. ఈ ఫొటో వల్ల ఏదైనా ఇబ్బంది కలిగి ఉంటే మమ్మల్ని క్షమించండి' అని పేర్కొంది. దీంతో ఇండియన్స్ కాస్త శాంతించారు. 'ఈ సారి సరైన మ్యాప్‌ను పోస్టు చేయండి. మేము మీకు మద్దతుగా ఎప్పుడూ ఉంటాం' అంటూ ఓ వ్యక్తి కామెంట్ పెట్టాడు. కాగా, ఇరాన్ చాలా ఏళ్ల నుంచి అణు బాంబులు తయారు చేయాలని చూస్తోంది. ఇందుకోసం బాగా శ్రమిస్తోంది. అయితే, ఇరాన్ అణు బాంబులు తయారు చేస్తే తమకు తీవ్ర నష్టం తప్పదని ఇజ్రాయెల్ భావిస్తోంది. అందుకే నిన్న ఇరాన్‌లోని న్యూక్లియర్ సైట్లపై దాడులు చేసింది.

## ఇరాన్‌కు ట్రంప్ వార్నింగ్..

**ఇజ్రాయెల్ దాడులు అద్భుతమని ప్రశంస**



న్యూయార్క్: ఇరాన్‌పై ఇజ్రాయెల్ పెద్దఎత్తున దాడులకు దిగడాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్వాగతించారు. అద్భుతమైన దాడులు చేస్తోందంటూ ప్రశంసించారు. ఇదే సమయంలో ఇరాన్‌కు తీవ్ర హెచ్చరికలు చేశారు ట్రంప్. ఇప్పటికైనా మించిపోయిందేమీ లేదని, అమెరికాతో అణు ఒప్పందం చేసుకోవాలని ఆ దేశానికి సూచించారు. పరిస్థితి చేయిదాటి పోకుండా తక్షణమే తమతో చర్చలు జరపాలని సోషల్ మీడియా వేదికగా ట్రంప్ పేర్కొన్నారు. అణు ఒప్పందంపై తమతో చర్చించేందుకు ఇరాన్‌కు చాలా అవకాశాలు ఇచ్చామని, అయినా టెహ్రాన్ అంగీకరించలేదని ట్రంప్ ఒక ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. ఇజ్రాయెల్ దాడులను ప్రస్తావిస్తూ అద్భుతమైన దాడులు జరిగాయని, మరిన్ని బలమైన దాడులు పొంచి ఉన్నాయని ఇరాన్‌ను హెచ్చరించారు. దాడుల్లో అమెరికా ప్రమేయం ఉందా? అని అడిగినప్పుడు, దానిపై తాను వ్యాఖ్యానించేది లేదని సమాధానమిచ్చారు. మారణాయుధాలు ఎలా ఉపయోగించాలో ఇజ్రాయెల్‌కు బాగా తెలుసునని, పరిస్థితులు చేయి దాటకుండానే అమెరికాతో ఇరాన్ ఒప్పందం చేసుకోవాలని ట్రంప్ సూచించారు. ఆ పని చేస్తే ఇకముందు మరణాలు, విధ్వంసాలు ఉండవని చెప్పారు. ఇరాన్ అణు లక్ష్యాలను టార్గెట్‌గా చేసుకుని 'ఆపరేషన్ రైజింగ్ లయన్' పేరుతో ఇజ్రాయెల్ గురు, శుక్రవారాల్లో భీకర దాడులకు దిగింది. తమపై ఇరాన్ 100 డ్రోన్లు ప్రయోగించిందని, వాటిని కూల్చివేయడంతోపాటు ఇరాన్ మిలటరీ, న్యూక్లియర్ స్థావరాలపై విరుచుకుపడినట్టు ప్రకటించింది. కాగా, ఇజ్రాయెల్ చర్యలను ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా ఖమేనీ తీవ్రంగా ఖండించారు. జనావాసాలను కూడా విడిచిపెట్టకుండా తమ దేశంపై పంజా విసిరిన ఇజ్రాయెల్‌కు తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు. ఈ దాడుల్లో మహిళలు, చిన్నారులతో సహా పలువురు పౌరులు మృతిచెందారని, కనీసం 95 మంది గాయపడ్డారని టెహ్రాన్ ప్రకటించింది.

## ఆరుగురు న్యూక్లియర్ సైంటిస్టుల మృతి



జెరూసలెం: పశ్చిమాసియా మరోసారి రగులుతోంది. ఇరాన్ రాజధాని టెహ్రాన్‌పై ఇజ్రాయెల్ భీకరంగా విరుచుపడింది. ఇరాన్ న్యూక్లియర్, మిలటరీ స్థావరాలపై శుక్రవారం జరిపిన దాడుల్లో ఆ దేశానికి చెందిన ఆరుగురు ప్రముఖ అణ్వస్త్ర శాస్త్రజ్ఞులు మరణించగా.. పలువురు మిలటరీ సీనియర్ నేతలు గాయపడ్డారు. 'రైజింగ్ లయన్' పేరుతో ఇజ్రాయెల్ జరిపిన ఈ దాడి ఇటీవల కాలంలో ఇరాన్ న్యూక్లియర్ ప్రోగ్రామ్‌పై జరిగిన అతిపెద్ద దాడిగా గుర్తించారు.

**బహుళ లక్ష్యాలపై గురి**

ఇరాన్ బలగాలు, మిలటరీ నాయకత్వాన్ని లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ వరుస దాడులు జరిపింది. టెహ్రాన్‌లోని నాటాన్స్ యురేనియం ఎన్‌రిచ్‌మెంట్ కేంద్రంతో పాటు పలు మిలటరీ స్థావరాలపై ఈ దాడులు జరిగాయి. ఈ దాడులను ఇజ్రాయెల్ ప్రభుత్వం సమర్థించుకుంది. ఇరాన్

**◉ ఇజ్రాయెల్ దాడుల ఫలితం**

అణ్వస్త్రాలను సేకరించకుండా నిరోధించేందుకే ముందస్తు చర్యగా ఈ ఆపరేషన్ నిర్వహించినట్టు ఇజ్రాయెల్ ప్రకటించింది.

**దాడుల్లో మరణించిన శాస్త్రవేత్తలు వీరే**

ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో మరణించిన ఇరాన్ న్యూక్లియర్ సైంటిస్టుల్లో ఫోరోదూన్ అబ్బాసీ.. ఇరాన్ ఆటమిక్ ఎనర్జీ ఆర్గనేజేషన్ మాజీ అధిపతిగా ఉన్నారు. అలాగే పార్లమెంటు సభ్యుడు కూడా. మహమ్మద్ మెహదీ టెహ్రాంచి అనే సైంటిస్ట్ సైద్ధాంతిక భౌతిక శాస్త్రవేత్త. షహీద్ బెహెష్టీ యూనివర్శిటీ కులపతిగా పనిచేశారు. అబ్దుల్ హమీద్ జోల్ఫఘరి అనే శాస్త్రవేత్త న్యూక్లియర్ సైంటిస్ట్‌గా ఉన్నారు. సయాసైయద్ ఫఖి న్యూక్లియర్ శాస్త్రవేత్తగా పని చేస్తున్నారు. మరో న్యూక్లియర్ శాస్త్రవేత్త మత్లాబి జదే. వీరంతా ఇరాన్ న్యూక్లియర్ ప్రోగ్రాం, బాలిస్టిక్ మిసైల్ కార్యకలాపాల్లో ప్రమేయం ఉన్నట్టుగా యూఎన్ భద్రతా మండలి తీర్మాన జాబితాలో ఉంది.

## ఇరాన్‌పై దాడులు..మంటల్లో భవనాలు

ఇజ్రాయెల్ శుక్రవారం (జూన్ 13, 2025న) రైజింగ్ లయన్ పేరుతో ఇరాన్‌పై భారీ దాడులు నిర్వహించింది. ఈ దాడుల్లో దాదాపు 200 ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు 100కి పైగా లక్ష్యాలపై విరుచుకుపడ్డాయి. వీటిలో నతాంజ్ అణు కేంద్రం, ఖోర్రమాబాద్, ఖొండాబ్, తాబ్రిజ్ వంటి కీలక సైనిక, అణు సదుపాయాల ప్రాంతాలు ఉన్నాయి. ఈ దాడిలో ఇరాన్ సైనిక అధికారి మేజర్ జనరల్ హుస్సేన్ సలామీ, మేజర్ జనరల్ మొహమ్మద్ బాగెరీ, ప్రముఖ అణు శాస్త్రవేత్తలు ఫెరేయ్డూన్ అబ్బాసీ, మొహమ్మద్ మెహ్దీ తెహ్రాంచి సహా పలువురు మరణించారు.

**దాడి కారణాలు, లక్ష్యాలు**

ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ ప్రకారం ఈ దాడులు ఇరాన్ అణుశక్తిని అడ్డుకోవడానికి చేపట్టిన చర్యగా చెబుతున్నారు. ఇరాన్ 60 శాతం శుద్ధి చేసిన యురేనియం నిల్వలను కలిగి ఉంది. అంతేకాకుండా ఇరాన్ అణు ఒప్పందాలకు విరుద్ధంగా వ్యవహరించిందని ఐఏఈఏ ఇటీవల ప్రకటించడంతో, ఇజ్రాయెల్ ఈ దాడిని అత్యవసర చర్యగా భావించింది. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ ఈ దాడులు ఇరాన్ అణుశక్తిని అడ్డుకోవడానికి కొనసాగుతాయని ప్రకటించారు. ఇరాన్ ఈ దాడులను తీవ్రంగా ఖండిస్తూ, ప్రతిస్పందన చర్యలు చేపడతామని ప్రకటించింది. ఈ పరిణామాలు మిడిల్ ఈస్ట్‌లో మరింత ఉద్రిక్తతలకు దారితీస్తాయని అంతర్జాతీయ నిపుణులు భావిస్తున్నారు.

# ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడులు



ప్రపంచవ్యాప్తంగా మళ్లీ యుద్ధ భయాందోళనలు మొదలయ్యాయి. శనివారం తెల్లవారుజామున మిడిల్ ఈస్ట్‌లో చోటుచేసుకున్న దాడులు ఈ ప్రశ్నను మళ్లీ వెలుగులోకి తెచ్చాయి. ఇజ్రాయెల్ నిర్వహించిన దాడుల్లో మరో ఇద్దరు ప్రముఖ ఇరాన్ జనరల్స్ మృతిచెందారు.

**మరో యుద్ధం తప్పదా..**

ప్రపంచవ్యాప్తంగా మరో యుద్ధం జరుగబోతుందా? అంటే ఔననే అనిపిస్తుంది. ఎందుకంటే మిడిల్ ఈస్ట్‌లో శనివారం తెల్లవారుజామున జరిగిన దాడులు ప్రస్తుతం ఉత్కంఠ రేపుతున్నాయి. ఇజ్రాయెల్ నిర్వహించిన భీకర వైమానిక దాడుల్లో మరో ఇద్దరు టాప్ ఇరానియన్ జనరల్స్ ప్రాణాలు కోల్పోయారు. మరో వైపు టెల్ అవీవ్, జెరూసలేం నగరాల్లో భారీ పేలుళు సంభవించాయి. ఇదంతా ఇరాన్ చేపట్టిన ఆపరేషన్ ట్రూ ప్రామిస్‌కి బదులుగా ఇజ్రాయెల్ ప్రారంభించిన ప్రతీకార దాడుల ఫలితమని చెప్పుకోవచ్చు.

**ఇరాన్ టాప్ కమాండర్లకు వీడ్కోలు**

ఈసారి ప్రాణాలు కోల్పోయిన వారు సాధారణ ప్రజలు కాదు. ఇరాన్ సైనిక ఇంటెలిజెన్స్ విభాగానికి డిప్యూటీ చీఫ్ అయిన జనరల్ గోలంరెజా మెహ్రాబీ,

**◆ మరో ఇద్దరు టాప్ జనరల్ మృతి**

అలాగే ఆపరేషన్స్ విభాగ డిప్యూటీ హెడ్ అయిన జనరల్ మెహ్దీ రబ్బానీ. వీరిద్దరూ ఇజ్రాయెల్ బాంబు దాడులకు బలయ్యారు. ఇరాన్ ప్రభుత్వ మీడియా ఈ వార్తను ధ్రువీకరించింది. దీంతోపాటు ప్రపంచాన్ని కలవరపెడుతున్న ఫోర్డో అణు కేంద్రానికి సైతం నష్టం జరిగినట్లు ఇరాన్ అణుశక్తి సంస్థ అధికార ప్రతినిధి తెలిపారు.

**అణుశక్తిపై దాడి టార్గెట్**

ఇజ్రాయెల్ దాడిలో అణుశక్తి కేంద్రం టార్గెట్ కావడం ఆ దేశ ఉద్దేశాన్ని స్పష్టం చేస్తోంది. ఫోర్డో సైట్‌లో కొన్ని ప్రాంతాలకు మాత్రమే స్వల్ప నష్టం జరిగిందని, ఇప్పటికే చాలా పరికరాలను అక్కడి నుంచి తరలించామని ఇరాన్ తెలిపింది. అయితే ఈ ప్రాంతంలో భవిష్యత్‌లో మరిన్ని దాడులు జరగవచ్చని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇజ్రాయెల్ చేపట్టిన ఆపరేషన్ రైజింగ్ లయన్ పెద్దఎత్తున ప్రభావాన్ని చూపించింది. మొదటి విడత దాడిలో 78 మందికి పైగా మృతిచెందారు. వీరిలో ఎక్కువ మంది సాధారణ పౌరులున్నారు. దీంతో పాటు 300 మందికి పైగా గాయపడ్డారు.

**ఇజ్రాయెల్ ప్రధాని ఏమన్నారంటే..**

టెహ్రాన్ నగరంపై మూడోసారి బాంబుల వర్షం కురిపించిన ఇజ్రాయెల్, ఈ దాడిలో మెహ్రాబాద్ విమానాశ్రయాన్ని కూడా లక్ష్యంగా చేసుకుంది. అక్కడ భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఇరాన్ ఆపరేషన్ ట్రూ ప్రామిస్ పేరుతో చేపట్టిన భారీ క్షిపణుల దాడిలో ముగ్గురు ఇజ్రాయెల్ పౌరులు మరణించారు. 34 మందికి పైగా గాయపడ్డారు.

ఐరన్ డోమ్ డిఫెన్స్ సిస్టమ్‌ను ఛేదించిన ఈ దాడి ఇరాన్ సాంకేతిక సామర్థ్యాన్ని వెల్లడించింది. ఈ దాడులపై స్పందించిన ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నేతన్యాహూ ఇది కేవలం ఆరంభం మాత్రమేనని అన్నారు. ఇరాన్ అణుశక్తిని నిర్మూలించే వరకు మేము ఆగబోమన్నారు. ఈ వ్యాఖ్యలు మిడిల్ ఈస్ట్‌లో ఉద్రిక్తతలు మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు స్పష్టమవుతోంది.

# ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధం..




ఇజ్రాయెల్, ఇరాన్ దేశాల మధ్య తీవ్ర స్థాయిలో యుద్ధం నడుస్తోంది. రెండు దేశాలు మిస్సైల్స్, డ్రోన్లతో దాడులు చేసుకుంటున్నాయి. శుక్రవారం ఉదయం ఇరాన్ న్యూక్లియర్ సైట్లపై.. మిలటరీ బేస్‌లపై ఇజ్రాయెల్ వైమానిక దాడులు చేసింది. నతాంజ్ న్యూక్లియర్ సైట్‌ను ధ్వంసం చేసింది. ఈ నేపథ్యంలోనే ది ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ తమ అఫిషియల్ ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు పెట్టింది. దాడుల గురించి స్పందిస్తూ.. 'ఇరాన్ ఈ ప్రపంచానికి ప్రమాదం. ఇజ్రాయెల్ దాని అంతిమ లక్ష్యం కాదు.. అది ఆరంభం మాత్రమే. మాకు ఇది తప్ప వేరే దారి లేదు' అని పేర్కొంది. ఓ మ్యాప్‌ను ఆ పోస్టులో షేర్ చేసింది. అయితే, ఆ మ్యాప్ ఇజ్రాయెల్‌ను విమర్శల పాలు చేసింది. ఆ మ్యాప్‌లో జమ్మూకాశ్మీర్ పాకిస్తాన్‌లో భాగం అన్నట్లుగా ఉంది. దీంతో భారత నెటిజన్లు ఇజ్రా యెల్ ఆర్మీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ పోస్టుపై మండిపడుతూ కామెంట్లు చేయటం మొదలెట్టారు. ఇజ్రాయెల్ అధినేత నెతన్యాహూనూ సైతం ట్యాగ్ చేస్తూ పోస్టులు పెట్టారు. దీంతో ఇజ్రాయెల్ ఆర్మీకి తాము చేసిన తప్పేంటో అర్థం అయింది. పొరపాటు జరిగిందని గుర్తించిన వెంటనే

**ఇండియన్స్‌కు ఇజ్రాయెల్ క్షమాపణలు**

దిద్దుబాటు చర్యలు మొదలుపెట్టింది. క్షమాపణలు చెబుతూ మరో పోస్టు పెట్టింది. ఆ ట్వీట్‌లో 'ఈ పోస్టు కేవలం ఆ ప్రాంతా లకు సంబంధించిన ఉదాహరణ మాత్రమే. సరిహద్దుల్ని చక్కగా చూపించటంలో ఈ మ్యాప్ ఫెయిల్ అయింది. ఈ ఫొటో వల్ల ఏదైనా ఇబ్బంది కలిగి ఉంటే మమ్మల్ని క్షమించండి' అని పేర్కొంది. దీంతో ఇండియన్స్ కాస్త శాంతించారు. 'ఈ సారి సరైన మ్యాప్‌ను పోస్టు చేయండి. మేము మీకు మద్దతుగా ఎప్పుడూ ఉంటాం' అంటూ ఓ వ్యక్తి కామెంట్ పెట్టాడు. కాగా, ఇరాన్ చాలా ఏళ్ల నుంచి అణు బాంబులు తయారు చేయాలని చూస్తోంది. ఇందుకోసం బాగా శ్రమిస్తోంది. అయితే, ఇరాన్ అణు బాంబులు తయారు చేస్తే తమకు తీవ్ర నష్టం తప్పదని ఇజ్రాయెల్ భావిస్తోంది. అందుకే నిన్న ఇరాన్‌లోని న్యూక్లియర్ సైట్లపై దాడులు చేసింది.

# ఆరుగురు న్యూక్లియర్ సైంటిస్టుల మృతి



జెరూసలెం: పశ్చిమాసియా మరోసారి రగులుతోంది. ఇరాన్ రాజధాని టెహ్రాన్‌పై ఇజ్రాయెల్ భీకరంగా విరుచుపడింది. ఇరాన్ న్యూక్లియర్, మిలటరీ స్థావరాలపై శుక్రవారం జరిపిన దాడుల్లో ఆ దేశానికి చెందిన ఆరుగురు ప్రముఖ అణ్వస్త్ర శాస్త్రజ్ఞులు మరణించగా.. పలువురు మిలటరీ సీనియర్ నేతలు గాయపడ్డారు. 'రైజింగ్ లయన్' పేరుతో ఇజ్రాయెల్ జరిపిన ఈ దాడి ఇటవల కాలంలో ఇరాన్ న్యూక్లియర్ ప్రోగ్రామ్‌పై జరిగిన అతిపెద్ద దాడిగా గుర్తించారు.

**బహుళ లక్ష్యాలపై గురి**

ఇరాన్ బలగాలు, మిలటరీ నాయకత్వాన్ని లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ వరుస దాడులు జరిపింది. టెహ్రాన్‌లోని నాటాన్స్ యురేనియం ఎన్‌రిచ్‌మెంట్ కేంద్రంతో పాటు పలు మిలటరీ స్థావరాలపై ఈ దాడులు జరిగాయి. ఈ దాడులను ఇజ్రాయెల్ ప్రభుత్వం సమర్థించుకుంది. ఇరాన్

**⓪ ఇజ్రాయెల్ దాడుల ఫలితం**

అణ్వస్త్రాలను సేకరించకుండా నిరోధించేందుకే ముందస్తు చర్యగా ఈ ఆపరేషన్ నిర్వహించినట్టు ఇజ్రాయెల్ ప్రకటించింది.

**దాడుల్లో మరణించిన శాస్త్రవేత్తలు వీరే**

ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో మరణించిన ఇరాన్ న్యూక్లియర్ సైంటిస్టుల్లో ఫోరోదూన్ అబ్బాసీ.. ఇరాన్ ఆటమిక్ ఎనర్జీ ఆర్గనేజేష్ మాజీ అధిపతిగా ఉన్నారు. అలాగే పార్లమెంటు సభ్యుడు కూడా. మహమ్మద్ మెహదీ టెహ్రాంచి అనే సైంటిస్ట్ సైద్ధాంతిక భౌతక శాస్త్రవేత్త. షహీద్ బెహెష్టీ యూనివర్సిటీ కులపతిగా పనిచేశారు. అబ్దుల్ హమీద్ జోల్ఫఘరి అనే శాస్త్రవేత్త న్యూక్లియర్ సైంటిస్ట్‌గా ఉన్నారు. సయూ సైయద్ ఫఖి న్యూక్లియర్ శాస్త్రవేత్తగా పని చేస్తున్నారు. మరో న్యూక్లియర్ శాస్త్రవేత్త మత్లాబి జడే. వీరంతా ఇరాన్ న్యూక్లియర్ ప్రోగ్రాం, బాలిస్టిక్ మిసైల్ కార్యకలాపాల్లో ప్రమేయం ఉన్నట్టుగా యూఎన్ భద్రతా మండలి తీర్మాన జాబితాలో ఉంది.

# ఇరాన్‌కు ట్రంప్ వార్నింగ్..

## ఇజ్రాయెల్ దాడులు అద్భుతమని ప్రశంస



న్యూయార్క్: ఇరాన్‌పై ఇజ్రాయెల్ పెద్దఎత్తున దాడులకు దిగడాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్వాగతించారు. అద్భుతమైన దాడులు చేస్తోందంటూ ప్రశంసించారు. ఇదే సమయంలో ఇరాన్‌కు తీవ్ర హెచ్చరికలు చేశారు ట్రంప్. ఇప్పటికైనా మించిపోయిందేమీ లేదని, అమెరికాతో అణు ఒప్పందం చేసుకోవాలని ఆ దేశానికి సూచించారు. పరిస్థితి చేయిదాటి పోకుండా తక్షణమే తమతో చర్చలు జరపాలని సోషల్ మీడియా వేదికగా ట్రంప్ పేర్కొన్నారు. అణు ఒప్పందంపై తమతో చర్చించేందుకు ఇరాన్‌కు చాలా అవకాశాలు ఇచ్చామని, అయినా టెహ్రాన్ అంగీకరించలేదని ట్రంప్ ఒక ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. ఇజ్రాయెల్ దాడులను ప్రస్తావిస్తూ అద్భుతమైన దాడులు జరిగాయని, మరిన్ని బలమైన దాడులు పొంచి ఉన్నాయని ఇరాన్‌ను హెచ్చరించారు. దాడుల్లో అమెరికా ప్రమేయం ఉందా? అని అడిగినప్పుడు, దానిపై తాను వ్యాఖ్యానించేది లేదని సమాధానమిచ్చారు. మారణాయుధాలు ఎలా ఉపయోగించాలో ఇజ్రాయెల్‌కు బాగా తెలుసునని, పరిస్థితులు చేయి దాటకుండానే అమెరికాతో ఇరాన్ ఒప్పందం చేసుకోవాలని ట్రంప్ సూచించారు. ఆ పని చేస్తే ఇకముందు మరణాలు, విధ్వంసాలు ఉండవని చెప్పారు. ఇరాన్ అణు లక్ష్యాలను టార్గెట్‌గా చేసుకుని 'ఆపరేషన్ రైజింగ్ లయన్' పేరుతో ఇజ్రాయెల్ గురు, శుక్రవారాల్లో భీకర దాడులకు దిగింది. తమపై ఇరాన్ 100 డ్రోన్లు ప్రయోగించిందని, వాటిని కూల్చివేయడంతోపాటు ఇరాన్ మిలటరీ, న్యూక్లియర్ స్థావరాలపై విరుచుకుపడినట్టు ప్రకటించింది. కాగా, ఇజ్రాయెల్ చర్యలను ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా ఖొమేని తీవ్రంగా ఖండించారు. జనావాసాలను కూడా విడిచిపెట్టకుండా తమ దేశంపై పంజా విసిరిసిన ఇజ్రాయెల్‌కు తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు. ఈ దాడుల్లో మహిళలు, చిన్నారులతో సహా పలువురు పౌరులు మృతిచెందారని, కనీసం 95 మంది గాయపడ్డారని టెహ్రాన్ ప్రకటించింది.

# ఇరాన్‌పై దాడులు..మంటల్లో భవనాలు

ఇజ్రాయెల్ శుక్రవారం (జూన్ 13, 2025న) రైజింగ్ లయన్ పేరుతో ఇరాన్‌పై భారీ దాడులు నిర్వహించింది. ఈ దాడుల్లో దాదాపు 200 ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు 100కి పైగా లక్ష్యాలపై విరుచుకుపడ్డాయి. వీటిలో నతాంజ్ అణు కేంద్రం, ఖోర్రమాబాద్, ఖొండాబ్, తాబ్రిజ్ వంటి కీలక సైనిక, అణు సదుపాయాల ప్రాంతాలు ఉన్నాయి. ఈ దాడిలో ఇరాన్ సైనిక అధికారి మేజర్ జనరల్ హుస్సేన్ సలామీ, మేజర్ జనరల్ మొహమ్మద్ బాగెరీ, ప్రముఖ అణు శాస్త్రవేత్తలు ఫెరేయ్దూన్ అబ్బాసీ, మొహమ్మద్ మెహ్దీ తేహ్రాంచి సహా పలువురు మరణించారు.

## దాడి కారణాలు, లక్ష్యాలు

ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ ప్రకారం ఈ దాడులు ఇరాన్ అణుశక్తిని అడ్డుకోవడానికి చేపట్టిన చర్యగా చెబుతున్నారు. ఇరాన్ 60 శాతం శుద్ధి చేసిన యురేనియం నిల్వలను కలిగి ఉంది. అంతేకాకుండా ఇరాన్ అణు ఒప్పందాలకు విరుద్ధంగా వ్యవహరించిందని ఐఏఈఏ ఇటీవల ప్రకటించడంతో, ఇజ్రాయెల్ ఈ దాడిని అత్యవసర చర్యగా భావించింది. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ ఈ దాడులు ఇరాన్ అణుశక్తిని అడ్డుకోవడానికి కొనసాగుతాయని ప్రకటించారు. ఇరాన్ ఈ దాడులను తీవ్రంగా ఖండిస్తూ, ప్రతిస్పందన చర్యలను చేపడతామని ప్రకటించింది. ఈ పరిణామాలు మిడిల్ ఈస్ట్‌లో మరింత ఉద్రిక్తతలకు దారితీస్తాయని అంతర్జాతీయ నిపుణులు భావిస్తున్నారు.

## 27 ఏళ్ల నిరీక్షణకు తెర!

# డబ్ల్యూటీసీ విజేత సౌతాఫ్రికా..

### ఆస్ట్రేలియాపై అఖండ విజయం - సెంచరీతో చెలరేగిన మార్క్రమ్




27 ఏళ్ల నిరీక్షణకు తెరపడింది.. ఐసీసీ టైటిల్ నిర్వేదనకు ముగింపు లభించింది. ఐసీసీ టోర్నీ అనగానే పరాజయం తప్పా టైటిల్ ఎరుగని.. దురుదృష్టం తప్పా అదృష్టం ముఖం చూడని సౌతాఫ్రికాకు ఓ రోజొచ్చింది. ఎన్నో ఏళ్ల ఎదురు చూపులకు తెరపడింది. బలమైన ఆస్ట్రేలియాతో ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్లో గెలవాలనే కసితో ఆడిన సఫారీ జట్టు ఎట్టకేలకు విజయం సాధించింది. ఎయిడెన్ మార్క్‌రమ్ సెంచరీతో పాటు కెప్టెన్ బవుమా, బెడింగ్‌హమ్ విలువైన ఇన్నింగ్స్‌తో సౌతాఫ్రికా చిరస్మరణీయ విజయాన్నందుకుంది.

వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2023-25లో సౌతాఫ్రికా విజేతగా నిలిచింది. ప్రఖ్యాత లార్డ్స్ మైదానం వేదికగా శనివారం ముగిసిన ఫైనల్లో సమష్టిగా రాణించిన సౌతాఫ్రికా 5 వికెట్ల తేడాతో ఆస్ట్రేలియాను ఓడించింది. 213/2 ఓవర్ నైట్ స్కోర్‌తో నాలుగు రోజు ఆటను ప్రారంభించిన సౌతాఫ్రికా.. 83.4 ఓవర్లలో 5 వికెట్లకు 282 పరుగులు చేసి గెలుపొందింది. ఓవర్‌నైట్ బ్యాటర్ టెంబా బవుమా(134 బంతుల్లో 5 ఫోర్లతో 66) ఒకే ఒక్క పరుగు జోడించి వెనుదిరిగినా.. ట్రిస్టన్ స్టబ్స్(43 బంతుల్లో 8) నిరాశపర్చినా.. డేవిడ్ బెడింగ్‌హమ్(49 బంతుల్లో ఫోర్‌తో 21 నాటౌట్)తో కలిసి మార్క్‌రమ్(207 బంతుల్లో 14 ఫోర్లతో 136) జట్టును విజయం ముంగింట నిలబెట్టాడు. చివర్లో మార్క్‌రమ్ ఔటైనా.. వెర్రెన్నే(4 నాటౌట్)తో కలిసి బెడింగ్‌హమ్ విజయ లాంఛనాన్ని పూర్తి చేశాడు. ఆస్ట్రేలియా బౌలర్లలో మిచెల్ స్టార్క్ మూడు వికెట్లు తీయగా.. ప్యాట్ కమిన్స్, జోష్ హాజెల్‌వుడ్ చెరో వికెట్ పడగొట్టారు.

**చోకర్స్ కాదు.. విన్నర్స్**

1998 నాకౌట్ ట్రోఫీ విజయం తర్వాత సౌతాఫ్రికా గెలిచిన మరో ఐసీసీ టైటిల్ ఇదే కావడం విశేషం. క్రికెట్ చరిత్రలోనే సౌతాఫ్రికాకు ఇది రెండో ఐసీసీ టైటిల్ మాత్రమే. ప్రతీ టోర్నీలో అద్భుత ప్రదర్శనతో నాకౌట్ చేరడం.. కీలక మ్యాచ్‌లో తడబడి టోర్నీ నుంచి నిష్క్రమించడం సౌతాఫ్రికాకు అలవాటుగా మారింది. ఒకటా రెండా.. వన్డే ప్రపంచకప్‌లో 7 సార్లు.. టీ20 ప్రపంచకప్‌లో మూడు సార్లు, ఛాంపియన్స్ ట్రోఫీలో నాలుగు సార్లు సౌతాఫ్రికా ఖంగుతిన్నది. టీ20 ప్రపంచకప్ 2024 ఫైనల్లోనూ భారత్ చేతిలో సౌతాఫ్రికాకు నిరాశే ఎదురైంది. ఈ సారి మాత్రం ఆ తప్పు చేయకుండా సఫారీ టీమ్ టైటిల్‌ను ఒడిసిపట్టుకుంది. తమపై ఉన్న చోకర్స్ అనే ముద్రను చెరపేసుకుంది.

**శతకంతో గెలిపించిన మార్క్‌రమ్ మామ..**

ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌లో 212 పరుగులు చేసింది. స్మిత్(66), బ్యూ వెబ్‌స్టర్(72) హాఫ్ సెంచరీలతో రాణించగా.. రబడా(5/51) ఐదు వికెట్లతో సత్తా చాటాడు. అనంతరం సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 138 పరుగులకే కుప్పకూలింది. డేవిడ్ బెడింగ్‌హమ్(45) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ప్యాట్ కమిన్స్(6/28) సఫారీ పతనాన్ని శాసించింది. 74 పరుగుల ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆసీస్ 207 పరుగులు చేసింది. మిచెల్ స్టార్క్(58 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీతో రాణించాడు. కగిసో రబడా(4/59) నాలుగు వికెట్లు తీసాడు. 282 పరుగుల లక్ష్యఛేధనకు దిగిన సౌతాఫ్రికా.. మార్క్‌మర్ సెంచరీ, టెంబా బవుమా హాఫ్ సెంచరీతో లక్ష్యాన్ని ఛేధించింది. ఈ విజయంతో సౌతాఫ్రికా ఆటగాళ్లంతా కన్నీటి పర్యంతమయ్యారు.

**సంక్షిప్త స్కోర్లు:**

***ఆసీస్ తొలి ఇన్నింగ్స్: 212 ఆలౌట్***
***సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్: 138 ఆలౌట్***
***ఆసీస్ రెండో ఇన్నింగ్స్: 207 ఆలౌట్***
***సౌతాఫ్రికా రెండో ఇన్నింగ్స్: 83.4 ఓవర్లలో 282/5***

## చరిత్ర సృష్టించిన మార్క్రమ్ మామ..




సౌతాఫ్రికా స్టార్ బ్యాటర్ ఎయిడెన్ మార్క్రమ్ చరిత్ర సృష్టించాడు. ఐసీసీ డబ్ల్యూటీసీ ఫైనల్ చరిత్రలో నాలుగో ఇన్నింగ్స్‌లో సెంచరీ బాదిన తొలి బ్యాటర్‌గా మార్క్‌రమ్ నిలిచాడు. అంతేకాకుండా ఐసీసీ టోర్నీ ఫైనల్స్‌లో సౌతాఫ్రికా తరఫున సెంచరీ సాధించిన తొలి ఆటగాడిగా కూడా రికార్డ్ అందుకున్నాడు. లార్డ్స్ వేదికగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న ఫైనల్లో మార్క్‌రమ్(159 బంతుల్లో 11 ఫోర్లతో 102 బ్యాటింగ్) శతకంతో చెలరేగారు. ఈ సెంచరీతో పలు రికార్డ్స్‌ను తన పేరిట లిఖించుకున్నాడు.

**తొలి బ్యాటర్‌గా..**

డబ్ల్యూటీసీ ఫైనల్స్‌లో సెంచరీ సాధించిన మూడో బ్యాటర్ మార్క్‌రమ్ కాగా.. అతని కన్నా ముందు ట్రావిస్ హెడ్, స్టీవ్ స్మిత్ ఈ ఫీట్ సాధించారు. భారత్‌తో జరిగిన డబ్ల్యూటీసీ 2023 ఫైనల్‌లో ట్రావిస్ హెడ్(163), స్టీవ్ స్మిత్(121) సెంచరీలు అందుకున్నారు. అయితే ఈ ఇద్దరూ తొలి ఇన్నింగ్స్‌లోనే ఫీట్ సాధించారు. కానీ మార్క్‌రమ్ నాలుగో ఇన్నింగ్స్‌లో శతకం అందుకోవడం విశేషం.
తొలి ఇన్నింగ్స్‌లో డకౌట్ అయిన మార్క్‌రమ్.. రెండో ఇన్నింగ్స్‌లో శతకం సాధించడం ద్వారా మరో ఘనతను అందుకున్నాడు. లార్డ్స్ వేదికగా జరిగిన టెస్ట్‌లో డకౌట్ అవ్వడంతో పాటు సెంచరీ బాదిన 9వ బ్యాటర్‌గా మార్క్‌రమ్ నిలిచాడు. 1980 తర్వాత లార్డ్స్‌లో ఈ ఫీట్ సాధించిన మూడో బ్యాటర్‌గా నిలిచాడు. మార్క్‌రమ్ కంటే ముందు 2002లో మైకేల్ వాన్.. భారత్‌తో జరిగిన టెస్ట్‌లో ఈ ఫీట్ సాధించగా.. 2016లో పాకిస్థాన్ ప్లేయర్ మిస్బా ఉల్ హక్ ఈ ఘనతను అందుకున్నాడు.

**లార్డ్స్‌లో అరుదైన ఫీట్..**

ఓ టెస్ట్ మ్యాచ్‌లో సెంచరీతో పాటు వికెట్లు తీసిన నాలుగో సౌతాఫ్రికా క్రికెటర్‌గానూ మార్క్‌రమ్ గుర్తింపు పొందాడు. అతని కన్నాముందు బ్రూస్ మిచెల్, గ్రేమ్ పొలాక్, జాక్వస్ కల్లిస్ ఈ ఫీట్ సాధించారు. లార్డ్స్‌లో ఐసీసీ ఫైనల్‌లో సెంచరీ చేసిన మూడో ఆటగాడు: వెస్టిండీస్ దిగ్గజాలు క్లైవ్ లాయిడ్, వివ్ రిచర్డ్స్ తర్వాత లార్డ్స్ క్రికెట్ గ్రౌండ్‌లో ఐసీసీ ఫైనల్‌లో సెంచరీ నమోదు చేసిన మూడో బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు.
లార్డ్స్ వేదికగా జరిగిన ఐసీసీ ఫైనల్లో సెంచరీ చేసిన మూడో ఆటగాడిగానూ మార్క్‌రమ్ రికార్డ్ సాధించాడు. మార్క్‌రమ్ కంటే ముందు వెస్టిండీస్ దిగ్గజాలు క్లైవ్ లాయిడ్, వివ్ రిచర్డ్స్ తర్వాత లార్డ్స్ క్రికెట్ గ్రౌండ్ జరిగిన ఐసీసీ ఫైనల్స్‌లో సెంచరీ చేశారు.

**డివిలియర్స్ రికార్డ్ బ్రేక్..**

టెస్టుల్లో నాలుగో ఇన్నింగ్స్‌లో అత్యధిక సెంచరీలు చేసిన సౌతాఫ్రికా బ్యాటర్‌గా మార్క్‌రమ్ నిలిచాడు. ఈ క్రమంలో అతను ఏబీ డివిలియర్స్‌ను అధిగమించాడు. మార్క్‌రమ్ నాలుగో ఇన్నింగ్స్‌లో మూడు సెంచరీలు చేయగా.. డివిలియర్స్ 2 సెంచరీలు నమోదు చేశాడు. ఓవరాల్‌గా నాలుగో ఇన్నింగ్స్‌లో అత్యధిక సెంచరీలు చేసిన జాబితాలో సునీల్ గవాస్కర్, గ్రేమ్ స్మిత్‌లు ఉన్నారు. ఈ ఇద్దరు నాలుగు శతకాలు నమోదు చేశారు.

## ఇకపై అలా కుదరదు!

# బౌండరీలైన్ క్యాచ్‌ల్లో కొత్త రూల్

మెరిల్‌బోర్న్ క్రికెట్ క్లబ్ క్రికెట్‌లో కొత్త నిబంధన తీసుకురానునుంది. బౌండరీ లైన్ వద్ద ఫీల్డర్లు అందుకునే క్యాచ్‌ల్లో కీలక మార్పు చేసింది. ఈ కొత్త నిబంధనను ఈనెలలోనే అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ రూల్స్‌లో చేర్చనుంది. అయితే ఇది 2026 అక్టోబర్‌లో అమల్లోకి రానున్నట్లు ఎమ్‌సీసీ పేర్కొంది. దీంతో ఫీల్డర్లకు కొంత ఇబ్బంది కలిగే ఛాన్స్ ఉంది. మరి ఈ రూల్ ఏంటంటే?

ప్రస్తుతం క్రికెట్‌లో ఫీల్డర్లు, బౌండరీలైన్ దాటి బంతిని పట్టుకొని పలుమార్లు గాల్లోకి విసిరి, ఆ తర్వాత లైన్ లోపలకు వచ్చి క్యాచ్ పూర్తి చేస్తుంటారు. దీన్ని ఇప్పుడు ఔట్‌గానే పరిగణిస్తున్నారు. ఈ క్రమంలోనే అద్భుత ఫీల్డింగ్ విన్యాసాలు జరిగేవి. బిగ్‌బాష్ లీగ్ సహా పలు డొమెస్టిక్ లీగ్‌ల్లో ఇలాంటి క్యాచ్‌లు ఎక్కువగా నమోదు అవుతున్నాయి. అయితే ఇలాంటి క్యాచ్‌లు ఔట్‌గా పరిగణించడంపై




పలువురు అభ్యంతరం తెలుపుతున్నారు. ఇది కరెక్ట్ కాదంటూ అభిప్రాయపడుతున్నారు. దీంతో ఇకపై అలాంటి క్యాచ్‌లు చెల్లవని ఎమ్‌సీసీ స్పష్టం చేసింది.

**కొత్త రూల్ ఇదే :** ఫీల్డర్ బౌండరీ లైన్ బయటకు వెళ్లి గాల్లో బంతి అందుకుంటే, ఒకే ప్రయత్నంలో దాన్ని తిరిగి లోపలికి విసరాలి. ఇలా విసిరిన బంతిని వెంటనే లైన్ లోపలికి వచ్చి పట్టుకోవాలి. అప్పుడే అది క్యాచౌట్‌గా పరిగణిస్తారు. ఒకవేళ బౌండరీ లైన్ బయట నుంచి బంతిని రెండుసార్లు గాల్లోకి విసిరితే (ఆ సమయంలో ఫీల్డర్ గాల్లోనే ఉన్నా) అది సిక్స్‌గానే పరిగణిస్తారు. అంటే బౌండరీ లైన్ బయట ఫీల్డర్, బంతిని ఒకేసారి తాకాలి అన్నమాట. రెండుసార్లు గాల్లోకి ఎగురవేయడం ఇకపై కుదరదు.

అమల్లోకి ఎప్పుడంటే? ఈ నయా రూల్ 2025-27 వరల్డ్‌టెస్టు ఛాంపియన్‌షిప్ కొత్త ఎడిషన్‌లో భాగంగా శ్రీలంక- బంగ్లాదేశ్ మధ్య జూన్ 17న జరగనున్న తొలి టెస్టు నుంచి అమలు కానుంది. ఐసీసీ నిర్వహించే అన్ని మ్యాచ్?ల్లో ఈనెల నుంచే అమలు కానుంది. ఇక ఎమ్‌సీసీ రూల్స్‌లో మాత్రం 2026 అక్టోబర్‌లో చేర్చనున్నారు.

చైతన్య రథం
సినిమా
ఆదివారం 15 జూన్ 2025


### సినీ, టీవీ నటుడు ఎ.గోపాలరావు మృతి

సినీ, టీవీ నటుడు అల్లం గోపాలరావు (75) శనివారం ఉదయం 8 గంటలకు అనారోగ్య కారణంగా తన నివాసంలో మృతిచెందారు. ఆయనకు భార్య విమల, ఇద్దరు కుమారులు అనిల్, సునీల్ ఉన్నారు. పెద్దబాయ్ అనిల్ సీరియల్స్‌తో పాటు సినిమాల్లో కూడా నటిస్తున్నారు. గోపాలరావు అంత్యక్రియలు ఈరోజు సాయంత్రం నాలుగు గంటలకు మహాప్రస్థానంలో జరగనున్నాయి.



బ్లో అప్



సమంత

# సినీ పరిశ్రమ అభివృద్ధికి కృషిచేస్తాం

**● గద్దర్ అవార్డుల ప్రదానంలో సీఎం రేవంత్‌రెడ్డి**

హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం కొన్ని విషయాల్లో కవిన నిర్ణయాలు తీసుకున్నా, సినీ పరిశ్రమ అభివృద్ధికి, ప్రోత్సాహానికి, తోడ్పాటునందించటంతో పాటు, అందరికీ సముచిత స్థానం కల్పించడానికి. ప్రయత్నిస్తుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ వేదికగా జరిగిన గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన విజేతలకు అవార్డులను అందించారు.

#### సముచిత గౌరవం ఇవ్వాలనే

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "సినీ పరిశ్రమను ప్రోత్సహించడానికి అవార్డులను ప్రదానం చేయాలని దిల్రాజుగారు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. అందుకు ప్రభుత్వం తన వంతు కృషి చేసింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో నంది అవార్డులను ప్రదానం చేశారు. తెలుగు సినీ పరిశ్రమలో నటీనటులు, సాంకేతిక నిపుణులకు తగిన గుర్తింపు ఇవ్వాలనే ఉద్దేశంతో 1964లో నంది అవార్డులను తీసుకొచ్చారు. అప్పటి నుంచి ఎవరు ఏపీ సీఎంగా ఉన్నా ఆ సంప్రదాయాన్ని కొనసాగించారు. తొలిసారి ఉత్తమ నటుడిగా అక్కినేని నాగేశ్వరరావు నంది ఆవార్డు అందుకున్నారు. అలాంటి గొప్ప కళాకారుడికి నాటి ప్రభుత్వం సముచిత గౌరవం ఇవ్వడాన్ని మనందరం గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది. వివిధ కారణాలతో 16ఏళ్ల కిందట ఆగిపోయిన ఈ కార్యక్రమాన్ని మళ్ళీ కొనసాగించాలనే ఉద్దేశంతో మా ప్రభుత్వం నంది అవార్డుల స్థానంలో 'తెలంగాణ గద్దర్ ఫిల్మ్ 'అవార్డ్స్' పేరుతో మీ ముందుకు తీసుకొచ్చాం" "గతంలో భారతీయ సినిమా అంటే టాలీవుడ్ అనేవాళ్లు. తెలుగు సినీ పరిశ్రమ అంటే చెన్నైలో ఉందని మాట్లాడుకునేవారు. కానీ, ఇప్పుడు భారతీయ సినీ పరిశ్రమ అంటే తెలుగు ఇండస్ట్రీ అని, అందుకు హైదరాబాద్ వేదికని మీరు నిరూపించినందుకు రాష్ట్ర ప్రభుత్వం తరపున అభినందిస్తున్నా. సినీ పరిశ్రమకు సంబంధించి మొదటి తరం ఎన్టీఆర్, ఏయన్నార్.. రెండో తరం.. కృష్ణ, శోభన్‌బాబు, కృష్ణంరాజు.. మూడోతరం చిరంజీవి, బాలకృష్ణ, వెంకటేశ్, నాగార్జున.. ఇప్పుడు అక్కడ నాలుగో తరం సినీ పరిశ్రమ ఇక్కడ ఉంది. వారిలో పవన్‌కల్యాణ్, మహేశ్ బాబు, అల్లు అర్జున్ ఇంకా చాలామంది ఉన్నారు. విద్యార్థిదశలో నారు తెలిసిన వారు ఇప్పుడు ఇండస్ట్రీలో బాగా రాణిస్తున్నారు. ముఖ్యంగా బన్ని, వెంకట్, అశ్వనీదత్ అమ్మాయిలు, ఆయన అల్లుడు నాగ్ అశ్విన్ ఇలా చాలా మంది నాడు తెలుసు. వాళ్లంతా గొప్ప నటులు, దర్శకులు, నిర్మాతలుగా రాణించడం. సంతోషంగా ఉంది".

#### విజన్-2047లో ఫిల్మ్ ఇండస్ట్రీకి ఒక చాప్టర్

"రాష్ట్ర ప్రభుత్వం నంగా కనిపిస్తుంది. కానీ, మిమ్మల్ని అభిమానంగా చూసుకుంటుంది. మీ అభివృద్ధికి తోడ్పాటునందిస్తుంది. ప్రభుత్వం నడిపేటప్పుడు కొన్ని కపిన నిర్ణయాలు తీసుకున్నా, అది మిమ్మల్ని ప్రోత్సహించడానికి, అభినందించడానికి, మీకు సముచిత స్థానం కల్పించడానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. 'తెలంగాణ రైజింగ్– 2017తో నినాదంతో ముందుకు సాగుతున్నాం. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి వందేళ్లు పూర్తయిన సందర్భంగా ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాలు సరసన మనం



నిలవాలి. అన్ని రంగాల మాదిరిగానే ఫిల్మ్ ఇండస్ట్రీ కూడా రాణించాలని మా ప్రభుత్వం ఆలోచన. 2017 నాటికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా అభివృద్ధి చెందాలి. ఈ రోజు ప్రపంచమే గుర్తించే విధంగా అద్భుతమైన సినిమాలు తీసే బిరాజమౌళిలాంటి దర్శకులు హాలీవుడు ఈ గడ్డపైకి ఎందుకు తీసుకురావటం లేదు. మీకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలబడుతుంది. అందుకు మీరు ఏం కావాలో చెప్పండి. మీకు కావాల్సిన సదుపాయాలు కల్పిస్తాం. 2017 విజన్ డాక్యుమెంట్లో ఫిల్మ్ ఇండస్ట్రీకి ఒక రాప్టర్ ఇస్తాం. అది రాయాల్సిన బాధ్యత సినీ ప్రముఖులకు ఉంది. ఇక్కడి నుంచి 22 సంవత్సరాలు క్రియా శీలవ రాజకీయాల్లో ఉంటా. ఏ హెూదాలో ఉన్నా మీరు అండగా ఉంటా"

#### అభివృద్ధి పథంలో కలిసి సముద్దాం

"గద్దరన్న అంటే ఒక చైతన్యం.. విప్లవం.. వేగు చుక్క.. ఆయన స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం. జయ జయహే తెలంగాణ అందించిన అందెశ్రీ జై బోలో తెలంగాణ అందించిన గర్జర్ స్ఫూర్తితోనే పోరాటం చేశాం. అదే స్ఫూర్తితో ప్రజలకు సంక్షేమం, అభివృద్ధిని అందించటానికి ప్రయత్నిస్తున్నాం. గర్ అవార్డులను తీసుకున్న వారిని ఈ సందర్భంగా అభినందిస్తున్నా. తెలంగాణ అభివృద్ధిలో మీరు భాగస్వాములు కావాలి. గతంలో ఏమైనా అంశాలున్నా, వాటన్నింటినీ పక్కన పెట్టి అభివృద్ధి పథంలో కలిసి నడవాలి. 'దళ్లతో చూసేది దళ.. కళ్లతో అభినయించేది దళ.. కళ్ళు మూసుకునేది అనేది కల.. కళ్ళు మూసుకున్న వాళ్లని చైతన్య పరిచేది కళ అని బాలకృష్ట చెప్పారు. ఈ కళా చైతన్యమే తెలంగాణ అభివృద్ధికి స్ఫూర్తి, గర్జర్ కుటుంబానికి ఈ ప్రభుత్వం అండగా నిలబడుతుంది. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కగారికి ఒక విజ్ఞప్తి హైదరాబాద్ పిల్లోడు రాహుల్ సిప్లిగుల్ని పాతబస్తీ నుంచి అస్కార్ అవార్డు వరకూ రాణించాడు. అతన్ని అభినందించాలని, తగిన విధంగా ప్రోత్సహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నా" అని సీఎం రేవంత్రెడ్డి అన్నారు.

# అన్నీ దాటిపోవాలి..

### సమంత పోస్ట్ వైరల్

స్టార్ హీరోయిన్ సమంత ప్రస్తుతం హీరోయిన్‌గానే కాకుండా నిర్మాతగా కూడా మారిన విషయం తెలిసిందే. శుభం సినిమాతో శుభంగా నిర్మాతగా మారిన మొదటి సినిమాతోనే మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. ప్రస్తుతం తమ బ్యానర్‌లో మంచి మంచి కథలను వింటున్న సామ్.. హీరోయిన్‌గా ఒక సిరీస్ చేస్తోంది. నాగచైతన్యతో విడిపోయాక.. బాలీవుడ్ డైరెక్టర్ రాజ్ నిడిమోరుతో సామ్ రిలేషన్ లో ఉందని వార్తలు వినిపిస్తున్నాయి. రాజ్ నిడిమోరు దర్శకత్వంలోనే సామ్.. ది ఫ్యామిలీ మ్యాన్ 2, సిటాడెల్ సిరీస్‌లు చేసింది. అయితే ఇప్పటివరకు ఈ హీరోయిన్.. తన కొత్త రిలేషన్‌పై ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. ఇక సామ్ ఎక్కడ ఉంటే రాజ్ అక్కడే ఉంటున్నాడు. తాజాగా సమంత అబుదాబీ వెకేషన్ లో ఎంజాయ్ చేస్తుంది. ఎడారిలో దిగిన ఫోటోలను షేర్ చేస్తూ సామ్ అందమైన క్యాప్షన్ రాసుకొచ్చింది. ఏది శాశ్వతం కాదని, అన్ని దాటుకుపోవాలి.. కొత్త దరి వెతుక్కోవాలి అనే అర్థం వచ్చేలా ఆమె ఒక మంచి కొటేషన్ ను రాసుకొచ్చింది.

# నేను క్షేమంగానే ఉన్నా...



అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిర్ ఇండియా విమానం కుప్పకూలిన రోజే మంచులక్ష్మి ఎయిరిండియా విమానంలో లండన్‌కు వెళ్లారు. దీంతో ఆమె ఎలా ఉన్నారో ఆరా తీశారు అభిమానులు. మెసేజ్‌లు చేశారు. అయితే తాను క్షేమంగా ఉన్నానంటూ మంచు లక్ష్మి సమాచారం ఇచ్చారు. ఈ మేరకు ఓ వీడియో విడుదల చేశారు. "ఫ్లైట్ దిగిన తర్వాత ప్రమాదం గురించి తెలిసి దిగ్భ్రాంతికి గురయ్యాను. నేను ఎలా ఉన్నానో కనుక్కోవడం కోసం ఎన్నో ఫోన్లు, మెసేజ్‌లు వస్తూనే ఉన్నాయి. నేను, మా అమ్మాయి అదేరోజు ముంబయి నుంచి లండన్‌కు ఎయిరిండియా విమానంలో ప్రయాణం చేశాము. దేవుడి దయ వల్ల మేము సేఫ్‌గా చేరుకున్నాం. అక్కడికి వెళ్లిన వెంటనే ఈ ప్రమాదం గురించి తెలిసి ఉలిక్కిపడ్డాను. ఎంతో మంది అమాయకులు ప్రాణాలు కోల్పోవడం నిజంగా బాధాకరం. బాధిత కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నాను" అని మంచు వీడియోలో పేర్కొన్నారు. కాగా ఈ ప్రమదంలో ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 274కు చేరినట్లు అధికారులు వెల్లడించారు.